151

సంపుటము I
నెం. 1

18, మార్చి, 1996,
సోమవారం,
(శక సం. 1917,
ఫాల్గుణం - 28)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## <u>విషయసూచిక</u>

1. సభా కార్యక్రమము.
2. సంతాప ప్రతిపాదన:
   శాసనసభ సభ్యులు, మాజీముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారి మృతిపట్ల సంతాపము.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : శ్రీ మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | శ్రీ ఎం. రాజయ్య |
| | శ్రీమతి వై. సీతాదేవి |
| | శ్రీ జి. అప్పలసూర్యనారాయణ |
| | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | శ్రీ బి. సుబ్బారావు |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | : శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| | : శ్రీ బి.వి. శర్మ |
| | : శ్రీ ఎం.హెచ్. కేశవరావు |
| | : శ్రీ కె. తుల్జానందసింగ్ |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| | శ్రీమతి టి. అంజనీబాయి |
| | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | శ్రీ ఎన్. సువర్ణరాజు |
| | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | శ్రీ ఆర్. అంజయ్య |
| | శ్రీ సయ్యద్ అహమద్ |
| చీఫ్ రిపోర్టర్ | : శ్రీ పి. కాశీరాజు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

ఆరవ సమావేశము : మొదటి రోజు

సోమవారము, 18 మార్చి, 1996

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

Mr. Speaker:- I have received two notices of adjournment motions one from Sri Asaduddin Owaisi on the ransacking, looting and destroying of the properties of Muslims at Muradnagar, Hyderabad and the other from Sri Ch. Raja Reddy and others on the remunerative prices for growers of cotton, tobacco, chillies etc.,in the State.Both are disallowed.

(Interruptions)

Please come in another form. I will examine the issue. Now Hon'ble Chief Minister will move Condolence Motion.

సంతాప ప్రతిపాదన

శాసనసభ్యులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారి మృతిపట్ల సంతాపము

Chief Minister (Sri N. Chandrababu Naidu):- Sir, I beg to move:

"That this House expresses its profound grief at the sudden demise of Sri N.T. Rama Rao, Member of Legislative Assembly, former Chief Minister, National Front Chairman, Pride of Telugu People, an outstanding personality, a versatile genius and a man of masses committed for upliftment of downtrodden.

*An asterisk before the name indicates confirmation by the Member.

This House conveys its deep sense of sympathy to the members of bereaved family."

Mr. Speaker:- Motion moved. Now discussion.

(Interruptions)

This is Condolence Motion. You can speak later. I will give you opportunity, later.. This is Condolence Motion please. Motion was already moved... Please take your seats...

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్:- ఇది కండోలెన్స్ మోషన్. తరువాత ఇస్తాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు (పుత్తూరు):- కండోలెన్స్ కాబట్టే అడుగుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, యన్.టి. రామారావుగారు....

(అంతరాయం)

అధ్యక్షా, యన్.టి. రామారావుగారు 1923 మే, 28న కృష్ణాజిల్లాలోని నిమ్మకూరులో జన్మించడం జరిగింది. వారు చాలా ఉన్నతమయిన కుటుంబానికి చెందినవారు. వారి విద్యాభ్యాసం అంతా కూడా కృష్ణాజిల్లాలోను, గుంటూరులోను జరిగింది. చిన్నతనం నుండీ వారు చాలా కష్టపడి పనిచేసి, ఎంతో డెడికేషన్‌తో చదువుకోవడం జరిగింది. ఆ రోజులలో విజయవాడలో వుండి ప్రతిరోజూ ట్రయిన్‌లో గుంటూరు వెళ్లి చదువుకొని తిరిగి సాయంత్రం విజయవాడ రావడం జరిగేది. ఆ విధంగా ఆయన డిగ్రీ చదువుకొన్న తరువాత ఆయన సబ్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగం చేయడం జరిగింది. చదువుకొనే రోజుల నుండే కూడా సినిమాలలో యాక్ట్ చేయాలనే కోరిక ఉండేది. అయినా కూడా ముందు చదువు కంప్లీట్ చేయాలనే పట్టుదలతో ముందు డిగ్రీ చేసి, ఉద్యోగం చేస్తూ, తరువాత మద్రాస్ వెళ్లి సినిమాలలో చేరడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఒక విధంగా ఆలోచిస్తే ఇటు రాజకీయాలలో గానీ, అటు ఫ్యామిలీ స్నేహితుడ్ గానీ నాకు ఆయనతో ఎంతో సన్నిహిత సంబంధాలు వున్నాయి. వారికి నేను ఎప్పుడయితే పరిచయం అయినానో అప్పటినుండి వారు చాలా అభిమానంతో చూచారని తెలియజేస్తున్నాను.

వీరి వ్యక్తిత్వాన్ని పరిశీలిస్తే, చిన్నప్పటి నుండీ కూడా క్రమశిక్షణ, డిటర్మినేషన్‌తో ఏది సాధించదలచుకున్నారో అది నెరవేరే వరకూ అవిశ్రాంతంగా పోరాడే వ్యక్తి, అని తెలియజేస్తున్నాను. ఆయన జీవితం సక్సెస్ కావడానికి ఆయన చేసిన కృషే కారణం అని కూడా తెలియజేస్తున్నాను. ఆయన ఒక వ్యక్తిగా కాకుండా పట్టుదల, సాధనతో పరిశ్రమ చేస్తూ మంచి ఎడ్మినిస్ట్రేటర్‌గా పేరుతెచ్చుకున్నారు. అదే విధంగా సినిమా జీవితంలో సుమారు నాలుగు దశాబ్దాలు చలనచిత్ర రంగంలో వుండి ఎన్నో సినిమాలలో యాక్టు చేశారు. దర్శకత్వం వహించారు. దాదాపు 300 చిత్రాల వరకూ వారు నటించడం జరిగింది. వారు శ్రీకృష్ణునిగా, వెంకటేశ్వర స్వామిగా, శ్రీరాముడుగా ఎంతో గొప్పగా నటించడం జరిగింది. అటువంటి పాత్రలే కాకుండా అతి పేదవాడి పాత్ర నుండి సమాజంలోని వివిధ పాత్రలను వారు సినిమాలలో నటించి చూపడం జరిగింది. పేద ప్రజలకు రాముడు అన్నా కృష్ణుడు అన్నా వెంకటేశ్వర స్వామి అన్నా యన్.టి. రామారావుగారే గుర్తుకు వస్తారని తెలియజేస్తున్నాను. చాలా పేదవాడి దగ్గర నుండి రారాజు వరకూ నటించడం జరిగింది. వారు పౌరాణిక పాత్రలలో నటించినప్పుడు ఎంతో నియమనిష్టలతో వుండి మాంసాహారం తీసుకోకుండా, నేల మీదనే పడుకుంటూ ఎంతో నిష్ఠగా వుండేవారు. అటువంటి పాత్రలు ధరించి వారు పేదవారి గుండెలలో చేరిపోవడం జరిగింది. వారు నటించిన సినిమాలలో వారికి ఎంతో పేరు తెచ్చినవి, మల్లీశ్వరి, పాతాళభైరవి, రక్తసంబంధం, శ్రీకృష్ణ పాండవీయం, సర్దార్ పాపారాయుడు మేజర్ చంద్రకాంత్, కొండవీటి సింహం వంటి సినిమాలలో యాక్టు చేయడం జరిగింది. చలన చిత్రరంగంలో వారొక చరిత్ర సృష్టించారు. రాబోయే రోజులలో వారు సృష్టించిన చరిత్రను ఇంకెవరూ అధిగమించలేరని తెలియజేస్తున్నాను.

వారు పేద ప్రజానీకం పట్ల అభిమానంతో, పేదప్రజలకు సేవచేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయాలలోకి వచ్చారు. 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీ స్థాపించడం జరిగింది. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని వారు ముందుకు వచ్చి భారతదేశ చరిత్రలో ఎవ్వరూ మొదటి సారిగా పార్టీ పెట్టడమే కాకుండా, దానిని అధికారంలోకి తేవడం కోసం కృషి చేసి, అవిశ్రాంతంగా పర్యటించి అధికారంలోకి తెచ్చిన ఏకైక వ్యక్తి యన్.టి. రామారావుగారు అని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ప్రజలలో ఆ పార్టీని సక్సెస్ చేయడం మనకందరికీ తెలుసు. గ్రామ గ్రామం పర్యటించి, పేదప్రజలలో తిరిగి, [illegible]లో చలనం సృష్టించారు. అప్పుడు ఆంధ్రరాష్ట్రంలో ఒక్క కాంగ్రెస్ పార్టీయే ఉండేది, అటువంటిది దానికి ఆల్టర్నేటివ్‌గా రాష్ట్రంలోనే గాక, దేశంలో కూడా వారికి పోటీగా నిలిచింది యన్.టి. రామారావుగారే అని తెలియజేస్తున్నాను. ఇంతేకాకుండా నేషనల్ ఫ్రంట్ పార్టీ పెట్టి భారతదేశ రాజకీయాలలో కాంగ్రెసేతర పక్షాలను ఏకం చేసినవ్యక్తి కూడా యన్.టి. రామారావుగారే అని తెలియజేస్తున్నాను. ఒకప్పుడు ఆంధ్రరాష్ట్రం ఎట్లా ఉండేదో మీకు తెలుసు. రామారావుగారు అధికారానికి వచ్చిన తరువాత తెలుగువారి ఆత్మ గౌరవం పెంచడం జరిగింది. వారు తెలుగువారి సెల్ఫ్ రెస్పెక్ట్ పెంచడానికే రాజకీయాలలోకి వచ్చారని తెలియజేస్తున్నాను. రాజకీయాలు అంటే ఒకప్పుడు ఢిల్లీకి మాత్రమే పరిమితమై

వుండేవి. వాటిని హైదరాబాదుకు తరలించడం జరిగింది. నేషనల్ పార్టీ లీడర్లు ఇక్కడికి తరలివచ్చి ఎన్నో కాన్ఫరెన్సులు పెట్టడం జరిగింది. నేషనల్‌ఫ్రంట్‌ను ఆవిర్భవింపజేయడమే కాకుండా దేశరాజకీయాలలో భారతదేశంలో మొట్టమొదటిసారిగా, జయప్రకాష్ నారాయణ్ తరువాత ఆల్టర్నేటివ్ గవర్నమెంట్ ఇచ్చిన ఘనత యన్.టి. రామారావుగారికే దక్కుతుందని మనవిచేస్తున్నాను.

8.40 ఉ. అదేవిధంగా 1982, 1984, 1994 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో 3 సార్లు ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ పేద ప్రజలకు అంకితమయ్యే రీతిలో పని చేసి ఎన్నో కార్య క్రమాలను చేపట్టడం జరిగింది. వ్యవసాయదారులకు విద్యుత్ ఛార్జీలలో రాయితీలు, మండల వ్యవస్థా విధానాన్ని ప్రవేశపెట్టడం వంటి ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు దగ్గరైన వ్యక్తి శ్రీ ఎన్.టి. రామారావు. ఒకప్పుడు మన రాష్ట్రానికి ఇరిగేషన్ ప్రాజెక్టులు వస్తాయో రావో అనుకునేటటువంటి పరిస్థితులలో మొట్టమొదటి సారిగా శ్రీ ఎన్.టి. రామారావుగారి అంకిత భావం వల్ల నిరంతర కృషి వల్ల, తెలుగు గంగ వంటి అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు మన రాష్ట్రానికి రావడం జరిగింది.

1984లో ఆగష్టు సంక్షోభం వచ్చినప్పుడు అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీగారు ఎన్.టి. రామారావుగారిని తిరిగి ముఖ్యమంత్రిగా చేశారని కూడా ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ సభలో ఉన్న అనేక మంది ఎం.ఎల్.ఏ.లకు కూడా ఆ విషయం తెలుసు. 1984 ఆగష్టు సంక్షోభం తలెత్తినప్పుడు ఎన్.టి. రామారావుగారికి అన్యాయం జరిగిందనే ఉద్దేశ్యంతో ఒక పెద్ద 'మూవ్‌మెంట్' రావడం జరిగింది. తిరిగి ఆయనను ముఖ్యమంత్రిని చేసే వరకు ఆంధ్రప్రజలు నిద్ర పోలేదు. ఆ విధంగా రాష్ట్ర ప్రజలు ఎంతో సహకరించారు.

ఈ రోజు మన రాష్ట్రానికి, ముఖ్యమంత్రులుగా పని చేసిన వారెవరూ ఒక ప్రతిపక్ష నాయకుడిగా కూర్చోలేదు. మొట్టమొదటిసారిగా శ్రీ. ఎన్.టి. రామారావుగారు పార్టీ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పటికీ కూడా ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుని హోదాలో కూర్చోవడమే కాకుండా సమర్థవంతంగా పని చేశారు. ఆయన కేవలం పదవి కోసమనే కాకుండా ఏ పని చేపట్టినా చిత్తశుద్ధితో పనిచేశారు. ఆ రకంగా పని చేసి ప్రజల మన్ననలు పొందారు. ఆయనతో నాకు సుమారు 14, 15 సంవత్సరాలు చాలా సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. తెల్లవారుజామున 3 గంటలకు లేచి ఆయన దగ్గరకు వెళ్ళేవాడిని. ఆయన దిన చర్య ఉదయం 3.00 గంటలకు ప్రారంభమైతే, తిరిగి సాయంత్రం 8, 9 గంటల వరకు విశ్రాంతి లేకుండా పని చేసేవారు.

ఆయన అవసరమైతే పనిలో మార్పు చేసుకునేవారే తప్ప ఎప్పుడూ విశ్రాంతి తీసుకునేవారు కాదు. ఆయన ఆరోగ్యం చూస్తే, చాలా బ్రహ్మాండమైన ఆరోగ్యం.

1982లో రాజకీయాలలోకి వచ్చినప్పుడు, ఆయనకు బాగా చలి జ్వరం వచ్చినప్పటికీ కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొనేటప్పుడు అసలు విశ్రాంతి తీసుకునేవారే కాదు. ఒక 'డెటర్మినేషన్, డెడికేషన్', పట్టుదలతో పని చేసేవారు. ఆయన నాకు చాలా ఆదర్శ ప్రాయులు. నేను రాజకీయాలలోకి వచ్చిన తరువాత, ఎన్.టి. రామారావుగారి దగ్గరకు వచ్చిన తరువాత ఆయన పట్టుదల, డెడికేషన్, హార్డ్ వర్క్, ఇవన్నీ కూడా నేర్చుకున్నానని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మరి వెన్నుపోటు?

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను అది కూడా చెబుతాను. ఎవరెవరు చేశారో, ఆయన జీవితంలోకి ఎవరు ప్రవేశించిన తరువాత అలా జరిగిందో, అన్ని విషయాలూ చెబుతాను.

(అంతరాయం)

ప్రజలు మిమ్మల్ని క్షమించరు, ఈ రోజు నేను ఆయన కుటుంబ సభ్యుడిని. ఎన్.టి.రామా రావుగారు, ఆయన 14 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎవరిన్నైనా అభిమానించారు అంటే, ఆ అభిమానించిన ఏక్కైక వ్యక్తిని నేను. ఆ రోజు ఉద్యోగం చేసుకుంటున్నవారు, నా ఆవేశం, ఆదర్శాలు తెలిసి నా క్రింద పని చేసిన వ్యక్తులు ఈనాడు ఏ విధంగా ఉన్నారో అందరికీ తెలుసు.

(అంతరాయం)

Mr. Speaker:- The Members should understand that this is a Condolence Motion. Whenever your choice comes you can speak whatever you want ... Let us maintain peace and silence. Please take your seats. ...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను ఒక ఉన్నతమ్మైన వ్యక్తిని గురించి మాట్లాడుతున్నాను. అందులో నా కుటుంబ సభ్యులు చనిపోతే వేళ్ల అందరి కంటే నాకే ఎక్కువగా బాధ ఉంటుంది. రాజకీయాలలోకి వచ్చిన తరువాతే కాకుండా, అంతకు ముందు కూడా నా ఫ్యామిలీ ఫ్రెండుగా, మా కుటుంబ పెద్దగా ఉండే వ్యక్తి పోయినప్పుడు ఆవేదన, బాధ. నాకే ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా ఆయన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఉన్న ఈ 14 సంవత్సరాల కాలంలో ఆయన ఏది చెబితే అది - ఆయన

ఆశయాలకు అనుగుణంగా పనిచేశారు. దీనిని కూడా రాజకీయం చేయాలంటే, నేను ఎక్కువగా మాట్లాడగలుగుతాను.

ఇక్కడ ఉన్న, ఎం.ఎల్.ఏ.లకే కాదు, రాష్ట్రం మొత్తం అందరికీ తెలుసు ఆయనతో నాకు గల సన్నిహిత సంబంధాలు. ఆయన ఏ డెసిషన్ తీసుకున్నప్పటికీ, "నేషనల్ ఫ్రంట్" పెట్టినా, రాజకీయ పెద్దలను, నాయకులను పిలవాలన్నా, ఎన్నికల ప్రచారాలలో పాల్గొనాలన్నా, లేక ఆగష్టు సంక్షోభంలోనూ ప్రతి ఒక్క "డెసిషన్" లోనూ నేను ఉన్నానని తెలియజేసుకుంటున్నాను. నేను ఎక్కువగా చెప్పదలచుకోలేదు. ఆయన నన్ను ఎంత అభిమానించారో నేను ప్రత్యేకంగా చెప్పక్కరలేదు. డ్రైవరుతో మాట్లాడినప్పుడు చంద్రబాబు నాయుడు "అడ్మినిస్ట్రేషను" బాగుంటుందని అన్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆయనకు నా మీద అభిమానం లేకపోతే, ఆయన ఆ విధంగా మాట్లాడే వ్యక్తి కాదు. తెలుగుదేశం పార్టీకి కాని, వారి కుటుంబానికి కాని కొన్ని ఉన్నతమైన సాంప్రదాయాలను, విలువలను పాటించిన వ్యక్తి ఆయన.

తెలుగుదేశం పార్టీ విషయానికి వస్తే, ఎన్ని "క్రైసిస్"లు వచ్చినా, ఎన్ని బాధలు వచ్చినా, మేము ఒకే కుటుంబంగా వ్యవహరించాము. ఆ రోజు అధికారంలో ఉన్నప్పుడు కాని, లేక ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాని మేము ఒక యూనైటెడ్ ఫోర్సుగా పని చేయడం జరిగింది. మనం ఒక ఉన్నతమైన నాయకుడిని పోగొట్టుకున్నాము. ఆంధ్రరాష్ట్రం ఎంతో బాధపడుతోంది. భారతదేశ రాజకీయాలను గురించి ఆలోచిస్తే, ఒక మహానాయకుడిని పోగొట్టుకున్నాము. ఒక్క విషయం చెప్పాలంటే, నేను, ఆయన ఎంతో అనుబంధంగా ఉండే వాళ్ళం. ఒకే ఒక వ్యక్తి ఆయన జీవితంలోకి రావడం వల్ల కుటుంబానికి ఆయన దూరమవడం జరిగింది. అప్పటి నుంచి "డిఫరెన్సెస్" వచ్చాయి. నాకు తెలిసిన సమాచారం ప్రకారం, ఆయన మరణించడానికి 2, 3 రోజుల ముందునుంచి మాట్లాడలేకపోయారు. ఆయన మరణానికి ఈ రాష్ట్రంలో ఎవరైనా బాధపడ్డ వారున్నారంటే అది నేనే. మీ అందరి కంటే కూడా నాకు చాలా ఎక్కువ బాధ ఉంది. ఆయన నాకు ఎంతో గౌరవాన్నిచ్చేవారు.

(అంతరాయం)

8.50 ఉ. Mr. Speaker:- I am requesting all the Members to take their seats. Muddukrishnam Naidu, please take your seat. I request all the Members to maintain silence. If you disturb the condolence motion I have to take action. This is not the time.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఆ, తీసుకోండి.

Mr. Speaker:- Whenever your chance comes you speak. I will allow you to express your opinion when your chance comes. Please do not interfere. You have to understand that this is condolence motion. Please take your seats.

(అంతరాయం)

Please take your seats. When a Member is expressing his opinion let him express his opinion. I will allow you to express your opinion. You have to understand the difference between the condolence motion and other activities. If you do not understand I cannot help it.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, రాష్ట్ర ప్రజలు, ఈనాడు హౌజ్‌లో ఉండే పెద్దలు అందరికీ తెలుసు. నేను కుటుంబ సభ్యుడిగా ఆయనకుండే సెంటిమెంట్స్ చెప్పుకోడానికి వీలులేని పరిస్థితిని వీరు కల్పిస్తున్నారు. ఇది ఎంత దురదృష్టకరమో చెప్పండి. వీరంతా రాజకీయంగా ఆలోచిస్తున్నారు. ఈనాడు మేము కుటుంబ సభ్యులుగా కుటుంబ పెద్దను కోల్పోయాము. వారు మాకు పెద్ద అన్న సంగతి ఆలోచించాలి. వారి మీద ఉన్న గౌరవాన్ని ఎంతో బాధతో వెలిబుచ్చుతూఉంటే దానిని అడ్డుకోవడానికి వీరంతా ప్రయత్నిస్తున్నారు. మా కుటుంబంలో ఏ రోజూ, ఏ మాత్రము కూడా చిన్న సమస్య అనేది ఎప్పుడూ తలెత్తలేదు. అది అందరికీ తెలిసిన విషయమే. ఇంత పెద్ద కుటుంబమయినా ఎన్.టి. రామారావుగారు ఎన్నో సెంటిమెంట్స్‌తో కుటుంబ సభ్యులందరినీ కలుస్తూ ఉండేవారు. ఆ విధంగా కలిసిన రోజున వారెంతో ఆనందంగా ఉండేవారు. మనది ఒక పెద్ద కుటుంబం, మనం అందరం కలిసిమెలిసి ఉండాలి, మీరందరూ ఒకరికి ఒకరు తోడుగా ఉండాలి అంటూ వారు చాలాసార్లు చెప్పారు. అటువంటి మహోన్నత వ్యక్తి కుటుంబానికి దూరమయ్యారు అంటే ఎందుకు అనేది ఆలోచించాలి. ఆయన ఎప్పుడు దూరమయ్యారంటే ఒకే ఒక వ్యక్తి ఆయన జీవితంలో ఎంటరయినప్పుడు.

(శ్రీ జె. రమేష్‌బాబు, శ్రీ గద్దె బాబూరావు, శ్రీ వై. కిష్టారెడ్డి, శ్రీ ఎం. నర్సింహులు
శ్రీ జీ. ముద్దుకృష్ణమనాయుడు, శ్రీ డి. రాజశేఖర్, శ్రీ జి. బుచ్చయ్యచౌదరి
తమ తమ స్థానాలవద్ద నిలబడి మాట్లాడసాగారు)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి):- ఒకసారి వినమనండి. మా పార్టీ అధ్యక్షురాలు ... వి ఆర్ నాట్ గోయింగ్ టు హియర్.

(అంతరాయం)

మేము దీనికి వ్యతిరేకంగా వాకౌట్ చేస్తాము, జాగ్రత్త .........

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఒక ముఖ్యమంత్రి ఇలా మాట్లాడితే ఎలా? ఆమె గురించి మాట్లాడడానికి ఈయన ఎవరు?

Mr. Speaker:- This is not good when condolence motion is taken up. Your chance will come. You can speak then. Please take your seat.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- సి.ఎం. పొలిటికల్‌గా, తన స్వార్థం కోసం .........

Mr. Speaker:- I am not allowing you. Your chance will come and you can speak. Please take your seat. Disturbing the condolence motion is not good, it has been moved in the interest of the person.

Sri G. Butchaiah Chowdary:- I am agreeing with you. But, ...

Mr. Speaker:- I am not allowing you. When your chance comes you can speak. Please take your seat. Mr. Rajasekhara Reddy, please take your seat. You have to understand that there is a difference between condolence motion and other business.

(అంతరాయం)

శ్రీ ఎం. శేషగిరిరావు (బాపట్ల):- ఎవరయినా సరే ప్రొవకేషన్ లేకుండా మాట్లాడితే మంచిది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను ఏ మాత్రం ప్రొవకేషన్ చేయదలచుకోలేదు.

(అంతరాయం)

వారంతా మాట్లాడుతూ ఉంటే సమాధానం చెప్పకూడదు. ఇది సమయం కాదు. వారి ఆత్మకు శాంతి చేకూరాలంటే మనం డిసిప్లిన్‌తో వారికి నివాళులు అర్పించవలసిన అవసరం ఉంది. ఈనాడు బయట, లోపల ఏమి మాట్లాడుతున్నారో మనం చూస్తున్నాము. ఆ విషయాలు

నేను మాట్లాడదలచుకోలేదు. ఆయన ప్రతిపక్ష నాయకులుగా ఈ హౌస్‌లో 1991లో రాజీవ్‌గాంధి చనిపోయినప్పుడు, రాష్ట్రంలో నిరసన తెలపడం, ఆనాడు జరిగిన విధ్వంస కాండకు ఏ విధంగా నిరసన తెలిపారో అందరికీ తెలుసు. చుండూరులోని హరిజనుల విషయంలో ఆయన ప్రొటెస్ట్ చేయడం, చిలకలూరిపేట రైతులపైన కాల్పులు జరిపినప్పుడు, ఆయన పర్సనల్‌గా వెళ్లి వారికి సంతాపం తెలపడం జరిగింది. పాత బస్తీలో మత కలహాలు చెలరేగితే ఒక రోజు నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ విధంగా ప్రజా సమస్యలు వచ్చినప్పుడు మొదటగా స్పందించిన వ్యక్తి ఎన్.టి. రామారావుగారే అని తెలియ చేస్తున్నాను. ఆయన జీవితం మనందరికీ ఆదర్శం కావాలి. ఏ ఆశయాలకోసం ఎన్.టి.రామారావుగారు తెలుగుదేశం పార్టీ పెట్టారో ఆ ఆశయాల కోసం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా తప్పకుండా త్రికరణశుద్ధిగా ఆయన ఆశయాలు పూర్తి చేస్తానని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈ రోజు ....

(అంతరాయం)

ఒకసారి ఆలోచిస్తే మనసుకే అనిపిస్తుంది. ఒక ఉన్నత వ్యక్తి యొక్క ఆశయాల గురించి మాట్లాడుతున్నప్పుడు, వారంతా ఎన్ని మాట్లాడినా నేను కడుపులో దిగమింగుతున్నాను.
9.00 ఉ. ఇప్పుడు మీరు నవ్వుతున్నారు. మీలాంటి వాళ్లు ప్రొవోక్ చేసినా నేను ప్రొవోక్ కాను. తీర్పు ప్రజలే చెపుతారు. శేషగిరిరావుగారు అన్నట్లు ఈ రోజు గొడవ నేను చేస్తున్నానో, వారు చేస్తున్నారో రాష్ట్ర ప్రజలే తెలుసుకోవాల్సి ఉన్నది. శ్రీ ఎన్.టి. రామారావుగారి ఆత్మ శాంతి గురించి మనమందరం అంకితమైన భావనలతో పనిచేయాల్సి ఉంది. రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల కోసం ఆయన రాజీ లేని పోరాటం చేశారు. పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో, పేద ప్రజల విషయంలో రైతుల విషయంలో, ఎస్.సి., ఎస్.టి. బి.సి. ల విషయంలో ఆయన నిరంతరం కృషి చేశారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి యొక్క ఆశయాల సాధన గురించి నేను కూడా పనిచేస్తానని తెలియజేస్తున్నాను. వారికి, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాదు):- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు శ్రీ ఎన్.టి. రామారావు మృతికి మా పార్టీ తరఫున నేను ప్రగాఢ సంతాపము తెలియజేస్తున్నాను. శ్రీ నందమూరి తారక రామారావుగారు 1923, మే 28వ తేదీనాడు కృష్ణా జిల్లాలోని నిమ్మకూరు గ్రామంలో జన్మించడం జరిగింది. వారి విద్యాభ్యాసము గుంటూరు, కృష్ణా జిల్లాలలో జరిగింది. వారు కొంత కాలం జాయింట్ రిజిస్ట్రార్‌గా పని చేశారు. సినీ రంగములో ఆయన నాలుగు దశాబ్దాలు హీరోగా పేరు ప్రఖ్యాతులు గడించారు. సినిమా యాక్టర్‌గా ఆయనంటే నాకు ఎనలేని అభిమానం వుంది. ఆయన నటించిన పౌరాణిక చిత్రంలో పాండవుల ప్రతినిధి శ్రీ కృష్ణుడుగా, దృతరాష్ట్రుని దగ్గరకు వెళ్లి రాయబారం నెరపినప్పుడు వారి సంభాషణలు పెరిగినప్పుడు, శ్రీ కృష్ణుడు

విశ్వరూపము ధరించినప్పుడు అంధుడైన దృతరాష్ట్రుడు శ్రీ కృష్ణుని విశ్వరూపం దర్శించాలని కోరినప్పుడు ఆయన దృతరాష్ట్రునికి దృష్టి ప్రసాదింప చేసిన సమయంలో ధృతరాష్ట్రుడు ఈ పాపిష్టి లోకాన్ని చూడలేనని తిరిగి అంధత్వం ప్రసాదించమని కోరడం జరిగింది. అదేవిధంగా శ్రీ రామారావు శ్రీ కృష్ణ భగవానుడిగా ప్రస్తుతం ఈ రాష్ట్రానికి వచ్చి చూచినట్లయితే ఈ రాష్ట్ర ప్రభుత్వములో జరుగుతున్న అల్ల కల్లోలం చూచి, వీరి తగాదాలు చూచి ......

(అంతరాయం)

ఒక వ్యక్తి ఆయన జీవితంలో ప్రవేశించడం జరిగిందని' ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది.

(అంతరాయం)

Mr. Speaker:- Please confine to the motion.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, శ్రీ ఎన్.టి. రామారావుగారు 1983, 1984, 1985 మరియు 1994 సంవత్సరాలలో ముఖ్యమంత్రిగా నాలుగు పర్యాయాలు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. 1994 డిసెంబరుకి ముందు ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఈ రాష్ట్రంలో ఉండేవారు. ఆయన ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా కూడా రెండు పదవులు నిర్వహించారు. నా కంటే ముందు మాట్లాడిన ముఖ్యమంత్రిగారు చాలా వివరంగా శ్రీ ఎన్.టి. రామారావుగారి యొక్క క్రమశిక్షణ గురించి చక్కగా చెప్పడం జరిగింది. ఆయన మంచి క్రమశిక్షణ భావాలు కలిగిన వ్యక్తి. సినీఫీల్డ్‌లో ఏ విధంగా క్రమశిక్షణలో కార్యక్రమాలు చెపట్టి ఉన్నారో అదేవిధంగా రాజకీయాలలో కూడా చేపట్టాలనుకొన్నారు కానీ రాజకీయంలో ఆయనకు అంత విజయం కలుగలేదని అనుకొంటున్నాము. ఆయనకు పేద ప్రజానీకానికి రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశ్యం ఉండేది. దానికి తగిన ఆలోచనలు ప్రాక్టికల్‌గా చేసినట్లయితే బాగుండేది. 1994లో ముఖ్యమంత్రి అయిన తరువాత ఎనిమిదిన్నర మాసాలు రాష్ట్రాన్ని పరిపాలించినప్పుడు ఆయన నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా కూడా ఉండడం జరిగింది. 1995 ఆగస్టు మాసములో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు పర్యటించినప్పుడు ప్రజల ముందుకు ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని చేపట్టారు. అక్కడ ఆయన ప్రసంగిస్తూ వచ్చే ఎన్నికలలో నేను ఎం.పి.గా పోటీ చేస్తానని ప్రకటించుకోవడం జరుగగానే ఈ ముఖ్యమంత్రి పదవి ఎవరు దక్కించుకోవాలన్నది ఒక ......

(అంతరాయం)

నేను మనవి చేసేది ఏమంటే .....

Mr. Speaker:- I request all the Members to confine to the condolence motion.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- శ్రీ రామారావుగారి సంతాప సభలో మాట్లాడే హక్కు మాకు ఉంది. ఆ రెండు పార్టీల వారికి సంతాప సభలో మాట్లాడే హక్కు లేదని మనవి చేస్తున్నాను. రామారావుగారు చనిపోవడానికి కారణాలు ఇప్పుడే ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది, బయట చెప్పడం జరుగుతోంది సానుభూతితో సభలో నేను మాట్లాడుతూ ఉంటే నొమ్ము వేసుకొంటున్నామని అంటున్నారు. నేను మీ ద్వారా మనవిచేసేది, కోరేది ఏమిటంటే [illegible] ఈ రాష్ట్ర చరిత్రలో, దేశ చరిత్రలో ఎప్పుడు కూడా సంతాపం తెలిపే విషయం [illegible] కాంట్రవర్షియల్ కాలేదు. ఒక క్రమశిక్షణ పట్టుదల గల వ్యక్తి మరణించిన తరువాత ఆ పార్టీలో ఏ విధంగా వుందో వారు జీవించి వుండగానూ, మరణించిన తరువాతనూ ఆ పార్టీలో ఏవిధంగా వుందో, వారు జీవించి వుండగానూ, మరణించిన తరువాతనూ ఆ పార్టీలో ఏ విధంగా క్రమశిక్షణ దిగజారిపోయిందో మనకు తెలిసినదే ...

(అంతరాయం)

ప్రజల ముంగిటకు ప్రభుత్వం అంటే వెళ్ళినప్పుడు రామారావుగారు తాము ఎం.పి.గా పోటీ చేస్తామని చెప్పడం జరిగింది. ఇక అప్పటి నుంచే ఆయన ఎం.పి.గా వెళితే తరువాత రాష్ట్ర నాయకత్వం ఎవరు చేపట్టాలనే విషయంలో అసలు సమస్య మొదలైంది. ఈ విషయం మీకు తెలియనిది కాదు. ఎన్.టి. రామారావుగారు పదవిని కోల్పోయారు. వారు పదవి నుండి తొలగింపబడ్డారు. వేరు ముఖ్యమంత్రి కావడం జరిగింది. తరువాత పదవినుండి తొలగింపబడిన రామారావుగారు ఇక్కడ అసెంబ్లీకి వచ్చినప్పుడు మా పార్టీ తరఫున వారిని అసెంబ్లీలో మాట్లాడనివ్వాలనే సందర్భ చేస్తూ మెమొరాండం అడగడం కూడా జరిగింది. వారు టి.డి.పి.ని స్థాపించారు. వారి నాయకత్వంలోనే 223 మంది సభ్యులు [illegible] ఎన్నికోవడం జరిగింది. వారు ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించబడిన తరువాత [illegible] ఆయన తన ఆవేదన వ్యక్తం చేసుకునే అవకాశం యివ్వాలని, వారు [illegible] వారిని మేము మీకు మనవిచేసినప్పటికీ [illegible] రూల్ ప్రకారం అంటూ [illegible] ఇవ్వ లేదు. వారు వెళ్ళిపోయారు. [illegible] పదవిని కోల్పోయిన అనేగనలం [illegible], జనవరి 18, 1996న గుండెపోటుతో చనిపోవడం జరిగింది, [illegible] దిగిపోయినప్పుడు కాంట్రవర్షియల్, వారు చనిపోయిన తరువాత సంతాప సభలో కాంట్రవర్షియల్, వారి శవాన్ని వుంచడం [illegible] కాంట్రవర్షియల్ [illegible] మైన విషయం. అయితే వారు చనిపోయినప్పుడు శ్రీ [illegible]గారు క్యాబినెట్‌లో ఒక నిర్ణయం తీసుకుని క్రిమేషన్ ఎక్కడ అన్నది [illegible]. [illegible] నాయుడుగారు ముఖ్యమంత్రిగా ......

(అంతరాయం)

బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టును అంజయ్యగారు శంకుస్థాపన చేసి ప్రారంభించడం జరిగింది. అది బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టుగానే వుండాలి. దానిని స్మశానం చేయకండని చెప్పాము. ఈ విషయంలో పేపర్లో చూడగానే, అదే రోజు మధ్యాహ్నం రెండుగంటలకు మేము ముఖ్యమంత్రిగారికి అక్కడ క్రిమేషన్ చేయవద్దని కూడా చెప్పాము. అసలు బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు, బుద్ధ విగ్రహాన్ని శ్రీ రామారావుగారే తెప్పించడం జరిగింది. అక్కడ మెమోరియల్ కట్టాలని మీరంటున్నారు. అక్కడ కళామందిరం కట్టాలని 30. జనవరి, 1984 నాటి మినిట్స్‌లో వుంది.

(అంతరాయం)

Mr. Speaker:- Please come on to the point. Speak on the subject. Do not deviate from the subject matter.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, వారు జీవించి వుండగానే ..... ఇద్దరిలో ఒకరు వారు చనిపోవడానికి కారకులు అయ్యారు .....

(అంతరాయం)

రేపు ఈ విషయం మళ్ళీ మాట్లాడతామండీ ... గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకోవడం ఎందుకండీ ... నేను చెప్పేదేమంటే, ఎన్.టి. రామారావుగారు జీవించి వుండగానే, వారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడే ఈ బుద్ధ పూర్ణిమ చేయాలని అనుకున్నారు. బుద్ధ పూర్ణిమలో బుద్ధ విగ్రహం హుస్సేన్‌సాగర్‌లో పడిపోయినప్పుడు దానిని తిరిగి బయటకు తీసిన తరువాత కూడా యిక్కడ కళామందిరం నిర్మించాలనే వారన్నారు. అది బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు. ఇప్పుడు మీరు స్మారక చిహ్నం కట్టడం భావ్యం కాదు. కళామందిరం కట్టాలనే వారు జీవించి వుండగా కోరుకున్నారు. ఎన్.టి. రామారావుగారు సినిమాలో కృష్ణభగవానునిగా వేసినప్పుడు ధృతరాష్ట్రుడుగా ఆయనకు దృష్టిని ప్రసాదించి విశ్వరూపాన్ని చూపినప్పుడు, విశ్వరూపాన్ని దర్శించిన కన్నులతో ఈ తుచ్ఛ జగత్తును చూడలేనని కోరినట్లుగా, పాపం ఆయన అంటే శ్రీ రామారావుగారు జీవించివుంటే నిజంగా ఇప్పుడు వున్న పరిస్థితులకు చాలా బాధపడి వుంటే వారు. శ్రీ రామారావుగారి చిరకాల కోరిక బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు. ఈ విషయంలో వారి .....

(అంతరాయం)

మీరు వచ్చి 3 నెలలే అయ్యిందండీ. వారు జీవించి వుండగానే అసలు గొడవలు మొదలయ్యాయి. దానితోనే ఆయన.

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారికి నేను చెప్పేదేమంటే ఇది బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు ... ఆయన శవాన్ని పెట్టుకుని కాంట్రవర్షియల్ చేశారు. క్రిమేషన్‌ను కాంట్రవర్షియల్ చేశారు. అస్థికలను కాంట్రవర్షియల్ చేశారు. ఇప్పుడు ఈ సానుభూతి సభను కూడా కాంట్రవర్షియల్ చేస్తున్నారు. ఆయన స్మారక చిహ్నం నెలకొల్పేప్పుడయినా కాంట్రవర్షియల్ కాకుండా చూడండి. కనీసం దానినయినా ఆయనకు ఆత్మశాంతి కలిగేలా చేయండి. మీరు స్మారక చిహ్నం నెలకొల్పేందుకు 50 ఎకరాల భూమి కాదు, 100 ఎకరాల భూమిన్నైనా సరే తీసుకొని చేయండి. ముట్నాల గార్డెన్ నిర్మించండి. అయితే బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టును వాడకండని నేను మనవిచేస్తున్నాను. శ్రీ రామారావుగారు జీవించి వున్నప్పుడు సినిమాలలోనే కాకుండా రాష్ట్రాన్ని కూడా చాలా చక్కగా పరిపాలించారు. అలాంటి వ్యక్తి చనిపోవడం చాలా విచారకరం. మీ పార్టీ గెలిచినప్పుడు కూడా మేము 26 మందిమి నెగ్గినప్పటికీ ఆయనను అభినందించాము. మేము ప్రజలు యిచ్చిన తీర్పును శిరసావహించాము. వారు మెజారిటీ కలిగినందుకు అభినందనలు కూడా తెలిపాము. కనుక మాకు ఆయన సంతాప సభలో మాట్లాడే హక్కు వుంది. దీనిని కూడా మీరు కాంట్రవర్షియల్ చేస్తున్నారు. ఆయన మృతికి నేను సంతాపాన్ని తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను. మీ ద్వారా వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– అధ్యక్షా, ఆంధ్ర ప్రజల అభిమాన నటుడిగా తనకంటూ ఒక చరిత్రను మరియు ఆంధ్రదేశ రాజకీయాలలో ఒక ప్రత్యేకతను ఏర్పరచుకొన్న మహా వ్యక్తి శ్రీ రామారావుగారు. వారి ఆకస్మిక మరణానికి అందరితోబాటు మేము కూడా నిర్ఘాంతపోయాము. పేపర్లో రాసినట్లుగా నిజంగా వారు నిండుకుండ. శ్రీ రామారావుగారు రాజకీయాలలో ప్రవేశించిన దగ్గర నుంచే మాకు బాగా తెలుసు. అతి సన్నిహితులైనారు. శ్రీ ఎన్.టి. రామారావుగారు రాజకీయాల్లో ప్రవేశించిన దగ్గర నుంచి
9.20 ఉ. మాకు సన్నిహితంగా తెలుసు. చాలా ఆవేశం, పట్టుదల కల్గినటువంటి మనిషి. ఆవేశంలో ఏదన్నాచేస్తే దాని యొక్క మంచిచెడ్డలు ఎట్లా ఉన్నాసరే మళ్లీ ఒకసారి పునరాలోచన చేయమన్నప్పుడు ఆలోచించే గుణం కూడా ఉన్నది. ఆంధ్రదేశంలో కాంగ్రెస్ పార్టీకి కమ్యూనిస్టు పార్టీ ప్రత్యామ్నాయంగా ఉంటేది. శ్రీ ఎన్.టి. రామారావు పట్టుదల దీక్ష వల్లనే కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా 1983 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి గిన్నిస్ బుక్‌లోకి ఎక్కారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆయనను అభినందించారు. యావత్ ప్రపంచం కూడా చెప్పుకొంది. 1984లో సేవ్ డెమాక్రసీ ఉద్యమం ద్వారా ఏ ముఖ్యమంత్రి అయితే తొలగించబడ్డారో, తొలగింపబడినటువంటి ముఖ్యమంత్రి ప్రజల యొక్క అభిమానానికి ప్రజా ఉద్యమం ద్వారా ఆనాడు పాలకులయొక్క కళ్లు తెరిపించి కేవలం నెల రోజులలోనే మళ్లీ ఆ ముఖ్యమంత్రి పదవిని సంపాదించగల్గినటువంటి వ్యక్తి. ఆ ఉద్యమం వెనుక మేము ఎంతమందిమి ఉన్నా ఆయన పట్టుదల దీక్ష ప్రజల అభిమానంవల్లనే మళ్లీ గిన్నిస్ బుక్ ఎక్కడానికి అవకాశం కల్గింది. ఇక్కడే కాదు ప్రపంచంలో ఎక్కడా కూడా పదవి నుంచి తొలగించబడినటువంటి వ్యక్తి ఒక

నెలలో తిరిగి పదవి అధిష్ఠించడం ప్రజాస్వామ్యయుతంగా ఎప్పుడు జరగలేదు. 1994 డిసెంబరులో జరిగినటువంటి ఎన్నికల్లో కూడా ప్రజలు అదే రకమైనటువంటి తీర్పు ఇచ్చారు. ఆంధ్రదేశంలో 1952 నుంచి జరిగినటువంటి ఎన్నికల్లో లేకపోతే హైదరాబాదు సంస్థానంలో జరిగినటువంటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇంత తక్కువ స్థానాలు ఎప్పుడు పొందలేదు. ఈ స్థితికి రావడానికి శ్రీ రామారావుగారు కారణభూతులు. ఆంధ్రప్రదేశ్‌లో ఆనాడు ఉన్నటువంటి రాజకీయాలను మలచి కాంగ్రెస్‌కు వ్యతిరేక పోరాటంలో అందరిని సమైక్య పరచి చారిత్రాత్మకమైనటువంటి విజయాన్ని సాధించినటువంటి ఘనత కూడా వారికి దక్కిందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. ఆయనతో కలసి పనిచేయడం వలన కొన్ని ఘటనలు మరచిపోలేనివి ఉన్నాయి. ఇవాళ ఆయనను ప్రస్తుతిస్తూ ఏ శాసనసభలో మనం నివాళి అర్పించడానికి సమావేశం అయినామో ఇదే హాలులో ఆనాడు 9వ శాసనసభలో ఆయనగారిని అకారణంగా సస్పెండు చేశారు. ఆయన కూడా మా ప్రక్కన రెండు అడుగుల దూరంలో కూర్చొని ఉండేవారు. అకారణం అని కావాలనే అంటున్నాను. తత్సమ్మా సభ్యులు ఆటంకాలు కల్పిస్తున్నా ఆయన ప్రశాంత వదనంతో కూర్చొని ఉన్నా కూడా ఆ పార్టీ మొత్తం సభ్యులను సస్పెండు చేశారు. "నేను శాసనసభలో ముఖ్యమంత్రిగాను ప్రతిపక్ష నాయకుడుగాను అన్నీ బాధ్యతలు నిర్వహించాను అగౌరవానికి పాల్పడవలసిన అవసరం లేదు. నాకు జరిగినటువంటి అవమానానికి తిరిగి ప్రజలు నాకు అధికారం అప్పచెబితేనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి ఈ శాసనసభలో ప్రవేశిస్తాను" అని భీష్మ ప్రతిజ్ఞ చేసి బయటకు వెళ్లిపోయారు". ప్రతిజ్ఞ నెరవేరినట్టి ఘనత కూడా ఆయనకే దక్కింది. ఒక ప్రతిపక్ష నాయకుడిని అకారణంగా సస్పెండు చేయడం న్యాయం కాదు వారిని సాదరంగా ఈ శాసనసభలోకి ఆహ్వానిద్దామని కాంగ్రెస్ పెద్దలను శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావు ఇంకా ఇతర మిత్రులం అడిగాము. ఆ సందర్భంగా రామారావుగారు మాకు ఒక మాట కూడా చెప్పారు. నాగేశ్వరరావుగారు మీరు అంటే గౌరవం ఉంది కాని నేను అన్న మాట తప్పే వాడిని కాదు. ఈ శాసనసభలోకి నేను ప్రజల తీర్పుతో వస్తాను తప్ప సంకుచితంగా మళ్లీ ఈ శాసనసభలో ప్రవేశించనని ప్రతిజ్ఞ చేశారు. ఆయన అన్న మాటకి కట్టుబడి పట్టుదలగా తన బాధ్యతలు నిర్వహించాడని చెప్పడానికి నేను ఈ మాట చెప్పాను. పొరపాటు ఎవరైనా చేయవచ్చు లేకపోతే తొందరపాటువల్ల ఎవరైనా చేయవచ్చు కాని దానిని గుర్తించడం అనేది దానికి పశ్చాత్తాపం తెలియచేయడం అనేది అత్యున్నతమైన వ్యక్తి తప్ప మామూలు వాళ్లకు సాధ్యం కాదు. ప్రతిపక్ష నాయకుడిగా మా ప్రక్కన ఉండి చర్చలలో ఆవేశానికి లోనై, శాసనసభ్యురాలిని ఉద్దేశించి ఒక మాట అన్నారు. రామారావుగారు మీరు ఎప్పుడు మంచి మనుస్సుతోను ప్రజాస్వామ్య సాంప్రదాయాలు ఉంచడం కోసం విచారాన్ని వ్యక్తం చేయమని అడిగాము. ఆయన నిండు మనస్సుతో అన్‌కండిషనల్‌గా బాధ కల్గినటువంటి సభ్యురాలికి విచారాన్ని వ్యక్తం చేశారు. ఇది కూడా గొప్ప మనస్సు ఉన్నవారికి తప్ప సాధ్యం కాదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అనక సందర్భాలలో కాంగ్రెస్ పార్టీ వాళ్ళు, మేము, ఇతర పార్టీ వాళ్ళు ఉద్యమాలు చేశాము. ముఖ్యమంత్రిగారు సెక్రటేరియట్‌కు వెళ్ళుతూ ఉంటే, సెక్రటేరియట్‌కు వెళ్లకుండా అడ్డుపడి సత్యాగ్రహం చేస్తూ ఉంటే ఆయన

తొందరపడి లాఠీ ఛార్జీ చేయించడమో లేకపోతే ఆవేశంగా తిట్టడమో చేయలేదు. ఆయన కూడా రోడ్డు మీద పవళించడం, నిద్రపోయినట్లు పత్రికలు రాశాయి. ఎవరైనా ఉద్యమాలలో పాల్గొనేటప్పుడు ఆ ఉద్యమాల ఎడల తను అగౌరవం చేయాలనే అభిప్రాయం కాకుండా వారిని కూడా నొప్పించకుండా ఆయన ఆనాడు చేసినటువంటి కార్యక్రమం కూడా మనకు గుర్తుండే ఉంటుంది. బి.ఎ.సి. మీటింగుకు రానని చెప్పారు. అక్కడకు వచ్చి చేసేది ఏమిటని వారు చెప్పారు. ఒకసారి బి.ఎ.సి. మీటింగుకు రావడం మంచిదని వారిని రిక్వెస్టు చేశాం. పొలిట్ బ్యూరో చెప్పినా వినలేదు. ప్రతిపక్షంగా మేము అడిగిన తరువాత బి.ఎ.సి. మీటింగుకు ఒకసారి వచ్చి కూర్చొన్నారు. చెప్పగల్గిన శక్తి ఉంటే వినే గుణం ఆయనకు ఉన్నది. ఏది ఏమైనా ఒక మహావ్యక్తిని కోల్పోయాము. 1983లో ఆయన గెల్చిన తరువాత కాంగ్రెస్ వ్యతిరేక శక్తులను కూడగట్టడంలో చివరికి నేషనల్ ఫ్రంటు ఏర్పాటు చేయడంలో అది విఫలం అయినా తన లక్ష్యాన్ని నేరవేర్చడానికి తనకంటూ ప్రత్యేకతను సృష్టించుకొన్నారు. ఆయనకు అనేక ఆశయాలు ఉండవచ్చు. భారతదేశంలో
9.30 ఈవేళ ఉన్న వ్యవస్థలో ఒక ప్రత్యామ్నాయం కోసం ఆయన ప్రయత్నిస్తూ
ఉ. చనిపోయాడు. ఆయన మరణం ఫలితంగా అంతా శూన్యం ఏర్పడింది. ఒక మహావ్యక్తిగా ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉండేది. ఆయన లేని లోటును మనమెవరం పూడ్చలేం. భారతదేశంలో ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటుచేయడానికి కృషి చేయడం మనందరి కర్తవ్యమని నేను భావిస్తున్నాను. ఇక వారి దహన సంస్కారానికి సంబంధించిన అంశాన్ని వివాదాస్పదం చేయడం నాకు నచ్చలేదు. అందరినీ అడిగి వుంటే బాగుండేది. జనార్ధన్‌రెడ్డిగారు ఆనాడు నాకు ఫోన్ చేశారు. ఏది ఏమైనా మనం అనుకొన్న దాని గురించి వెనక్కు వెళ్ళే ప్రశ్న లేదు. బుద్ధ పూర్ణిమ ప్రక్కన ఎన్.టి.ఆర్. ఘాట్‌ను ఏర్పాటుచేయడానికి ఎంత స్థలం అవసరమైతే అంత స్థలాన్ని ప్రభుత్వం తీసుకోవాలి. ఇక ఆయన బ్రతికి వున్న రోజుల్లో బుద్ధపూర్ణిమ గురించి పదే పదే చెపు తుండేవారు. కాబట్టి బుద్ధ పూర్ణిమ ఏర్పాటు గురించి కూడా సీరియస్‌గా ఆలోచించడం మంచిదని నా అభిప్రాయం. ఇలాంటి విషయాలలో తక్షణం నిర్ణయాలు తీసుకొన్నప్పుడే అమలు అవుతాయి. ఇక్కడే కాదు, ఢిల్లీలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయి. ఒక మామూలు నాయకుణ్ణి ఇందిరాగాంధీ సరసన సమాధి చేశారు. కాబట్టి ఈ విషయంలో తొందరపడి మనం తీసుకొన్న నిర్ణయాన్ని ఏరకంగా సరిదిద్దుకోవాలో ఆలోచన చేయాలి. ఆయన ఆంధ్రదేశ ప్రజలందరి అభిమానాన్ని చూరగొని చనిపోయినప్పటికీ ఆయన చేపట్టిన పథకాలు ఆయనను మర్చిపోనేయలేవు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం అంటే రామారావుగారే గుర్తుకువస్తారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొంత మందికి రూ. 1.85 పైసలకే బియ్యం ఇస్తామని చెప్పినప్పటికీ, ఎంతమంది ఏం చేసినప్పటికీ సబ్సిడీ రైస్ పథకం అంటే రామారావుగారే గుర్తుకువస్తారు. ఇక గతంలో లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో మా పార్టీకి చెందిన సభ్యుడు కోళ్ళ సుబ్బారావుగారు ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టాలనీ, పేదవారికి ఇళ్ల నిర్మాణానికి రెండు వేల రూపాయల చొప్పున ఇవ్వాలని ఒక తీర్మానాన్ని ప్రవేశపెడితే ఇళ్ళు కట్టించడం ఏమిటని చాలా మంది అపహాళన చేశారు. కాని

రామారావుగారు బలహీనవర్గాలవారి కోసం పక్కా ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టి దేశంలోనే అపూర్వమైన ఖ్యాతి గడించారు. ఎవరు ఏం చేసినా ఈ పథకాన్ని గుర్తు చేసుకొన్నప్పుడు రామారావుగారే గుర్తుకువస్తారు. అట్లాగే కాంగ్రెస్ పార్టీ హయాములో ప్రొహిబిషన్‌ను పెట్టారు. కాని చిత్తశుద్ధితో టోటల్ ప్రొహిబిషన్‌ను అమలు చేసిన వ్యక్తిగా రామారావుగారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు. అయితే టోటల్ ప్రొహిబిషన్ సరిగా ఇంప్లిమెంట్ కావడం లేదని కొందరు మిత్రులు అంటున్నారు. సరిగా ఇంప్లిమెంట్ కాకపోతే సరిగా ఇంప్లిమెంట్ చేసే వైపు ప్రయాణం చేయాలి. దేశంలో మద్యపాన నిషేధాన్ని అమలుచేయాలని ఆనాడు గాంధీగారు చెప్పారు. ఈనాడు భారతదేశ పరిస్థితి చూస్తే హింసాపూరిత రాజకీయాలు, నేరపూరిత రాజకీయాలు పెరిగిపోయాయని పార్లమెంటులో స్వేతం చర్చిస్తున్నారు. ఈనాడు మహాత్మాగాంధీ పుట్టిన రాష్ట్రంలోనే మద్యం ఏరులై పారుతోంది. అలాంటి పరిస్థితులలో మహాత్మాగాంధీ ఆశయాలను నెరవేర్చడం కోసం రామారావుగారు రాష్ట్రంలో మద్యపానాన్ని సంపూర్ణంగా నిషేధించారు. అనేకమంది మహానుభావులు గాంధీగారి ఆశయాల గురించి చెపుతుంటారు. కాని రామారావుగారు చెప్పింది ఆచరించి చూపారు. కాబట్టి మనం కూడా రామారావుగారి ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రయాణం చేయాలే తప్ప వారిని నిందించడంవల్ల ఒనగూడే ప్రయోజనం ఏమీ వుండదని భావిస్తున్నాను.

అధ్యక్షా, రామారావుగారు మరణించినందుకు నా తరఫున, మా భారతీయ కమ్యూనిస్టు పార్టీ తరఫున వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని తెలియ చేస్తున్నాను. అట్లాగే ఆయన ఆశయాల సాధనకు కృషిచేస్తున్న పార్టీ కార్యకర్తలందరికీ – ఇప్పుడు పార్టీ రెండు విభాగాలైనప్పటికీ నేను మొత్తంగా అందరికీ సానుభూతిని తెలియ చేస్తున్నాను. ఆయన మరణాన్ని రాజకీయం చేసే ప్రయత్నాలు చేయవద్దు. ఆంధ్రదేశ ప్రజలు చాలా తెలివైన వారు. కాబట్టి రామారావుగారి మరణాన్ని గురించి ఈ సభలో అగౌరవంగా చర్చిస్తే లేదా అదనపు పాయింట్స్ సంపాదించుకోవాలని ఎవరైనా ప్రయత్నిస్తే ఆంధ్రదేశ ప్రజలు సరైన సమాధానం చెపుతారు తప్ప పరిస్థితి మరొక రకంగా వుండదని నేను విశ్వసిస్తున్నాను. వారి మరణం పట్ల ప్రగాఢమైన సంతాపాన్ని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి మా పార్టీ తరఫున సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావు (మధిర):– అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల హృదయాలను చూరగొన్న నాయకుడిగా అమరుడైన శ్రీ ఎన్.టి. రామారావుగారి మృతిపట్ల సంతాపాన్ని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ నేను కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. ఆయన కృష్ణా జిల్లాలోని నిమ్మకూరులో ఉన్నత సాంప్రదా ం కలిగిన రైతు కుటుంబంలో జన్మించారు. మొదటినుంచీ ఆయన పెంపుడు తండ్రి క ు పట్ల ఆయనకు గల ఆసక్తిని గమనించి ప్రోత్సహించారు. ఆయన కష్టపడి

పనిచేస్తూనే చదువుకొన్నారు. చదువుకొనే రోజుల్లో పాలు అమ్ముతూ డిగ్నిటీ ఆఫ్ లేబర్‌ను అంటే శ్రమ శక్తిని గౌరవించేవాడిగా ఆయన కష్టపడి పైకి వచ్చారు. ఆయన చదువుకొనే రోజులలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు రచించిన ఒక నాటకంలో స్త్రీ పాత్ర ధరించడానికి మొదట కొంత ఫీల్ అయినా చక్కగా నటించి మంచి నటుడు అనిపించుకొన్నాడు. చదువు అయిపోయిన తరువాత సబ్-రిజిష్ట్రార్‌గా ఉద్యోగంలో చేరినా అది నచ్చక సినీ కళా రంగంలో ప్రవేశించారు. 40 సంవత్సరాల పాటు తిరుగులేని సామ్రాట్టుగా సినీ ప్రపంచాన్ని పాలించారు. ఆ తరువాత రాజకీయ రంగంలో ప్రవేశించి ప్రపంచ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పార్టీని ఏర్పాటుచేసి ఆంధ్రదేశమంతా సుడిగాలిలా పర్యటించి పార్టీని ఏర్పాటుచేసిన తొమ్మిది మాసాలకే ఎన్నికలలో ఆఖండ విజయం సాధించి తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కింది. అయితే ఆయన ఈ దేశంలో లేని సమయంలో అప్రజాస్వామికంగా మెజారిటీ వున్నప్పటికీ ఆయన ప్రభుత్వాన్ని తొలగించిన సందర్భంలో ఆంధ్రదేశంలోని ప్రజలంతా స్పందించారు. దేశంలోని వారే కాదు, ప్రపంచంలోని ప్రజా స్వామ్యవాదులూ, అన్ని పత్రికలూ ఈ సంఘటనకు స్పందించడం జరిగింది. చివరకు మా మిత్రుడు నాగేశ్వరరావుగారు చెప్పినట్లు చరిత్రలో ఎక్కడాలేని విధంగా ఏ చేతులైతే ఆయనను తొలగించాయో అవే చేతులు ఆయనను పున:ప్రతిష్ఠించవలసిన అవసరం ఏర్పడింది.

పుట్టిన ప్రతి ప్రాణి గిట్టక తప్పదు, కాకపోతే నాలుగు రోజులు వెనకా, ముందూ తేడా వుంటుంది. తాను పుట్టిన తరువాత జీవితకాలంలో ఏం చేశారనేది గీటురాయిగా వుంటుంది. ఆయన ఆంధ్రదేశంలోనే కాదు, భారతదేశంలోనే గుర్తుంచుకొనే విధంగా అనేక పథకాలకు రూపకల్పన చేయడం జరిగింది. అంతకు ముందు చెప్పడమే తప్ప పథకాలు అమలు చేయలేదు. కాని రామారావుగారికి పథకాలకు రూపకల్పన చేయడమే కాకుండా వాటిని అమలుచేసిన ఘనత కూడా దక్కింది. అందువల్లే ఆయన అనేక కారణాల వల్ల ఓటమి పాలైనా తిరిగి అధికారంలోకి రావడం జరిగింది. అందువల్ల ఆయన మరణించినప్పటికీ ప్రజల హృదయాలలో శాశ్వత ముద్రవేసుకొన్న మహావ్యక్తి అని చెప్పడంలో అతిశయోక్తి లేదని మనవిచేస్తున్నాను.

9.40 ఉ. ముక్కచెక్కలైన తెలుగు ప్రజలు పండిత నెహ్రూగారి హయాములో భాగ్యనగరం రాజధానిగా కావాలని కలలు కన్నారు. ఆ రోజులలో తొలి భారత ప్రధానమంత్రి గౌరవనీయులు పండిత నెహ్రూ భాగ్యనగరం రాజధానిగా ముక్క చెక్కలైన మన తెలుగు ప్రజలందరిని ఒక్కచోటికి తెచ్చారు. నెహ్రూగారిని అభినందించాలి. కాంగ్రెస్ తన ప్రణాళికల చెప్పిన విధంగా ఆనాడు భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాడ్డాయి. కాని దురదృష్టం ఆ ఏర్పడిన రాష్ట్రాన్ని మనం నాలుగు కాలాలపాటు గర్వించదగి చెప్పుకునే విధంగా ఎవరమూ చేయలేదు. నిజంగా ఎక్కడ నాది తెలుగు జాతి నాకు ఒక భాష, నాకు ఒక సంస్కృతి అని చెప్పుకుని గర్వపడే విధంగా ట్యాంక్‌బండ్ మీద చేపట్టిన దానిని దండగ కార్యక్రమాలని చెప్పిన వాళ్ళున్నారు. ఆ దరి నుంచి ఈ దరి వరకూ ఎంతో ఉన్నతమైనదిగా తెలుగుభాష

సంతాప ప్రతిపాదన : శాసనసభ్యులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారి మృతిపట్ల సంతాపము.

తెలుగు సంస్కృతి, తెలుగు చరిత్ర ఎంత ఉన్నతమైనదో భావితరాల వారు చెప్పుకునే విధంగా ఆ విగ్రహాలు నెలకొల్పి ఆంధ్రదేశ ప్రజలలో చెరగని ముద్ర వేసిన ఘనత శ్రీ ఎన్.టి. రామారావుగారికే దక్కింది. నేను ఇక్కడ ప్రధానంగా చెప్పదలచుకున్నది ఆ రకంగా తీసుకురావడమే కాకుండా రాజకీయాలలో కూడా తనదంటూ ఒక ప్రత్యేకమైన శైలితో ఈ ఆంధ్రదేశంలోనే కాకుండా యావత్ భారతదేశంలో కూడా ఒక ప్రత్యేకమైన సంచలనం కలిగించిన మహా రాజకీయనేత. అందువల్ల ఆయన మరణం ఈ రాష్ట్రానికి, ఈ దేశానికి తీరని లోటు. ఇలాంటి క్లిష్ట దశలో ఎంతో అవసరం ఉన్న దశలో ఆయన మరణించిడం చాలా విచారకరం. ఆయన రాజకీయాలతో పూర్తిగా నూటికి నూరు పాళ్లు ఏకీభవించకపోయినా అనేక విషయాలలో మాకు సారూప్యం ఉన్నందువల్ల తెలుగుదేశం పార్టీలో ఆ రకమైన సర్దుబాట్లు చేసుకోక తప్పలేదు. పోతే ఒక విషయం నెను మనవి చేస్తున్నాను. గుక్కెడు మంచినీళ్లకు నోచుకోక బంగారం పండే భూములు ఉన్నా ఎంతో కాలం నుంచి తమిళ ప్రజలకు, గొంతు ఎండిపోతున్న వారికి నీళ్లు కావాలని ఆందోళన జరుగుతుంటే వారికి రూపకల్పన చేసిన మహా శిల్పి కాకుండా దానిని మలచిన శిల్పి కూడా ఎన్.టి.ఆర్ అంటే ఆశ్చర్యపడనక్కరలేదు. తెలుగుగంగ ప్రాజెక్టు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మద్రాసుకు నీరు ఇచ్చే విధంగా దానిని రూపుదిద్దిన వ్యక్తి. గాలేరు–నగరి, హంద్రీ నీవా సుజల స్రవంతి, వాటి పేర్లే మనకు తెలియదు. అవి బయటకు రాలేదు. ఆ పేర్లు బయటకు లాగి దానికి రూపకల్పన చేసిన మహా శిల్పి కాకుండా, దానిని ఆచరణలో అమలు పరచిన గొప్ప రాజకీయవేత్త. మొత్తం పూర్తి అయిందా, లేదా అంటే వాటిలోకి పోను. ఇది వివాదం చేసే విషయం కాదు. ఆ రకంగా తనకంటూ ప్రత్యేక చరిత్ర సృష్టించుకుంటూ ఈ రాష్ట్రానికి ప్రత్యేకతను ఉంచాలని సేవలు చేసిన ఒక మహానాయకుడుగా ఉంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుపరచాలని చెప్పిన వ్యక్తి. కారణం ఏమయినా ఆయన మరణించడం చాలా విచారకరం. అది ఆయన కుటుంబానికి ఈ రాష్ట్రానికి, ఈ దేశానికి తీరని లోటు. ఒక విషయం నేను కూడా మనవి చేయదలచుకున్నాను. రామారావుగారి మరణాన్ని ఏ ఒక్కరు రాజకీయం చేయడానికి ప్రయత్నించినా ఆయనకు తీవ్రమైన అపచారం చేసిన వారవుతారు. సహృదయంతో ఆలోచించమని అందరికీ విన్నపం చేస్తున్నాను. ఇక్కడ బుద్ధపూర్ణిమ దగ్గర నా సహచరుడు జనార్ధన్‌రెడ్డిగారు చెప్పారు. వారికి కూడా నా విజ్ఞప్తి. బుద్ధ పూర్ణిమను సంతరించిన ఘనత ఆయనదే. ఏకశిల నుంచి బుద్ధ విగ్రహంగా మలచిన తీరును అందరం గర్వించే విధంగా, తరతరాలు గర్వించే విధంగా ఆ రాక్ పై పెట్టడం దానికి రూపకల్పన చేసినది ఆయనే. ఎంత స్థలం ఉందని మాత్రం ఆలోచించవద్దు. నేను మనవిచేసేది ఏమంటే అలాంటి ట్యాంక్‌బండ్ పైన మన ఆంధ్రుల చరిత్ర, మన తెలుగు వారి చరిత్ర, ప్రపంచంలోనే తల ఎత్తుకుని గర్వించ దగ్గ విధంగా చిత్రీకరించిన వాడు. అంటే దానిని ఆలోచించి రూపకల్పన చేసిన దానిని వివాదం చేయవద్దని నేను సవినయంగా వారినందరినీ అభ్యర్థిస్తున్నాను.

ఏది ఏమయినా రామారావుగారి మరణం వారి కుటుంబానికి, దేశ రాజకీయాలకు, ఇక్కడి రాజకీయాలకు కూడా తీరని నష్టం అని మనవి చేస్తున్నాను. రామారావుగారి మృతికి

మా పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తూ మీ నుంచి శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :- అధ్యక్షా, శ్రీ ఎన్.టి. రామారావుగారు మరణించిన తరువాత కేవలం రాజకీయంగా ఉన్నటువంటి నాయకులు, కార్యకర్తలే కాకుండా సినీ ఫీల్డ్‌లో ఉన్న తన సహచరులు, సిబ్బందే కాకుండా ఎంతో సాధారణమైన పౌరులు, మన ఆంధ్ర రాష్ట్రమే కాకుండా యావత్ భారతదేశం, ప్రపంచ వ్యాప్తంగా కూడా వారికి హృదయపూర్వకమైన నివాళులు అర్పించారు. ఎన్.టి. రామారావుగారు రాజకీయంగా ఏమి అన్నా - 1949లో సినిమా ఫీల్డ్‌లో "మనదేశం" ద్వారా వచ్చి ధ్రువతారగా భారతదేశ సినీ ఫీల్డ్‌లో వెలుగొందిన సంగతి తెలుసు. చిన్నప్పుడు నాకు బాగా జ్ఞాపకం. ఎంతోమంది ఎన్.టి. రామారావుగారి సినిమా వస్తుందంటే ఎన్ని రోజుల నుంచో రంగాన్ని సిద్ధం వేసుకునే వారు. అటువంటి వారు లక్షల మంది ఉన్నారు. కోట్లలో ఉన్నారు. ఎన్.టి. రామారావుగారు సినీ జీవితం తరువాత తనకు 60 సంవత్సరాలు ఉన్నప్పుడు ఒక రాజకీయ పార్టీని స్థాపించాలన్న ఆలోచన రావడం కేవలం ఆలోచనే కాకుండా కేవలం 9 నెలలోనే, తిరుగులేని మెజారిటీతో తెలుగుదేశం పార్టీని ఈ రాష్ట్రంలో స్థాపించి అధికారంలోకి తీసుకువచ్చారు. అంతకుముందు 35 సంవత్సరాలుగా ఉన్న పార్టీకి ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్.టి.ఆర్‌కు కలిగింది. రెండుసార్లు ఆయన పేరు గిన్నీస్ బుక్‌లో రికార్డయింది. తన ప్రభంజనాన్ని యావత్ ప్రపంచానికి చూపించిన వ్యక్తి. ఈనాడు ఎన్.టి.ఆర్. రాష్ట్ర శాసనసభలో లేని లోటు చాలా స్పష్టంగా కనపడుతున్నది. ఎన్.టి.ఆర్. సుందరమైన విగ్రహంతోబాటు ఆయన గంభీరమైన చూపులు ఈనాడు లేవు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ రాజకీయ రణరంగంలోకి దిగినప్పటి నుంచి 1982 నుంచి ఎన్.టి.ఆర్. కంచు కంఠం తెలుగుదేశం పార్టీ ఊపిరిగా నిలిచిందని మనవిచేస్తున్నాను. ఆయన లేని లోటు మనకు ఇంతకు ముందు రాష్ట్ర శాసనసభలో కనిపించిందని మనవిచేస్తున్నాను. అయితే ఎన్.టి. రామారావుగారు తన సిద్ధాంత ప్రణాళికా విధానాన్ని రూపొందించినా ఈ ఆంధ్రరాష్ట్రంలో ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీ తెచ్చినా తన సిద్ధాంత ప్రణాళికా విధానం కన్నా [illegible] ఎన్.టి.ఆర్ ప్రభంజనమే ముందుకు తీసుకుని పోయింది. ఎన్.టి.ఆర్. ఏ మాట అన్నా వాడిగా, సూటిగా ప్రజల హృదయాలలోకి చొచ్చుకొని పోయింది. అంతకు మించిన వ్యక్తి మరొకరు ఆంధ్రరాష్ట్రంలో ఇంతవరకూ ఎవరూ లేరని చెప్పవచ్చు. ఇటువంటి పరిస్థితులలో రాజకీయాలలో ఏదీ శాశ్వతం కాదు. 1989లో తాను ఓడిపోయినప్పుడు ప్రతిపక్షనాయకుడిగా కొన్ని సందర్భాల్లో సమర్థవంతంగా రాష్ట్ర శాసనసభలో తన ఆలోచనలు చెప్పినప్పటికీ ఒకనాడు బహిష్కరించబడి తరువాత "నేను మళ్లీ రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్షనాయకుడిగా అడుగుపెట్టను, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అడుగు పెడతాను" అని ప్రతిజ్ఞ చేయడంతో ఎంత మొండి మనిషో తెలుసు. అనుకున్న పట్టును ఏ విధంగా సాధిస్తారో, ప్రజలు ఎంత బాసటగా నిలబడ్డారో మనకు అర్థం అయిపోయింది. ఇంతకుముందు

జనార్ధన్‌రెడ్డిగారు కాంగ్రెసు పార్టీకి 26 సీట్లకు కుదించి మళ్లీ ఈ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా వచ్చారని అన్నారు, బి.జె.పి. కూడా 3 సీట్లకు కుదించబడిన విషయం నేను ఒప్పుకుంటున్నాను. ఏది ఏమయినా ఎన్.టి. రామారావు తన సిద్ధాంత ప్రణాళికలు, విధానాలకంటే ప్రభంజనమే ముందు ఉన్నట్లు స్పష్టం అవుతోంది. తాను అధికారంలోనికి వచ్చిన తరువాత పేద ప్రజల గురించి ఖచ్చితంగా ఆలోచించారని చెప్పక తప్పదు. పేద ప్రజల గురించి ఆలోచించి రెండు రూపాయలకు కిలో బియ్యం, ఇతరత్రా సంక్షేమ కార్య క్రమాలు ఖచ్చితంగా అమలుచేశారు. తాను ప్రతిపాదించినవి అమలుచేయడంలో, పేద ప్రజల ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు అమలుచేయబడ్డాయి. అమలు పరచిన తరువాత ఎన్.టి.ఆర్‌కు బాసటగా వెనుకబడినవర్గాల వారు, తాడిత, పీడిత ప్రజానీకం అందరూ ఆంధ్రరాష్ట్రంలో తన వెన్నంటి ఉన్న సంగతి మీకందరికీ తెలుసు. ఎన్.టి. రామారావుగారు కేవలం ఆంధ్రరాష్ట్రంలోనే కాకుండా పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్ష పార్టీ హోదాను కూడా కలిగించిన సంగతి మరవలేనిది. నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఎన్.టి.ఆర్. రాష్ట్ర, దేశ రాజకీయాల్లో తనదంటూ ప్రత్యేకమైన స్థానాన్ని కల్పించుకోగలిగారు. ఈనాడు ఎన్.టి.ఆర్. మరణం దేశ రాజకీయాల్లో, రాష్ట్ర రాజకీయాల్లో దాని ప్రభావం, ఆయన లేని లోటు మనకు స్పష్టంగా కనిపిస్తున్నది.

9.50 ఉ. అధ్యక్షా, ఎన్.టి. రామారావుగారిలో కొన్ని ప్రత్యేకమైన సబ్జెక్ట్స్ వున్నాయి. ప్రతిసారి వారు బీద ప్రజలను దేవుళ్లు అనే మాట పదే, పదే అనడం, మధ్యపాన నిషేధం గురించి కానీ, తెలుగుగంగ గురించి కానీ, ముఖ్యంగా బచావత్ అవార్డ్ గురించి ఎన్నో సందర్భాలలో మాట్లాడడం, రెండు వేల సంవత్సరాలలో 300 టి.ఎం.సి.లకు పైగా మిగులు జలాలు వున్నట్లుగా వారు ఒక కమిటీ వేయించి ఆ కమిటీ ద్వారా రాష్ట్రంలో మిగులు జలాలు వున్నాయని ప్రజలను ఒప్పించడం, మెప్పించడం కోసం, కేంద్రాన్ను మెప్పించడం కోసం విశ్వప్రయత్నం చేసిన సందర్భాలు ఎన్నో వున్నాయి. Very interesting subject for N.T. Rama Rao. ఇవాళ ఈ ప్రతిపాదన మీదనే కేంద్రం వెంటనే ఈ పెండింగ్ ప్రాజెక్టులకు పర్మిషన్ ఇవ్వాలి. ఎన్.టి. రామారావుగారు తన ప్రభంజనాన్నే గాన ప్రజలు తనను నమ్ముతున్నారని, ఖచ్చితంగా తన వైపే వున్నారని నిరూపించుకోవడం కోసం ఆంధ్రరాష్ట్రంలో వున్న మూడు ప్రాంతాల నుంచి తెలంగాణా, రాయలసీమ, కోస్తా జిల్లాలనుంచి అభ్యర్థిగా ఎన్నికలలో నిలబడి బ్రహ్మాండంగా గెలిచి ఈ రాష్ట్ర సమగ్రతకు, సమైక్యతకు ఒక కేంద్ర బింధువు అని రుజువు చేసుకున్న ఏకైక వ్యక్తి ఎన్.టి. రామారావుగారు అని ఈ సభాముఖంగా మనవిచేస్తున్నాను. ఏది ఏమయినా ఎన్.టి. రామారావుగారు చనిపోయిన తరువాత ఎన్నో అవాంఛనీయ సంఘటనలు జరిగాయి. ఈ సమాజంలో కుటుంబం అనేది ప్రధానమైన అంశం. ఈ సమాజ సమైఖ్యత కోసం for integration of the society; ఈ కుటుంబం అనేది ఒక కేంద్ర బింధువు ఆ కుటుంబం సహజంగా బాధపడడం తప్పదు. సభ్యులందరు బాధపడడం తప్పదు. ఎన్.టి. రామారావుగారి కుటుంబం రాజకీయాలకు అతీతంగా వున్న కుటుంబం. వారిది చాలా పెద్ద కుటుంబం. గౌరవప్రదమైన కుటుంబం. ఆ కుటుంబంలో ఏది ఏమైనా ఆ బాధను అందరు పంచుకోక తప్పదు. ఎన్.టి. రామారావుగారు తెలుగు గురించి తెలుగుభాష

గురించి, తెలుగు తేజాన్ని గురించి దశదిశలా వ్యాప్తి చేయిస్తానని ఒక సందర్భంలో మాట్లాడడం జరిగింది. ఇంతకు ముందు భారతదేశంలో తెలుగువాడు ఎక్కడకు వెళ్ళినా కూడా మద్రాసీ అనే వాళ్ళు. ఆంధ్రావాడు అని గాకుండా మద్రాసీ అని పిలవబడేది. సైన్యంలో కానీ, ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లలో కానీ, ఐ.పి.ఎస్. ఆఫీసర్లలో కానీ ఎక్కడయినా తెలుగువాడు వుంటే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వాడు అని పిలిపించుకునే భాగ్యానికి నోచుకోలేదు. అందరు మద్రాసీలు, మద్రాసీలు అనేవారు. ఎన్.టి. రామారావుగారు వచ్చిన తరువాత పలుమార్లు ఈ తెలుగు మీద వారు స్ట్రెస్ చేసి చెప్పడం వలన, తెలుగుభాష అభివృద్ధి కోసం వాళ్ళు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ అనే గుర్తింపు, తెలుగు జాతి అనేది, తెలుగుతేజం అనేది, తెలుగు అనే భావం వచ్చిందనే విషయం తెలిసినదే. మరి మహానటుడిగా, వారి నటన గురించి, వారి గాంభీర్యాన్ని గురించి సభ్యులందరు చెప్పడం జరిగింది. ఎన్.టి. రామారావుగారికి హృదయపూర్వకమైన నివాళులు అర్పించినది మనమే. ఇది మన సొత్తు కాదు. కేవలం తెలుగుదేశంపార్టీ సొత్తో, లేక ఒక కుటుంబం సొత్తో, మన రాష్ట్ర శాసనసభలో వున్న అన్ని పార్టీల సొత్తో కాదు. ఎంతో మంది మహాపురుషులు చనిపోయినప్పటికి కూడా ఎన్.టి. రామారావుగారికి నివాళులు అర్పించిన పద్ధతిలో బాధ కొట్టొచ్చినట్లు కనిపించినది. ఈనాడు రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలలో వున్న ప్రజలు ఏ విధంగా బాధపడ్డారో ఆ అదృష్టానికి ఇంతకు ముందు చనిపోయిన మహాపురుషులు ఎవ్వరు కూడా నోచుకోలేదు. మరి ఇలాంటి వ్యక్తి చనిపోయినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు దహన కార్యక్రమాలు కానీ, మిగతా కార్యక్రమాలు కానీ చాలా చక్కగా నిర్వహించారు. దీనిని నేను తప్పుపట్టడం లేదు. ఇవాళ రాష్ట్ర శాసనసభలో నివాళులు అర్పిస్తున్న తరుణంలో ఈ విధంగా జరగడం మంచిది కాదు. "ఒక గ్రామంలో ఒక వ్యక్తి చనిపోతే గ్రామ ప్రజలందరు హృదయవిదారకంగా ఏడ్చారు. ఆ చనిపోయిన వ్యక్తి అందరి హృదయాంతరాళలో చోటు చేసుకున్న వ్యక్తి. అందరి మన్ననలు పొందిన వ్యక్తి. ఆ వ్యక్తి చనిపోయారు కాబట్టి ఆ గ్రామంలో వున్న పెద్దలు, పిన్నలు, పసిపాపలు అందరు బాధను భరించలేక ఏడ్చారు. కన్నీరు కార్చి, కార్చి కన్నీరు కరువైపోయింది. అయినప్పటికీ కూడా ప్రజలలో వున్న శారీరక బలహీనతల వల్ల కన్నీరు రాకపోయినా కానీ వాళ్ళ యొక్క తపన వారి హృదయాలను బద్దలు కొట్టే ప్రేమాభిమానంతో ఆ వ్యక్తి కోసం ఏడ్చారు. కన్నీరు కరువైపోయింది. అప్పుడు ప్రజలు ప్రక్కనే వున్న కృష్ణా నది దగ్గరకు వెళ్ళారు. వాళ్ళకు కృష్ణమ్మ తల్లి ప్రత్యక్షమయితే అమ్మా కృష్ణమ్మ తల్లీ మాకు కొన్ని నీళ్ళు కావాలన్నారు. నీరు ఎందుకు కావాలని కృష్ణమ్మ అడిగితే మా గ్రామంలో ఒక మహాపురుషుడు, ప్రియమైన వ్యక్తి చనిపోయారు. అతని కోసం ఏడ్వాలంటే మా శారీరక బలహీనతల వల్ల కన్నీరు రావడం లేదు. మరి కన్నీరు రావాలంటే కొంత నీరు అవసరం అని అంటే ఆ చనిపోయింది ఎవరయ్యా అని కృష్ణమ్మ అడిగితే ఫలానా వ్యక్తి చనిపోయారని గ్రామప్రజలు చెప్పడంతో ఆ ఫలానా వ్యక్తి కోసం నా హృదయం బద్దలు అయ్యే విధంగా నాకు తృప్తికరంగా నేను కూడా ఏడ్వాలి, నా కన్నీటి బాష్పాలు రాల్చాలి కాబట్టి ఈ నీరు నాకే సరిపోతుంది. మీకు ఒక్క చుక్క నీరు కూడా యివ్వనని చెప్పడం జరిగింది. అలాంటి మహా వ్యక్తి ఈనాడు

18 మార్చి, 1996· సంతాప ప్రతిపాదన : శాసనసభ్యులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్·టి· రామారావుగారి మృతిపట్ల సంతాపము·

ఎన్·టి· రామారావుగారిని మనవిచేస్తున్నాను· ఈ సందర్భంగా మా పార్టీ తరఫున హృదయ పూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తూ తమరికి ఒకటి మనవిచేస్తున్నాను· ఇందులో పార్టీలను నేను విమర్శించడం లేదు· మరి ఈనాటి ప్రొసీడింగ్స్‌లో శ్రద్ధాంజలి ఘటించడంలో ఏదయినా భంగం వాటిల్లే పదజాలం వుంటే వాటిని తమరు తొలగించవచ్చు; ముఖ్యమంత్రిగారు కూడా ప్రొరోగ్ అవడానికి నేను వ్యక్తిగతంగా ఇతర పార్టీ సభ్యులను ఏమీ అనడం లేదు· కానీ ముఖ్యమంత్రిగారు ఎన్·టి·ఆర్· జీవితంలో ఒక వ్యక్తి వచ్చిన తరువాత ఇవన్నీ జరిగాయని అనడం సహజంగా మంచిది కాదు· దానిని కూడా నేను వ్యతిరేకించడం లేదు· ముఖ్య మంత్రిగారు మరొక విధంగా అనుకోవద్దు· కానీ ఎన్·టి· రామారావుగారికి నచ్చిన వ్యక్తి గురించి మనం ఈనాడు మాట్లాడుకోవడం సమంజసం కాదు· ముఖ్యమంత్రిగారి బాధతో నేను ఏకీభవిస్తున్నాను· వారు అన్యథా భావించవద్దని మనవిచేస్తున్నారు· భారత ప్రజలు, ఇతర దేశాలలో వున్న ప్రజలు ఏ విధంగా నివాళులు అర్పించారో అదేవిధంగా రాష్ట్ర శాసన సభలో కూడా ఎలాంటి అవాంతరాలు లేకుండా సరిగ్గా పరిపూర్ణమైన, సంపూర్ణమైన శ్రద్ధాంజలి ఘటించే విధంగా స్పీకర్‌గారు చూడాలని మనవిచేస్తున్నాను· ఎన్·టి·ఆర్· గార్డెన్స్ కానీ, వీటి విషయంలో ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని ఏది చేసినా మా పార్టీ నుంచి సహకరిస్తాము· సినిమా నటుడిగా గిన్నీస్ బుక్కులో తన పేరు ఎక్కించుకొని చాలా దర్జాగా భారత రాజకీయ చరిత్రలో మిగిలిపోయిన వ్యక్తి గురించి భారత ప్రజలు మరచి పోని విధంగా, మరపురాని విధంగా ప్రయత్నం చేయాలని, దీని వలన నిజమైన నివాళి అర్పించిన వారం అవుతామని ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తూ, నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను·

10·00 ఉ· Mr. peaker:- Since there is Live-Telecast I cannot expunge the un-parliamentary words or proceedings. So, I request the Hon'ble Members to exercise self-restraint while delivering their speeches.

شری محمد امان اللہ خان (چندرائن گٹہ) :- جناب اسپیکر صاحب، آج چیف منسٹر صاحب نے تعزیتی قرارداد جو پیش کی ہے سابق چیف منسٹر مسٹر این ٹی راماراؤ صاحب کے انتقال پر، میں اسکی تائید کرتا ہوں۔ سابق چیف منسٹر مسٹر این ٹی راماراؤ جو تلگو دیشم پارٹی کے بانی تھے اور وہ نیشنل فرنٹ کے چیرمین بھی تھے۔ انھوں نے آندھراپردیش میں ایک تاریخ بنائے تھے۔ آندھراپردیش میں کوئی سیاسی پارٹی اسٹیبل نہیں تھی۔ آندھراپردیش میں کانگریس منفی ووٹ سے حکمرانی کرتے ہوئے آرہی تھی۔ عوام اس سے بیزار تھے۔ لیکن این ٹی راماراؤ صاحب نے آندھراپردیش کے عوام بالخصوص آندھراپردیش کی عزت کو انھوں نے بتلائے کہ دہلی کے تخت پر بیٹھ کر یہاں پر کئی چیف منسٹرس کو بدلتے رہے۔ یہاں کے عوام کی کوئی عزت نہیں کیگئی۔ ۱۹۸۳ء کے انتخابات میں این ٹی راماراؤ صاحب نے حصہ لیا اور ایک سیاسی پارٹی بھی بنائی جسکا نام تلگو دیشم پارٹی رکھا۔ چالیس سال جس شخص

''

نے اپنی زندگی سینما بنانے میں گذاری تھی وہ سیاست کے تعلق سے اے بی سی ڈی سے بھی واقف نہیں تھے ۔ ایسے شخص کو آندھرا پردیش
کی عوام نے ۱۹۸۳ء میں بھاری اکثریت سے انکو اقتدار دلایا ۔ نارتھ انڈین والے ہمیشہ ساوتھ انڈین والوں پر ڈامینیٹ
( dominate ) کرتے تھے ۔ وہ اس ذہن کو نکالدیا تھا ۔ این ٹی راما راؤ صاحب نہ صرف آندھرا پردیش کے چیف منسٹر بنے
بلکہ ہندوستان کے سارے غیر کانگریس سیاسی پارٹیوں کو ایک جگہ جمع کیا تھا اور اس کا نام نیشنل فرنٹ رکھا اور وہ اسکے چیرمن
بنے ۔ انھوں نے یہ ثابت کردیا کہ نارتھ انڈین خاص کر آندھرا پردیش کے عوام سارے ہندوستان پر حکومت کرنا جانتے ہیں نیشنل
فرنٹ کے چیرمین کی حیثیت سے لفٹ پارٹیوں کو ایک جگہ جمع کیا تھا ۔ اسمیں جنتا دل کمیونسٹ پارٹیوں اور دیگر پارٹیوں کو
ملاکر ایک نیشنل فرنٹ بنائے تھے ۔ این ٹی راما راؤ مہاراج چیف منسٹر کی حیثیت سے انھوں نے مسلمانوں کے تعلق سے کچھ اچھے کارنامے
کئے تھے ۔ آندھرا پردیش کے اندر فسادات کا لامتناہی سلسلہ چلتا تھا اس پر بہت کچھ کنٹرول ہوا تھا مسلمانوں کے تحفظ کیلئے وہ سختی
سے کام لیتے تھے ۔ کمیونل فسادات میں وہ کسی کو بھی اسپیر ( spare ) نہیں کرتے تھے ۔ اگر کبھی ہندوستان میں اور بالخصوص آندھرا پردیش میں
فسادات ہوتے تو انھوں نے کہا کرتے تھے کہ یہ بہت بری بات ہے ۔ وزیر اعظم پی وی نرسمہا راؤ صاحب جب آندھرا پردیش سے الکشن
لڑ رہے تھے وہ آندھرا پردیش کے باشندے کی حیثیت سے وہ تلگو بولنے والے کی حیثیت سے تب این ٹی راما راؤ صاحب نے انکی مدد کرنیکے
لئے عوام سے کہا تھا ۔ وہ غیر مشروط طور پر ان کو ووٹ دینے کیلئے عوام سے اپیل بھی کئے تھے ۔ عوام نے ان کے اس فیصلہ کو عزت کی
نگاہ سے دیکھتے ہوئے پی وی نرسمہا راؤ صاحب کو منتخب کئے تھے ۔ لیکن بابری مسجد کی شہید کے بعد این ٹی راما راؤ نے پرانے شہر کے ایک
جلسہ میں کہا تھا کہ اس سانحہ سے ہمارا سر شرم سے جھک گیا ہے ۔ آندھرا پردیش کے تلگو بولنے والے وزیر اعظم ہونیکے باوجود بابری مسجد کی شہید
ہونیکی وجہ سے ہمارے سر شرم سے جھک گئے ہیں ۔ وہ آندھرا پردیش کی طرف سے معافی چاہتے تھے کیونکہ ہم لوگوں نے الکشن میں انکی
مدد کئے تھے اسکی وجہ سے میں معافی چاہتا ہوں ۔ ایسا کوئی سیاسی لیڈر نہیں تھا ۔ میں این ٹی راما راؤ کی عزت کرتا ہوں ۔ ان نے مسلمانوں
کے ساتھ انصاف کرنیکی کوشش کرتے رہے ۔ وہ کہاں تک کامیاب ہوئے بیوروکریسی ان کا کتنا ساتھ دیا یہ الگ بات ہے ۔ این ٹی
راما راؤ نے ہندوستان میں بالخصوص آندھرا پردیش میں مائنارٹیز کی ترقی کیلئے کوشش کرتے رہے ۔ آخری عمر میں ان کے خاندانی
تنازعہ جھگڑے میں جانا نہیں چاہتا ہوں ۔ تعزیتی قرارداد جو پیش کیگئی ہے اسمیں ان کے افراد خاندان کے غم میں اور سارے آندھرا
پردیش کے عوام کے غم میں ہماری پارٹی ایم بی ٹی بھی برابر کی شریک ہے ۔ میں اس ایوان سے درخواست کرتا ہوں کہ بغیر کسی تنازعہ کے
اس تعزیتی قرارداد کو پاس کریں ۔ ایسی عظیم شخصیت کو عزت دینا چاہیئے ۔

Sri Asaduddin Owaisi (Charminar):- Mr. Speaker Sir, on the demise of Sri N.T. Rama Rao, the State and the Nation have lost a great political and social leader. He was committed for the upliftment of the poor people. He was very

much sensitive to the agony of the down trodden people and this has reflected in his commitment to total prohibition in the State, Rs. 2.00 a kg. rice scheme and subsidised power - supply to the farming section. The greatest tribute one can pay to him is by following and implementing his ideals. Politically the Congress which was ruling in Andhra Pradesh uninterruptedly for several years was for the first time defeated by him in 1983 elections.

Sir, Mr. Rama Rao was the first Chief Minister to establish an Urdu Residential School in the State of Andhra Pradesh. He was very much committed for the development of minorities in the State. One such incident which I could relate is that when Mugalpura fire accident occurred wherein a youngster died, I went and met the late Chief Minister and he condamned the acts of the police, expressed his deep sorrow and sympathy and assured that whatever demands that were put forth would be supported by him. He was responsible for bringing all non-Congress parties to one plat-form and forming a National Front. He proved that the other parties also could provide stable and clean Governments. His death was very untimely. It is a great loss to the secular and democratic forces which are determined to defeat the Congress and to frustrate the designs of B.J.P. I extend my deep sorrow and sympathy to the members of the bereaved family. I also express my thanks for giving me this opportunity.

10.10 ఉ శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):- అధ్యక్షా, గౌరవ మాజీ ముఖ్యమంత్రిగారు గౌరవనీయులు, కీర్తిశేషులు నందమూరి తారక రామారావుగారి మృతిపట్ల సంతాప తీర్మానాన్ని మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టడం జరిగింది. ఆ తీర్మానాన్ని డి.పి.ఎఫ్. తరఫున హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

అధ్యక్షా, ఎన్.టి రామారావుగారి మరణం ఈ రాష్ట్రానికి తీరనిలోటు కృషితో నాస్తి దుర్భిక్షం అనే సూత్రాన్ని ఆయన నమ్ముతూ, ఎప్పుడయితే కష్టపడతామో అప్పుడు సాధించలేనిది ఏమీ లేదని అంటూ ఉండేవారు. దానిని వారు తన వ్యక్తిగత జీవితంలోనూ, సినీ ఫీల్డులోనూ, రాజకీయ జీవితంలోనూ ఆచరించిన విషయం మనమందరం చూసినదే.

వారు ప్రతి విషయంలోనూ ఒక పట్టుదలతోనూ, డిసిప్లిన్‌గానూ వ్యవహరించి, సాధించే వారు. 1983 నుండి 1989 వరకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా, 1989 నుండి 1994 వరకు అపోజిషన్ పార్టీ లీడర్‌గా ఆయన ఉన్నప్పుడు, వారితో మేము సత్సంబంధాలు కలిగి ఉండటం జరిగింది. మొన్న ఆగష్టు నెలలో ఈ గవర్నమెంట్ మీద విశ్వాసతీర్మానం ప్రవేశపెట్టిన రోజున మా ప్రక్కనే ఆయనకు సీటు కేటాయించడం జరిగింది. అప్పుడు కూడ వారితో మాట్లాడే అవకాశం నాకు కల్గింది. వారి గురించి ఎంత చెప్పుకొన్నా కూడా తక్కువే. మనం ఒకటి జ్ఞాపకం ఉంచుకోవాలి. వారి ఆలోచన విధానం, క్రమశిక్షణ కష్టపడే విధానం ఆంధ్రప్రదేశ్‌లో మనమందరం కూడ ఉపయోగించుకొంటే సాధించలేనిది ఏమీ లేదు. రాష్ట్రాభివృద్ధికి వారు రూపొందించిన పథకాలకు, ఆశయాలకు మనం కట్టుబడి ఉండాలి. ఆయన గురించి ఎంతో చెప్పాలనుకొన్నాను. కాని యాక్సిడెంట్‌లో నా కాలికి దెబ్బ తగలడం వల్ల నేను ఎక్కువసేపు మాట్లాడలేకపోతున్నాను. నేను ఇక్కడకు రాలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ, వారి మృతికి సంతాప సభ జరుగుతున్నందున వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలియచేయడం కొరకు వచ్చాను. కీర్తిశేషులు రామారావుగారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

Sri P. Ashoka Gajapathi Raju:- Speaker Sir, there were a very few personalities amongst us, you can even recall, and in the history of Andhra Pradesh like Late Sri N.T. Rama Rao garu who have made a distinct mark in the fields of cinema and politics. Coming to the political line, politics in our country is never going to be the same. He was in a large measure responsible for creating an awareness in the minds of people of Andhra Pradesh as he felt that creation of awareness was the best thing to change the people.

When Sri N.T. Rama Rao started a new political party i.e. Telugu Desham Party, about 14 years back I was the Member of this august House. He often used to talk about self-respect and self-pride for all. He also said that politics in not a hereditary right. I was one among the millions of people who have followed him and I also had an opportunity of trying to translate his thoughts and ideas into reality. He believed that inspiration could be drawn from anyone in the society. Every citizen could inspire from the 33 statues which he had erected on the Tank-Bund in

Hyderabad as they varied in their work from feudal laws to the revolutionary thoughts and from democratic practitioners to educational reformers and people who contributed to the development of the nation and in many other walks of fields. Inspiration could be drawn from anybody irrespective of race, religion, caste, creed or language. When the Charminar was built in Hyderabad, it was with a view that the future generations could draw inspiration from the thoughts of the great people who have passed into history. So, to-day, Late Sri N.T. Rama Rao garu also passed into history and as the Government, we thought that his life should encourage and inspire the future generations to take-up the cause of the upliftment of the poor and downtrodden and to develop the art, culture etc.

His efforts towards education were a very big stride as he was responsible for setting-up of residential schools in the State, because his main concern was that unless the people of weaker sections, scheduled castes, scheduled tribes, backward classes and economically weaker sections were provided educational facilities, their lives could never be improved, inspite of reservations earmarked to them. Hence, a special thrust was given to education. He was responsible for setting-up of 100 Residential Schools in the State of Andhra Pradesh. The Government of India also followed his foot-steps and started Navodaya/Residential Schools in a big way all over the country which is a tribute to him and his sagacity and farsightedness.

Sir, all of you know, how he had striven for the development of irrigation and other pending projects in the State in the interest of farmers. We are planning to eract a statue of Late Sri N.T. Rama Rao and work was also going-on in the N.T.R. Gardens in Hyderabad. We have not encroached upon the land of anybody for this purpose. We hope that his garden

will flourish not only as a garden but may also a source of inspiration to the people to get inspired by the ideals of this great personality. He was very emotional in his life and his life includes many plus and minus points and doings and undoings. We hope that the generations yet to come might draw inspiration from him.

I am grateful to the Hon'ble Speaker for allowing me to say a few words and also thank the Hon'ble Chief Minister for the resolution that he has proposed which I support.

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, ఈ రోజు మమ్మల్ని రాజకీయాల్లోకి దించి, ఈ యొక్క ఆంధ్రదేశంలో బడుగువర్గాలకు ఒక ఆశాజ్యోతిగా ఉండి, గాంధీజీ కలలు కన్న రామరాజ్యం కోసం కృషి చేసిన ఒక మహానుబావుణ్ణి కోల్పోవడం చాలా బాధాకరమైన విషయం· ఈ రోజు నాలాగ కొంత మంది మిత్రులను నాలుగు పర్యాయాలు శాసనసభ్యులుగా చేసిన దేవుడిలాంటి ఒక వ్యక్తిని కోల్పోవడం, అటు వంటి వ్యక్తి మరణానికి జరుగుతున్న సంతాప సభలో పాల్గొనడం పట్ల నేను చాలా బాద పడుతున్నాను· దానిని నేను ఒక దురదృష్టంగా భావిస్తున్నాను· దేవుడిలాంటి వ్యక్తిని ఆంధ్రప్రదేశ్ కోల్పోవడం జరిగింది· మీకు తెలుసు- ఆయన ఒక మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చి, కష్టపడి పైకి వచ్చిన ఒక "సెల్ఫ్-మేడ్" మనిషి అని· ఆయన సినీజీవితంలో కృష్ణుడు, రాముడు, వెంకటేశ్వరస్వామిలాంటి వైవిధ్యమైన క్యారక్టర్సను పోషించి, ప్రజల చేత అభిమానింపబడి, పూజింపబడిన వ్యక్తి ఆయన· ఈ రోజున మనమెవరం కృష్ణుడిని, రాముడిని చూడలేదు· వాడు ఎలా ఉంటారో కూడా తెలియదు· అయినప్పటికీ రామారావుగారు వేసిన కృష్ణుడు, రాముడు పాత్రల్లోని ఫోటోలనే మనం పెట్టుకొని పూజ చేసుకొంటున్నాం· దేవుడి పాత్రలే కాకుండా, ఒక రిక్షావాడిగా పాత్రవేసినా, ఒక జమీందారుగా వేసినా, ఒక కూలీగా పాత్ర వేసినా, ఆయా పాత్రల్లో ఆయన జీవించి, ప్రజల మన్ననలు పొందడం జరిగింది· మీ అందరికీ తెలుసు – ఆయన దాదాపు 300 సినిమాల్లో నటించి, నటసార్వభౌముడనే పేరుగాంచి, భారతదేశ సినీ చరిత్రలోనే ఒక గొప్ప వ్యక్తిగా ఆయన పేరుగాంచడం జరిగింది· "పద్మశ్రీ" అవార్డును కూడ వారు పొందడం జరిగింది· ఆయన సినీ రంగంలో ఉన్నప్పటికీ కూడ ప్రజాసేవ చేస్తూ, "నేషనల్ డిఫెన్స్ ఫండ్" పేరిట నిధులు సేకరించడం, రాయలసీమలో కరువు వచ్చినప్పుడు డ్రౌట్ రిలీఫ్ కోసం, తన తోటి నటులను వెంటపెట్టుకొని, రాష్ట్రమంతటా తిరిగి, డబ్బులు వసూలు చేసి, ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది· అటువంటి మహానుభావుణ్ణి మనం కోల్పోవడం జరిగింది· మన అందరికీ తెలుసు – ఆయన 1922వ సం·లో జన్మించి, తన 73వ ఏట చనిపోవడం జరిగింది·

1982, మార్చి, 19వ తేదీన ఆయన తెలుగుదేశం పార్టీని స్థాపించారు· ఆ రోజున మేమందరం రాజకీయాల్లో లేనప్పటికీ, ఎన్·టి·ఆర్·లాంటి మంచి వ్యక్తి సినీ జీవితాన్ని

వదలి, రాజకీయాల్లోకి వస్తున్నారంటే, ఆంధ్రదేశానికి మంచి జరుగుతుందనే ఉద్దేశ్యంతో, మొట్టమొదటిసారిగా ఆయన్ని ఇక్కడ అసెంబ్లీలో మార్చి, 29వ తేదీన చూడటం జరిగింది ఆ రోజున మేము లీడర్స్‌గా ఇక్కడకు రాలేదు. స్పెక్టేటర్స్‌గా వచ్చాం. ఆ రోజున మేము లెక్చరర్స్‌గా ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ, ఆయన రాజకీయాల్లోకి రావడం పట్ల సపోర్ట్ చెయడం జరిగింది. మార్చి 29న ఆయన పార్టీ పెట్టడం, అదే విధంగా ఏప్రిల్ 4న ఆయన
10-20 ఉ. స్వహస్తాలతో పసుపురంగు జెండా ఆవిష్కరించి, పేదలకు గుడిసె, కార్మికుల కోసం చక్రం, రైతుల కోసం నాగలి గుర్తులుగా ప్రవేశపెట్టారు. మీకు తెలుసు. పార్టీ పెట్టి, చైతన్యరథాన్ని ఏర్పాటు చేసి, ప్రపంచంలో ఏ రాజకీయనాయకుడూ కూడా తిరగనన్ని కిలోమీటర్ల దూరం తిరిగి ప్రచారం చేసి, గిన్నిస్ బుక్‌లోకి ఎక్కి 200 సీట్లకు పైగా గెలుచుకున్నారు అప్పటి పరిస్థితుల్లో బలంగా వున్న కాంగ్రెసు పార్టీని ఓడించారు తర్వాత, 1984లో సంక్షోభంలో నాదెండ్ల బాస్కరరావు వెన్నుపోటు పొడిచినప్పుడు, అప్పటి గవర్నరు రాంలాల్ ఆయనకు సహకరించడం, తర్వాత ఒక నెలరోజులలోనే తిరిగి ఆయన ముఖ్యమంత్రి అయ్యేలా ప్రజలు విజయం సాధించారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యారు 1984లో లోకసభ ఎన్నికలలో, చనిపోయిన ఇందిరాగాంధీకి సానుభూతి వుండి కనీవినీ ఎరుగని రీతిలో కాంగ్రెసు 420 సీట్లను గెలుచుకుంది. కాని ఆంధ్రప్రదేశ్‌లో 30 సీట్లను తెలుగుదేశం పార్టీ గెలుచుకుని, పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా 1984 నుంచి 1989 వరకూ వుండి, జాతీయస్థాయిలో ఒక ప్రాంతీయపార్టీ ప్రధానప్రతిపక్ష హోదాను పొందిన ఘనత ఎన్.టి రామారావుగారివల్లనే జరిగింది. 1983 నుంచి 1989 వరకూ ఆయన ముఖ్య మంత్రిగా వుండి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, తెచ్చిన విప్లవాత్మకమైన మార్పులు యింతవరకూ ఏ ముఖ్యమంత్రీ చేయలేదు. అంతేకాకుండా యిప్పటివరకూ ఏ ముఖ్యమంత్రీ లేనంత కాలం పదవిలో వుండి చరిత్ర సృష్టించిన ఘనత ఎన్.టి.ఆర్ కు దక్కుతుంది. బ్రహ్మానందరెడ్డిగారు 7 సంవత్సరాల 2 నెలలు వుంటే ఆయన కన్నా ఒక నెల రోజులు ఎక్కువ వుండి చరిత్ర సృష్టించారు. ఆయనకు కొందరు రాజకీయం తెలియదని, సిద్ధాంతాలు లేవని అన్నారు. కాని సిద్ధాంతాలున్న పార్టీల కన్నా ఎక్కువగా పేదలకు, బడుగువర్గాలకు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు ఆయన చేసిన, చేపట్టిన సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ఈ భారతదేశ చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రీ చేయలేదని మీకు తెలియజేస్తున్నాను. కిలో రెండు రూపాయల బియ్యం పథకం ప్రవేశపెట్టారు. తమిళనాడులో అన్నాదురై ఒక రూపాయకు ఒక పూడి అనే పథకాన్ని ప్రవేశపెట్టి ఒక నెల రోజులు మాత్రం యిచ్చి విత్‌డ్రా చేసుకున్నారు. కాని ఎన్.టి. రామారావుగారు కోటి కుటుంబాలకు ఈ బియ్యం పథకం ఆయన బ్రతికున్నంతవరకూ యిచ్చారు. తర్వాత వచ్చిన కాంగ్రెసు వారు 25 కిలోల నుంచి 20 కిలోలు చేశారు. మరల తాను ముఖ్యమంత్రి అయినాక ఈ పథకాన్ని తిరిగి ప్రారంభించి విజయవంతంగా అమలుచేశారు. రైతులకు రూ. 50కి విద్యుచ్ఛక్తి యిచ్చారు. జనాభాలో సగం వరకూ వున్న మహిళలకు 1985లో మగవారితో సమానంగా ఆస్తి హక్కు కల్పించి భారతదేశ చరిత్రలో మొట్టమొదటి వారైనారు. మహిళ అయిన ఇందిరాగాంధీ కూడా మహిళల కోసం సహాయం చేయలేదు. అంతేకాకుండా 1987లో మండల, జిల్లాపరిషత్తు, మునిసిపల్ ఎన్నికలలో మహిళలకు

రిజర్వేషను ఏర్పాటు చేశారు. బలహీనవర్గాలకు రాజకీయ రిజర్వేషన్ను పెట్టిన మొట్ట మొదటి నాయకుడు ఎన్.టి. రామారావుగారు. డబ్బు ఉన్నవాళ్ళు రెసిడెన్షియల్ స్కూళ్ళు జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, పాలిటెక్నిక్కులు, ఐ.టి.ఐ.లు పెట్టుకుంటారు. కాని ఎన్.టి. రామారావుగారు పేదవాళ్ల కోసం, ఎస్సి. ఎస్టి, మైనారిటీల కోసం, బిసిల కోసం, మహిళల కోసం వీటిని నెలకొల్పడం ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే జరిగింది. 1104 మండలాలను ఏర్పాటు చేశారు. ప్రజలవద్దకు పాలన తెచ్చారు. పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేశారు. తాను ముఖ్యమంత్రిగా వుండగా 1987లోను, 1994లోనూ గ్రామ సర్పంచులు, మునిసిపల్ చెయిర్‌మన్‌ల ఎన్నికలు పెట్టారు. మైనారిటీల కోసం ఎన్నో పథకాలు చేపట్టి హైదారాబాదులో మత కల్లోలాలు లేకుండా చేసి, ముస్లిం సోదరుల మనస్సులో ఎన్.టి. రామారావుగారు నిలచిపోయారు. బాబ్రీమసీదు విషయంలో దానిని కూల్చవద్దని అద్వానీగారికి చెప్పడం జరిగింది. నేషనల్ ఫ్రంటు ఛైర్‌మన్‌గా వున్నప్పుడు, వి.పి. సింగ్ ప్రధానమంత్రిగా వున్నప్పుడు బాబ్రీమసీదును కూల్చకుండా చూసిన ఘనత వారిది. ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టమని వి.పి.సింగ్‌గారితో చెప్పి, దానిని అమలు చేయకపోతే ఫ్రంటు ఛైర్‌మన్‌గా రాజీనామా చేస్తామని చెప్పి రూ. 10 వేల లోపు రుణాలను మాఫీ చేయించారు ఎన్.టి. రామారావుగారు. కాంగ్రెసు పార్టీ వారు అకారణంగా ప్రతిపక్ష నాయకుడిగా వున్న ఆయనను సస్పెండు చేస్తే, ప్రతిజ్ఞ పట్టి తిరిగి ముఖ్యమంత్రి అయినాకనే అసెంబ్లీలో అడుగు పెట్టారు. కిలో రెండు రూపాయల బియ్యం పథకం, సంపూర్ణ మద్యపాన నిషేధం, రూ. 50కి విద్యుచ్ఛక్తి, వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ఆయన ప్రవేశపెట్టిన సంగతి మనకందరకూ తెలుసు. ప్రజల యొక్క హృదయాలలో వారి పేరు ఎన్నటికీ నిలిచిపోతుంది. ఎమ్.జి.ఆర్. చనిపోతే ఏడుగురు అభిమానులు ఆత్మహత్య చేసుకున్నారు. కాని ఎన్.టి. రామారావుగారు చనిపోతే కర్నాటక, తమిళనాడులతో సహా మన రాష్ట్రంలో కూడా 20 మంది వరకూ చనిపోయారు. ఎండ్రిన్ త్రాగి ఒకరు, గుండెపోటుతో మరొకరు ఈ విధంగా చనిపోయారు. ప్రతి ఊరిలోను వాడవాడలా అన్నదానాలు చేశారు. భారతదేశంలో ఏ నాయకుడు చనిపోయినా ఈ విధంగా జరగలేదు. తెలుగుదేశానికీ, తెలుగుభాషకు గొప్పదనాన్ని తెచ్చినవాడు ఎన్.టి. రామారావుగారు.

ఇక కొన్ని వాస్తవాలు చెప్పాలి. ఆయన ముఖ్యమంత్రిగా వున్నపుడు కొందరు కుట్రదారులు, వెన్నుపోటుదారులూ పదవీ కాంక్షతో ఆయన్ను తొలగించినప్పుడు, ఆయన మెడిసిటీ ఆసుపత్రిలో తీవ్ర అనారోగ్యంతో వున్నప్పుడు కొందరు మంత్రులు, ముఖ్య మంత్రి ప్రమాణస్వీకారాలు చేశారు. ఇదే అసెంబ్లీలో తనకు మాట్లాడటానికి అవకాశం యివ్వమని, తాను 73 ఏళ్ళు వచ్చిన వాడినని, తన ఆరోగ్యం బాగులేదని మొత్తుకున్నా కూడా అవకాశం యివ్వలేదు. అందుకు ఆయన బాధపడ్డారు.

(అంతరాయం)

Mr. Speaker:- Don't make any provocative statements. Plese confine to the subject.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- నన్ను వెన్నుపోటు పొడిచారని, నా పదవిని కొట్టేశారని, తను 'బి' ఫారం యిస్తే తీసుకున్నవాళ్లేనని ఆయన చెప్పారు. ఆయనకు ఆత్మశాంతి కలగాలంటే ...

Mr. Speaker:- This is condolence Motion. Please show restraint and confine to the subject only.

10.30 ఉ. శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- ఇదే అసెంబ్లీలో ఇప్పుడు ఆయనను పొగిడిన వాళ్లు, మహా నాయకుడు అని అంటున్న వారు ఆనాడు one person said it is 'hoppings of a mad dog' It is in the record. You can see. అని ధైర్యంగా చెబుతున్నాను. మీరు రికార్డుకు వెళ్లండి. ఇది వాస్తవం కాదా? వాస్తవంగా ఆయన చనిపోవడానికి కారణం ఎవరు? వైస్రాయ్ హోటల్‌కు వెళితే ....

(అంతరాయం)

వైస్రాయ్ హోటల్‌కు ఆయన వస్తే నానావిధాలుగా ఆయనను అవమానపరచింది ఎవరు? నేను మానసికంగా ఆ రోజే చనిపోయాను, నా బంధువులు నాపై ఆ రోజు చెప్పులు వేశారు. ఆ రోజే నేను మానసికంగా చనిపోయానని ఆయన అన్నారు. కాబట్టి ఈ రోజు దానిని ఒకసారి గుర్తు చేసుకోవలసిందిగా ఈ సభాముఖంగా కోరుతున్నాను.

(అంతరాయం)

Mr. Speaker:- I am requesting you and all Members to maintain silence. This is a condolence motion. Let us go through it peacefully. Let us pass the resolution peacefully. I request all the Members to have restraint on this condolence motion.

(Interruptions)

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- నేను వాస్తవాలు చెబుతున్నాను. రామారావుగారికి తిండి లేకుండా పోతే, ఆయనకు ఆరోగ్యం లేకుండా పోతే ఆయనను లక్ష్మీపార్వతి పెండ్లి చేసుకుంది. ఆమె కాబట్టి చూసుకోగలిగింది. ఆనాడు జి.టి.వి.కి ధర్మపీఠం పేరుతో ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ ప్రపంచంలో అందరికన్నా నా భార్య దేవతలాంటిదని చెప్పారు.

(అంతరాయం)

అదేవిధంగా అధ్యక్షా, రామారావుగారు బ్రతికి వున్నప్పుడే 'మాత దశమగ్రహం' అని కూడా ఆ టి.వి. ఇంటర్వ్యూలో చెప్పారు. బ్రతికివుంటే ప్రైంమినిస్టర్ అయ్యేవ్యక్తిని వెన్నుపోటు పొడిచి శాసనసభ్యులుగా ఆయన బొమ్మపెట్టుకొని వచ్చినవాళ్ళు పదవీకాంక్షతో ఆయన మరణానికి కారణం అయ్యారు. ఈ రోజున ప్రజలు ఇచ్చిన 72 లక్షల రూపాయలు కూడా డ్రా చేసుకోవద్దు అంటున్నారు అంటే ప్రపంచంలో ఇంతకంటే దురదృష్టం ఇంకొకటి వుండదు. ఈ నాయకులు ఎవరయితే చెబుతున్నారో వారు ....

(అంతరాయం)

ఈ రోజు హవాలా కేసులో అందరూ ఉన్నారు. రామారావుగారు మాత్రం లేరు. ఆ రోజు షాజహాన్‌ను చెరసాలలో పెట్టి కొడుకులు అధికారంలోకి వచ్చారు. ఈ రోజు అల్లుళ్ళు బంధువులు, రామారావుగారి జీవితం రాజకీయంగా చేశారు. వీటితో ఆయనకు గుండెపోటు వచ్చి చనిపోవడం జరిగింది. రామారావుగారు అమరజీవి, వారు చనిపోలేదు. ఆయన పేరు ప్రతిష్టలు యుగయుగాలు వుంటాయి. అటువంటి వ్యక్తి ఇక పుట్టరు అని మనవి చేస్తున్నాను. వారి పేరు ప్రతిష్టలు భారతదేశ చరిత్రలోనే కాక ప్రపంచ చరిత్రలోనే వుండి పోతాయి. వారు చనిపోయిన తరువాత దేశదేశాలు రామారావుగారి గురించి పతాక శీర్షికలో రాశారు. ఒకప్పుడు భారత ప్రధాని చనిపోయినా కూడా ఈ విధంగా రాయలేదు. లండన్‌గానీ అమెరికా గానీ పతాకశీర్షికలో వారి జీవిత సంఘటనల గురించి రాయడం జరిగింది. వీటిన్నింటినీ గమనించిన ప్రజలు లోక్‌సభ ఎన్నికలలో తప్పకుండా తీర్పు ఇస్తారు

రామారావుగారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, వారి కుటుంబసభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం కలిగించిన మీకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను.

Mr. Speaker:- You should understand the difference between condolence motion and other activities of the House. I request the Members to observe self-restraint and confine to the condolence motion only.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, 1982లో తెలుగుదేశం పార్టీ స్థాపించి ఆ రోజులలో 9 నెలల్లోనే ఈ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నెలకొల్పడమే కాకుండా ఎంతో మంది యువరక్తాన్ని రాజకీయాలలోకి తెచ్చి ఇక్కడ వున్న మమ్మలను అందరినీ ఈ స్థాయికి తెచ్చిన పెద్దలు రామారావుగారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. వారు చలనచిత్ర రంగానికి ఎంతో సేవ చేయడమే కాకుండా ఎన్నో మంచి పాత్రలను పోషించి రాముడు, శ్రీకృష్ణుడు, వెంకటేశ్వరస్వామిగా, రిక్షావాడు మొదలుకొని, జమీందారు వరకూ ఎన్నో

పాత్రలను నిర్వహించి సమాజంలో ఉండే సమస్యలు, ఇబ్బందులను వారి పాత్రల ద్వారా ప్రజలకు అందించిన సంగతి మీ అందరికీ తెలుసు. పార్టీ స్థాపించి రాష్ట్రానికి సేవ చేయడమే కాకుండా సమాజంలో అట్టడుగున వున్న బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం, పేద రైతాంగం సంక్షేమం కోసం 83 నుండి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టి విప్లవాత్మకమయిన మార్పులు తెచ్చిన ఘనత రామారావుగారికే దక్కు తుందని మనవిచేస్తున్నాను. 83 నుండి 84 వరకు పాలన సాగిన తరువాత 84లో నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటు పొడిచిన తరువాత తిరిగి ప్రజల మద్దతుతో ముఖ్యమంత్రి అయిన తరువాత తిరిగి 85లో జరిగిన్న ఎన్నికలలో శాసనసభకు గానీ, పార్లమెంటుకు గానీ అత్యధిక మెజారిటీ తెచ్చిన ఘనత కూడా వారికే దక్కుతుంది. పార్లమెంటులో చూస్తే ఇందిరాగాంధీ చనిపోయిన తరువాత దేశవ్యాప్తంగా ఇందిరాగాంధీకి అనుకూలంగా పరిస్థితి వున్నా ఆంధ్రలో మెజారిటీ సంఖ్యలో పార్లమెంటు సభ్యులను గెలిపించి ప్రతిపక్షంగా నిలబడిన ఘనత కూడా వారికే దక్కుతుంది. మొదటి నుండీ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశంలో వున్న అన్ని కాంగ్రెసేతర పార్టీలను ఒక త్రాటిమీదకు తెచ్చి, పోరాటాలు చేయడమే కాకుండా, నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన ఘనత కూడా రామారావుగారికే దక్కుతుంది. మొదటి నుండీ ఒకే అభిప్రాయం, ఒకే ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతాలలో ఉండే సామాన్య ప్రజానీకం కోసం స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా కూడా దారిద్ర్యరేఖకు దిగువన వున్న కుటుంబాల కనీస అవసరాలకు, కూడు, గుడ్డ, వసతి, మంచినీరు అందించాలనే ఉద్దేశ్యంతో, గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఆలోచనతో, రోడ్లు, రవాణా, రెవిన్యూ సౌకర్యాలు, పాఠశాల భవనాలు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనే ఆలోచనతో అనేక కార్యక్రమాలు చేపట్టి భారతదేశం మొత్తం మీద సంక్షేమ కార్య క్రమాలలో ఆంధ్రరాష్ట్రంలోని రామారావుగారి ప్రభుత్వమే మొదటిస్థానంలో నిలబడిందని మనవిచేస్తున్నాను. ఒక కోటి కుటుంబాలకు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం, ఇది కాక స్వాతంత్ర్యం వచ్చి 35 సంవత్సరాలు గడిచినా కేవలం 40 వేల గుడిసెలు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించగా, 80 నుండి 99 వరకూ రాష్ట్రంలో 10 లక్షల 50 వేల ఇండ్లు కట్టించిన ఘనత రామారావుగారికే దక్కుతుంది ఇది కాక ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పేదలకు ధోవతులు, చీరలు, పేద రైతాంగాన్ని ఆదుకోడానికి కరంటు పథకం ఏర్పాటుచేసి కాంగ్రెస్ ప్రభుత్వం వారు 35 సంవత్సరాలకు 5 లక్షల కనెక్షన్లు ఇవ్వగా, ఆరున్నర సంవత్సరాల కాలంలోనే 5 లక్షల కనెక్షన్లు రామారావుగారు ఏర్పాటు చేయడం
10.40 ఉ. జరిగింది. ఒకసారి. రూ. 96 కోట్లు వడ్డీ మాఫీ చేసిన విధానం, అటు తరువాత ఐదున్నర శాతం వడ్డీ రాయితీ ఇచ్చిన ఘనత శ్రీ ఎన్.టి. రామారావుగారికే దక్కింది. పేద రైతాంగం కోసం, అట్టడుగున ఉన్న బలహీన, బడుగువర్గాల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేయడం కోసం కృషి చేయడం, కేంద్రీకృతమైన అధికారాలను వికేంద్రీకరించి ప్రభుత్వం వద్దకు ప్రజలు వచ్చే పద్ధతి కాకుండా ప్రజల వద్దకే ప్రభుత్వం వెళ్లే విధంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాలనే ఆలోచనతో మాండలిక వ్యవస్థను ప్రవేశపెట్టడం వంటి ఉత్తమ కార్యక్రమాలను అందించిన ఘనత శ్రీ ఎన్.టి. రామారావుగారికే

దక్కుతుంది. మహిళలకు, బి.సి.లకు ఈ దేశంలోనే మొట్టమొదటిసారిగా ఎన్.టి.ఆర్ రిజర్వేషన్ కల్పించారు. మహిళలకు ఆస్థిలో సమాన హక్కు, రాజకీయాలలో రిజర్వేషన్లు, మహిళలకు ప్రత్యేకంగా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఎన్.టి.రామారావుగారికే దక్కింది.

ఆనాడు, తెలుగుదేశం ప్రభుత్వం రాకముందు, ఢిల్లీలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలను గుర్తించని రోజులలో, కేవలం 'మద్రాసీ'లుగా వ్యవహరించే రోజులలో ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తరువాతనే ఆంధ్ర ప్రజలకు గుర్తింపు వచ్చిన సంగతి మనకందరకీ తెలుసు. వారు ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని పెంచడం కోసం ఎంతో కృషి చేశారు.

పెండింగ్ ప్రాజెక్టుల కోసం 1983 నుంచి 1989 వరకు ఎన్నోసార్లు ఎన్నో సందర్భాలలో కేంద్ర ప్రభుత్వ ధృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. కృష్ణా జలాల విషయానికి వచ్చినప్పుడు బచావత్ అవార్డు ప్రకారం 2,000 సంవత్సరం నాటికి మన హక్కు కోల్పోతున్నాము కాబట్టి కేంద్ర ప్రభుత్వంతో పోరాడి, తెలుగుగంగ, శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ తీసుకురావడమే కాకుండా, హంద్రీనీవా, గాలేరు నగరి, ఎస్.ఆర్.ఎస్.పి., భీమా, జూరాల, పులిచింతల ప్రాజెక్టుల గురించి ఎన్నో ఉద్యమాలు చేశారు. అన్ని పార్టీలకు చెందిన శాసనసభ్యులమూ పోరాటం చేయడం జరిగింది. ఎప్పటికప్పుడు ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి, ఆంధ్రరాష్ట్రంలో అట్టడుగున ఉన్న బడుగు బలహీనవర్గాల వారి గుండెలలో శాశ్వతంగా నిలచిపోయిన ఘనత ఎన్.టి.ఆర్.గారికే దక్కింది.

1994 లో జరిగిన శాసనసభ ఎన్నికలలో ఆయన ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారు, వాగ్దానాలు చేశారు. ఆ హామీలను, వాగ్దానాలను తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో, ఏ ఉద్దేశ్యంతో, నమ్మకంతో, ఆశయాలతో వారు ప్రజలకు హామీలనిచ్చారో, ఆ ఆశయాలను వమ్ము చేయకుండా ఆశయ సిద్ధి కోసం ప్రభుత్వం పనిచేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈనాడే కాదు, మొదటి నుంచి కూడా చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో ఉండే మంత్రులు కాని, శాసనసభ్యులం కానీ, ఎన్.టి.ఆర్.గారి సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా నడుస్తూ, వారి ఆశయ సిద్ధి కోసం పని చేయడం జరుగుతోంది. అలాంటి మహనీయుడు ఈ రోజు మన మధ్య లేకపోవడం తెలుగుదేశం పార్టీకే కాదు, యావదాంధ్ర రాష్ట్రానికే తీరని లోటు.

రాష్ట్రంలో, దేశంలో మొట్టమొదటిసారిగా మెడికల్ అండ్ హెల్త్ యూనివర్సిటీని వారే ఏర్పాటు చేశారు కాబట్టి దానికి వారు పేరునే పెట్టడం, ఎన్.టి.ఆర్. గార్డెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. చలన చిత్ర పరిశ్రమకు వారు ఎంతో సేవ చేశారు కాబట్టి నేషనల్ లెవెల్‌లో రూ. 5.00 లక్షల క్యాష్ అవార్డును ఎన్.టి.ఆర్ పేరిట ప్రకటించడం కూడా జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

రాష్ట్రాభివృద్ధి కోసం ఎన్నో మార్పులు తీసుకువచ్చి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన ఎన్.టి ఆర్.గారిని, ఈ దేశ, రాష్ట్ర ప్రజలు మరచిపోరు. అటువంటి మహనీయ వ్యక్తి మన మధ్య లేకపోవడం మనందరికీ ఎంతో తీరని లోటని ఈ సందర్భంగా చెప్పక తప్పదు. కొన్ని విషయాలు ఇక్కడ మాట్లాడకూడనప్పటికీ కొందరు మాట్లాడుతున్నారు కాబట్టి నేను కూడా ప్రస్తావించదలిచాను. ఎన్.టి.ఆర్.గారి ప్రాణాలను బలిగొన్న వారు ఎవరో అందరికీ తెలుసు. పార్టీలో కొన్ని చీడ పురుగులు, దుష్ట శక్తులు ప్రవేశించి, రాజకీయం చేశాయి, ఎన్.టి.ఆర్.గారి ప్రాణాలను బలిగొన్న ఘనత కూడా ఆ దుష్టశక్తికే దక్కిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ చీడ పురుగులు వారి స్వార్థం కోసం, పదవుల కోసం ఆ దుష్టశక్తి దగ్గర చేరి, వారికి వంత పాడి, వంచనపరులుగా తయారై, ఎన్.టి.ఆర్.గారిని పొట్టన పెట్టుకున్న ఘనత కూడా వారికేదక్కింది. ఎన్.టి.ఆర్.గారి ఆశయాలను నూటికి నూరుపాళ్ళు అమలుచేయడం కోసం చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో పని చేస్తాము, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాము. ఎన్.టి.ఆర్.గారు చేసిన వాగ్దానాలను, హామీలను అమలుచేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడుగారు ప్రవేశ పెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని నా మనస్ఫూర్తిగా బలపరుస్తూ వారి ఆత్మకు శాంతిని కలుగ జేయాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢమైన సానుభూతిని ప్రకటిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ...

Mr. Speaker:- I have got so many names with me. I will decide to whom to give permission. There are several Members and I will give opportunity to everybody. Please co-operate with the Chair. Try to make your statement concise.

శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):– అధ్యక్షా, ఈవాళ మార్చి 18వ తారీఖు. సరిగా 2 నెలల క్రితం ఇదే రోజు ఒక మహానుభావుడు, ఒక మహానాయకుడు, ఒక మేధావి, భారతదేశ చరిత్రలోనే ఒక చరిత్ర సృష్టించిన నాయకుడిని మనం కోల్పోయాము. వారికి ఎంతో నమ్మకమైనది, ఇష్టమైనది 9వ సంఖ్య. 18వ తారీఖున, ఉత్తరాయణ పుణ్య కాలంలో మరణించారు, మన ప్రియతమ నాయకులు, నేత, శ్రీ నందమూరి తారక రామారావుగారు. రాష్ట్రంలో ఎన్నో రకాలైన 300 పై చిలుకు సినిమాలలో హీరోగా నటించారు. ఇంతవరకు ఎంతో మంది మాట్లాడుతూ చెప్పారు, ఒక కృష్ణుడుగా, వెంకటేశ్వరస్వామిగా, రాముడుగా, శివుడుగా – దేవుని పాత్రలలో, ఏ పాత్ర వేసినా మన కళ్ళకు కనపడేది ఎన్.టి.ఆర్. అటువంటి మహానుభావుడు 1982లో మార్చి 29వ తారీఖునాడు పార్టీని స్థాపించి కేవలం 9 నెలలలోనే అధికారానికి వచ్చి, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ శాసనసభలో, 1983కు ముందు రాజకీయంగా ఎటువంటి

అనుభవం లేని చాలా మందికి అవకాశం కల్పించినవారు ఎన్.టి.ఆర్. వారికి చదువుకున్న వారంటే చాలా ఇష్టంగా ఉండేది. ఎవరైనా గ్రాడ్యుయేట్స్, పోస్టు గ్రాడ్యుయేట్స్, డాక్టర్స్, ఇంజనీర్స్, లాయర్స్ అయినట్లయితే, వారికి ప్రయారిటీ ఇచ్చి టికెట్లు ఇవ్వడం జరిగేది. ఆ సందర్భంగానే ఈ శాసనసభలో చాలా మందికి రాజకీయంగా ఎటువంటి అనుభవం లేకపోయినా, క్రొత్తవారైనా వెనుకకు చూడకుండా కూడా అవకాశం కల్పించి చరిత్రను సృష్టించారు.

ఈ శాసనసభలో నేను కాని, మీరు కానీ, ఇంకా చాలా మంది శాసనసభ్యులున్నామంటే అది వారి వల్లనేనని చెప్పక తప్పదు. 1983కు ముందు ఎవరికీ రాజకీయ అనుభవం లేదు, ఒకరిద్దరికి తప్ప. నాకైతే 1983కు ముందు ఎటువంటి రాజకీయానుభవంలేదు కాని రాజకీయ బ్యాక్ గ్రౌండ్ ఉంది. మా తండ్రిగారు ఫోన్ చేసి చెప్పారు. "మా అమ్మాయిని రాజకీయాలలో పెట్టదలచుకోలేదు" అని. 1962లో మా తండ్రిగారు శాసనసభకు యునానిమస్‌గా ఎన్నికైనా కూడా 1964లో రిజైన్ చేసి జుడిషియరీకి వెళ్ళిపోయారు. నేను రాజకీయాలకు దూరంగా వెళ్ళిపోవడం జరిగింది, అటువంటిది నేను మా అమ్మాయిని రాజకీయాలలో ఉంచలేనని చెప్పారు. మీ అమ్మాయిని రాజకీయాలలో ఉంచాలని చెప్పడం, 1983లో టికెట్ ఇవ్వడం, చిన్న వయస్సులోనే నాకు మంత్రిణిగా అవకాశం ఇవ్వడం జరిగింది.

అదేవిధంగా 1984లో నాదెండ్ల భాస్కరరావు క్రైసిస్ తరువాత, 1985లో, తిరిగి 1994లో వారి యొక్క మంత్రివర్గంలో నాకు అవకాశం కల్పించిన వారికి ఎల్లప్పుడు కూడా నేను కృతజ్ఞతతో ఉంటాను.

వారు చేసిన కార్యక్రమాలను గురించి చాల మంది చెప్పారు. రాష్ట్రంలో ఎన్.టి.ఆర్. పార్టీని స్థాపించక ముందు అందరమూ కూడా 'మద్రాసీ'లుగానే పిలువ బడే వారం. ఒక ఆంధ్రరాష్ట్రం ఉందని, తెలుగు ప్రజలున్నారని, వారి యొక్క ఆత్మ గౌరవాన్ని భారతదేశంలోనే కాక, ప్రపంచదేశాలలో సైతం చాటి చెప్పిన ఘనత ఎన్.టి ఆర్.గారికే దక్కిందని తెలియజేసుకుంటున్నాను.

10.50 ఉ. అధ్యక్షా, పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం ఎప్పుడూ వారు తపించిపోతూ ఉండేవారు. ఎప్పుడూ ఏదో ఒకటి చేయాలనే ఆకాంక్ష కలిగిన మహా నాయకులని ఈ సందర్భంగా తెలుపుతున్నాను. వివిధ పార్టీలకు సంబంధించి ఎంతో మంది నాయకులు ఎన్నో మాటలు చెప్పినా చేతలలో చూపిన ఘనత ఎన్.టి.రామారావుగారికే దక్కింది. డా. అంబేద్కర్ మహామేధావి, ఘన రాజ్యాంగ రచయిత వారు మహానుభావులు. నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ అధికారంలో ఉన్నప్పుడు నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఎన్.టి.రామారావుగారు ఉన్నప్పుడు ప్రత్యేకంగా డా.బి.ఆర్. అంబేద్కర్ పటాన్ని సెంట్రల్ హాలులో ఏర్పాటు చేశారు. అదేవిధంగా బాబూ జగ్జీవన్‌రామ్ మరణానంతరం వారి స్వంతి

రాష్ట్రమయిన బీహార్‌లో కానివ్వండి మరెక్కడాకూడా వారి విగ్రహ ప్రతిష్టకాక మునుపు, మన రాష్ట్రంలో నాలుగు రోడ్ల కూడలిలో వారి విగ్రహ ప్రతిష్ఠాపన జరిగింది. ఆ ఘనత ఎన్.టి.రామారావుగారికే దక్కింది. ఎన్నో కార్యక్రమాలను వారు నిర్వహించారు. షెడ్యూల్డ్ కులాలవారి కోసం 1983లో రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించారు; ఈనాడు చూసినట్లయితే 110 స్పెషలుకు రెసిడెన్షియల్ స్కూల్స్ అయినాయి. 1994లో తిరిగి ముఖ్యమంత్రి అయినపుపడు రెసిడెన్షియల్ కాలేజీస్ షెడ్యూల్డ్ క్యాస్ట్స కోసం ప్రవేశ పెట్టారు. వెనుకబడిన జాతుల కోసం రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టించారు. ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రత్యేకంగా మహిళా సంక్షేమం కోసం ఎన్నో కార్య క్రమాలు చేపట్టారు. ముఖ్యంగా మహిళలకుగాను పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని, లోకల్ బాడీస్‌లో 9 శాతం రిజర్వేషన్‌ని, ఆస్తిలో సమానహక్కును ఇప్పించారు. అంబేద్కర్‌గారు న్యాయశాఖామాత్యులుగా ఉన్నప్పుడు, హిందూకోడ్‌లో మహిళలకు ప్రత్యేకంగా ఆస్తి హక్కు కల్పించాలనే బిల్లును ప్రవేశపెట్టాలనే ఆలోచన వారికి కలిగినప్పుడు సనాతన సాంప్రదాయం కలిగిన కొందరు నాయకులు ఆ బిల్లును వ్యతిరేకించినప్పుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కూడా మీరు తగ్గండని వారికి చెప్పినప్పుడు నాకు ఈ పదవి తృణప్రాయమని ఆ సందర్భంలో వారు అన్నారు కాని ఎన్.టి. రామా రావుగారు ధైర్యంతో మహిళలకు ఆస్తిలో సమానమయిన హక్కు కల్పించారు ఆ ఘనత వారికే దక్కింది. ఉద్యోగాలలో 30 శాతం రిజర్వేషన్‌ని మహిళలకు కల్పించారు. వితంతువు లకు పెన్షన్, అగ్రికల్చర్ లేబర్ పెన్షన్స్ ఇప్పించారు. గర్భవతులయిన మహిళలకు స్టైఫండ్ ఇప్పించారు. ఇటువంటివి ఎన్నో కార్యక్రమాలు చేశారు. అన్నింటికంటే ముఖ్యంగా రెండు రూపాయలకు కిలో బియ్యం పేదలకు ఇప్పించారు. టోటల్ ప్రొహిబిషన్ విషయానికివస్తే, ఎవరూ కూడా చేయని విధంగా, పార్టీలకు అతీతంగా చేయాలనే మహిళలు చేస్తున్న ఉద్యమానికి స్ఫూర్తితో గాంధిగారి బొమ్మ పెట్టుకుని వైట్ ఫ్లాగ్ పెట్టి నెల్లూరు జిల్లా నుండి ప్రారంభించి విజయనగరం జిల్లా వరకూ అన్ని జిల్లాల్లో పర్యటించి, అధికారంలోకి వచ్చిన వెంటనే టోటల్ ప్రొహిబిషన్‌ని అమలులోకి తేవడం జరిగింది. చెప్పడం కన్నా చేతలలో చేసి చూపిన ఘనత ప్రియతమ నాయకులు రామారావుగారికే దక్కిందని ఈ సందర్భంగా చెప్పకతప్పదు. వారు మరణించినప్పుడు, పార్టీలకు అతీతంగా, భారతదేశం మొత్తం అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు, పెద్దలు గౌరవంగా వారి దగ్గరకు వచ్చి నివాళులు అర్పించడం జరిగింది. వారు సమాజమే దేవాలయం, పేద మానవుడు దేవుడు అని చెప్పి ఆ స్ఫూర్తితో పనిచేయడం జరిగింది. అటువంటి మనిషి ఎంతో క్షోభతో మరణించడం జరిగింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి అడుగుజాడలలో వారి స్ఫూర్తితో నారు ఏ కార్యక్రమాలు చేయాలని అనుకున్నారో అటువంటి ఆశయాల కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని సమర్థిస్తూ మాట్లాడదలచాను. నిజంగా ఈ పరిస్థితి అంటే ఇంత తొందరగా ఎన్.టి. రామారావుగారి సంతాప సభలో పాల్గొనే పరిస్థితి వస్తుందని అనుకోలేదు. ఎవరయినా పుట్టినవారు గిట్టకమానరు. కాని ఆ మనిషిలో ఒక రకమయిన విలువ ఉంది. నా అదృష్టం, 1960లో మా యింటికి అతిథిగా రావడం జరిగింది. అంతవరకు సినిమాలలో వారిని చూసిన నేను, స్వయంగా వారికి అన్నం వడ్డిస్తూ ఆయనతోపాటు ఆ పూట గడిపాను. సాయంకాలం వారు కారులో నన్ను స్వయంగా కైకలూరులో ఒక సినిమా హాలు ఓపెనింగ్‌కి తీసుకువెళ్ళారు. అది పాండురంగ మహాత్యం, అందులో కాళ్ళు పోయే సీన్ ఉంది. తిరిగి నేను వారి కాళ్ళు చూసాను. బాబూ ఇది సినిమా, నా కాళ్ళు బాగానే ఉన్నాయని చూపించారు ప్రేమతో చనువుగా మాట్లాడి వెళ్ళిపోవడం జరిగింది. తరువాత ఎప్పుడయినా మద్రాసు వెళ్ళినప్పుడు అంటే మా అన్నగారికి వారి అభిమానిగా స్నేహ సంబంధాలు ఉండేవి. ఆ సంబంధంతో వెళ్ళినప్పుడు నమస్కరించడం తప్ప ఇంకేమీ లేదు. వారు చాలా డిసిప్లెన్డ్ పర్సన్. అసలు డిసిప్లిన్ గురించి సినిఫీల్డులోనే కాదు,, పొలిటికల్‌గా కూడా ఎవరినీ చూడము, నేను ప్రాక్టికల్‌గా చూసిన వ్యక్తివారు. వారు ఈ రకమయిన పొలిటికల్ సిస్టంలో వస్తారని ఎవరూ అనుకోలేదు. అసలు నిజ జీవితంలో ఆవేశమనేది ఎవరికయినా డిస్ క్వాలిఫికేషన్. కాని అదేమిటో వారి క్వాలిఫికేషన్ ఆవేశము. కాని ఎవ్వరూ కూడా వారి ఆవేశాన్ని తప్పుపట్టేవారు కాదు. ఏ రీతిలో మాట్లాడినా, డైరెక్టుగా ఎక్కడ చెప్పదలచారో అక్కడే చెప్పేవారు, ఆయనకు ఆవేశమనేది అడ్డురాలేదు. రాజకీయాలలోకి వచ్చి ఎన్నో పాలసీలు తీసుకువచ్చారు కేవలం రెండు మాటలే. కుటుంబ పరిపాలన ఒకటి. ఆంధ్రుల ఆత్మగౌరవం రెండు, మూడవ పాయింటేలేదు. ఈ రెండు పాయింట్స్‌తో ఈ రాష్ట్రానికి ఒక తుఫాను మాదిరిగా వచ్చి సంవత్సరాల తరబడి ఉన్న కాంగ్రెస్ పార్టీని ప్రక్కకునెట్టి ముఖ్యమంత్రిగా వచ్చారు. ఆనాడు ఇప్పుడున్న ముఖ్యమంత్రికి నేను ఒక స్నేహితుడిగా చెప్పుకున్నాను. రామారావుగారు ముఖ్యమంత్రి అవుతారని చెప్పాను. ఇదంతా దైవసాక్షిగా చెబుతున్నాను. ఇంతకుముందు విద్యాసాగరరావు ఎంతో ఇన్‌వాల్వ్‌అయి మాట్లాడారు. నేనెంతో గర్వపడ్డాను. రామారావుగారికి వెలిబుచ్చే సంతాపాన్ని పొలిటికల్‌గా చేయడం తలచుకుంటుంటే అంతకన్నా దురదృష్టమయిన రోజు లేదు. ఆనాడు చంద్రబాబునాయుడుతో చెప్పాను. ఈ రాష్ట్రంలో మళ్ళీ మన పార్టీ రావడం లేదు. ఆయన ముఖ్యమంత్రి అవుతారు. నువ్వు మినిస్టర్‌షిప్‌కి రాజీనామా చేసి ఆ పార్టీకి వెళ్ళు, ఆయనకు ఆవేశం ఉంది కాని అనుభవం లేని మనిషి. ఆయన కొత్తగా రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే నీ అనుభవంతో వారికి అండగా ఉండమని
11.00 చెప్పాను. ఏమి బాపిరాజు ఆ పార్టీ వస్తుందా? అదీ జరిగేదేనా? అంటే ఆ పార్టీ
ఉ. రావడం వాస్తవం. మంచికో చెడుకో నేను ఈ పార్టీలో ఉండి పోతాను. నేవు ఆయన అల్లుడివి కాబట్టి సంతోషంగా వెళ్ళాలని కోరడం జరిగింది. ఆయన వెళ్ళారు. నేను ప్రత్యేకంగా అనవలసిన అవసరం లేదు కాని ఎందుకు చెప్పానంటే మామ, అల్లుళ్ళ సవాల్ అని ఈనాడు పేపర్‌లో చూచి, స్నేహితుడుగా చెప్పాను. శ్రీ రామారావుగారి ప్రభుత్వంరానే వచ్చింది. ఆయనకు అండగా ఈయన నిలిచారు. శ్రీ రామారావుగారికి అపారమైన

అనుభవం ఉంది.' దానికి నేను ఎప్పుడు కాదనలేదు శ్రీ భవనం వెంకట రామిరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో అక్కడ శ్రీ ఎన్.టి. రామారావుగారు కూడా ఉండడం జరిగింది. మాజీ డి.జి.పి. శ్రీ నారాయణరావుగారు నేను క్యాజువల్‌గా మాట్లాడుకొంటూ శ్రీ రామారావుగారు ఎంతో దీక్షగా చూస్తున్నారు. ఆయన కూడా ముఖ్యమంత్రి ఔతారేమో అని నేను అనగా శ్రీ రామారావుగారు ముఖ్యమంత్రి అవడం ఏమిటి? అని మాజీ డి.జి.పి.గారు అనగా లేదండి శ్రీ రామారావుగారు మంచి క్రమ శిక్షణ కలిగిన వ్యక్తి, ఆయన ఫ్యామిలీ గురించి నాకు తెలుసు అని అన్నాను. ఆ కొద్ది రోజుల తరువాతనే శ్రీ రామారావు పార్టీ పెట్టడం, ముఖ్యమంత్రి అయిపోవడం జరిగింది ఆ ఎన్నికల సమయంలో నేను కూడా ఏదో బ్రతికి బయటపడ్డట్టు గెలిచాను. కిలో బియ్యం రెండు రూపాయల పథకం శ్రీ ఎన్.టి. రామారావుగారు ప్రవేశపెడితే శ్రీ విజయభాస్కర రెడ్డిగారు రూపాయి తొంభై అయిదు పైసలకు కిలో బియ్యం అందించారు. భవనం వెంకట రామిరెడ్డిగారు మిడ్ డే మీల్ కార్యక్రమం పెట్టారు. కానీ ఎన్.టి. రామారావుగారు కిలో బియ్యం రెండు రూపాయల పథకం, ఇతర పథకాలు చిత్తశుద్ధితో అమలుపరచి ప్రజలకు అందించారు. ప్రజల మన్ననలను పొందగలిగారు. ఈ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ ఆయన ప్రభుత్వం ఒకసారి ఓడిపోవడం జరిగింది. కానీ, ఆయన అంచలంచెలుగా అనుభవం సంపాదించి తిరిగి .....

Mr. Speaker:- Please conclude.

శ్రీ కె. బాపిరాజు:- ఆయన అందరిని ప్రేమించే వ్యక్తి. శ్రీ కె.వి.కె. రాజుగారు మరణించిన సందర్భంలో నేను ఆయన ఇంటికి వెళ్ళాను అక్కడికి శ్రీ ఎన్.టి.రామారావుగారు కూడా వచ్చారు. అప్పుడు నేను శ్రీ ఎన్ టి. రామారావుగారిని ఉద్దేశించి నేను మీ మనసు బాధపెట్టాను, అన్నాను. దానికి ఆయన స్పందిస్తూ బ్రదర్, మనమందరం ఒక కుటుంబ సభ్యులం, రాజకీయాలకు అతీతంగా మన స్నేహం ఉంటుంది అని అన్నారు. అలాగే అత్తిలి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం చేస్తూ బాపిరాజు నాకు మిత్రుడు, అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థన్నైన నా గురించి ఆ ప్రచారంలో చెప్పడం జరిగింది అంతటి మహానుభావుడు ఆయన. మంచిని మంచిగా ఒప్పుకొనే మనస్తత్వం ఆయనది. రాజకీయాలలో . . .

Mr. Speaker:- Please conclude.

శ్రీ కె. బాపిరాజు:- ఆగండి సార్. 73 సంవత్సరాల ఎన్.టి. రామారావు ఈ సభలో నను మాట్లాడడానికి అవకాశం ఇవ్వమని తన కష్టసుఖాలు చెప్పుకోవాలనుకొంటే మీరు అవకాశం ఇవ్వలేదు మీ మీద చాలా మంచి మనిషని నమ్మి స్పీకర్ పదవి ఇచ్చారు. ఆయన పెద్దవాడిని నాకు అవకాశం ఇవ్వండని కాళ్ళను అడిగినా మీ హృదయం కరుగలేదంటే నాకు ఆశ్చర్యం కలిగింది. ఎన్.టి. రామారావుగారికి హైకోర్టు ఆర్డర్స్ ఇస్తే అవి ప్రక్కన పెట్టి సికింద్రాబాద్ గ్రౌండ్స్‌కి వెళ్ళి ప్రజల తీర్పునకు ...

Mr. Speaker:- Please conclude. I have to go according to the Rules.

శ్రీ కె. బాపిరాజు:- అటువంటి రామారావు మీ హృదయంలో మన్ననలు పొందలేక పోవడం భౌతికంగా శ్రీ ఎన్.టి. రామారావుగారు 18వ తేదీనాడు చనిపోయారు కానీ, ఏ రోజునైతే ఆయనకు మాట్లాడడానికి ఈ సభలో అవకాశం ఇవ్వనందుకు ఇక్కడ నుంచి వంటరిగా వెళ్ళిపోయాడో ఆ రోజునే ఆయన మానసికంగా పోయారు. ఆ తరువాత ఆయన బ్రతికింది బ్రతుకుకాదు. ఆయన మామూలు మనిషి కాదు. శ్రీ ఎన్.టి. రామారావుగారి విషయంలో ముఖ్యమంత్రిగారు, మంత్రులు ఆయనని ఆదర్శంగా తీసుకోవాలని చెపుతున్నారు. అలాగే మా పార్టీ తరఫున మా లీడర్ కూడా చెప్పారు. ఆయనలో ఉన్న మంచి లక్షణాలను మనం తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని నేనూ బలపరుస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు (అనకాపల్లి):- అధ్యక్షా, ఈ సంతాప సభ సందర్భంగా చావు గురించి శ్రీ రావుగోపాలరావుగారు అన్న మాటలు గుర్తుకి తెస్తాను. డాక్టరు మీ ఆరోగ్యం బాగా లేదు, బాగు చేసుకోండి అన్నప్పుడు ఆయన ఈ విధంగా చెప్పారు. చావు అంటే నాకు భయము లేదు. ఎందుకంటే నేను బ్రతికి ఉన్నంత సేపు చావు నా జోలికి రాదు, నేను చనిపోయిన తరువాత చావు ఎట్లా ఉంటుందో నాకు ఏమి తెలుసు, నాకు అక్కర లేదు అన్నారు. చావు శ్రీరామారావుగార్ని వరించినప్పుడు ఈ చావు అన్నది దేశ ప్రజల సంక్షేమాన్ని చంపింది. కాని, ఎన్టీ రామారావుగార్ని మాత్రం చిరంజీవిని చేసింది. శ్రీ ఎన్.టి. రామారావుగారు అందరి చేత ప్రశంసించబడిన కళాకారులు గొప్ప రాజకీయ దురంధరులు. రాజకీయం అంటే తెలియని రాజకీయ నాయకులు. ప్రజల సంక్షేమం కోసం విభిన్న పాత్రలు వేసిన వ్యక్తి. చలన చిత్రరంగములో గొప్ప నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా అనేక చిత్రాలు నిర్మించిన వ్యక్తి ఆయన.

14 సంవత్సరాల పాటు రాజకీయరంగంలో ప్రజా సంక్షేమం గురించి పాటు ఉ. పడ్డారు. చలన చిత్రరంగంలో మన దేశం నుంచి నా దేశం వరకూ నటించారు రాజకీయరంగంలో తెలుగుదేశం నుంచే భారతదేశం వరకూ ఎదిగిన వ్యక్తి ఎన్.టి.ఆర్ అయితే వారి మొత్తం చలన చిత్ర జీవితంలో, రాజకీయజీవితంలో ఒక గమ్మత్తు వుంది. ఆ గమ్మత్తు ఏమంటే అదృష్టదేవత ఎప్పుడూ వారిని వరించేది. అయితే అందరినీ అదృష్ట దేవత పరీక్షలకు గురి చేస్తుంది. కాని ఆయన అదృష్టదేవతకు అనేక పరీక్షలు పెట్టేటటువంటి వారు. సాధారణంగా అదృష్టదేవత వ్యక్తులకు పరీక్షలు పెడితే, ఆయన మాత్రం ఆమెకు పరీక్షపెట్టేవారు. కళారంగంలో సాంఘిక చిత్రాలు నటించారు. పౌరాణిక చిత్రాలు నటించడం మొదలెట్టి ఒక అడ్వెంచర్ సృష్టించారు. వారు నటులుగా వున్నప్పుడు దర్శకత్వం వహించాలనుకున్నారు. వహించారు. అదొక అడ్వంచర్. రాజకీయరంగంలో చక్కగా సాగుతున్న పరిపాలనలో ప్రభుత్వాన్ని అడ్వాన్స్‌గా డిజాల్వ్‌చేసి, ప్రజల ముందుకు వెళ్ళి

ఎన్నికలకు పరీక్షపెట్టారు. ఆ పరీక్షలో అదృష్టదేవతకు పరీక్షపెట్టారు అందులోనూ వారు అదృష్టదేవతచే వరింపబడ్డారు. చివరకు ఆఖరి దశలో దురదృష్టవశాత్తూ ఈ పరీక్షలకు తట్టుకోలేక ఎన్.టి.ఆర్‌ను అదృష్టదేవత విడిచి వెళ్ళిపోయింది. అందువల్లనే ఈనాడు మనం ఆయన మరణంపట్ల పార్టీరహితంగా మన విచారాన్ని వ్యక్తం చేస్తున్నాము. విశ్వ విఖ్యాత నట సార్వభౌముడని ప్రజలచేత మన్ననలను పొందారు. అంతేకాకుండా శ్రీ శంకరాచార్యులవారు కూడా శ్రీ ఎన్.టి.ఆర్.గారిని విశ్వ విఖ్యాత నట సార్వభౌమునిగా సత్కరించారు. ఎందుకంటే నేటికీ ఎవరూ రామ, కృష్ణ, మహా విష్ణు, శివుడి స్వరూపాలే ఎరుగరు. అలాంటిది ఆయన ఆ రూపాలకే ప్రాణంపోశారు. అలాంటి అడ్వంచర్ వారిది. అలాగే యాంటీ హీరోలయిన సుయోధన, రావణ, కర్ణ వంటి నాయకుల నటనలకు కూడా జీవం పోసారు. కనుకనే వారికి శ్రీ శంకరాచార్యులవారు విశ్వ విఖ్యాత నటసార్వభౌముడని బిరుదునివ్వడం జరిగింది. అందువల్లనే టి.వి. రామాయణ కర్తలూ, టి.వి. మహాభారత కర్తలూ అయిన శ్రీ రామానంద్ సాగర్ ప్రభృతులూ, బి.ఆర్. చోప్రా వంటి వారు ఎన్.టి.ఆర్. వద్దకు వచ్చి ఆయా పాత్రల విషయంలో వారినుండి గైడ్‌లైన్స్ తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఆయన పాత్రలను ధరించడంలో ఆయనకాయనే సాటి. అంతేకాకుండా ఏఏ పాత్రలను ఎవరు నటిస్తే బాగుంటుందన్న విషయంలో కూడా వారు దర్శకులకు సూచించేవారు. రక్త సంబంధం సినిమాలో తనను హీరోగా నటించమని కోరినపుడు ఆయన, హీరోగా నాగేశ్వరరావుగారు నటిస్తే బాగుంటుందని సూచించారట. ఎవరు ఏ పాత్రలకు సూట్ అవుతారో, న్యాయం చేయగలరన్న మంచి పరిజ్ఞానం వున్న వారాయన. ఒకసారి శ్రీ నాగేశ్వరరావుగారు, శ్రీ రామారావుగారూ మద్రాసులో కలుసుకున్నప్పుడు తమ చిన్న నాటి సంఘటనలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఆ సందర్భంలో శ్రీ రామారావుగారు మాట్లాడుతూ, ఆనాడు తాము కాలికి చెప్పులు, వెళ్ళేందుకు వెహికిలూ లేని గడ్డు పరిస్థితులను గుర్తు చేసుకున్నారు. అయితే అప్పుడు నాగేశ్వరారవుగారితో రామారావుగారు, బ్రదర్ నేను మద్రాసు వచ్చేనాటికి మీ కాళ్ళకు చెప్పులూ, తొక్కేందుకు సైకిలూ మీకు వున్నాయి; నాకు మాత్రం వుండేవి కావని, నాటి పరిస్థితులను నెమరువేసుకున్నారు. అంతటి నిరాడంబర జీవి ఆయన. అంతేగాకుండా వారు గొప్ప చిత్రకారులు కూడా. అఖిల భారత అవార్డును కూడా వారు ఆర్టిస్టుగా తీసుకున్నారు. శిల్పకారుడు గోర్కే కూడా శ్రీ రామారావుగారిని 'అతను మంచి ఆర్టిస్టు' అంటూ సర్టిఫై చేయడం జరిగింది. చలన చిత్రపరిశ్రమకే ఆయన పరిమితం కాకుండా ఆయన ప్రజల సేవ కోసం, ఉప్పెనల సందర్భంలోనూ విదేశీయులు మనపై దాడిచేసిన సందర్భములలోనూ, ప్రజల సేవకై జోలె ధరించి ప్రజల వద్దకు పోయి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించిన, కృషిచేసిన వ్యక్తి ఆయన. ఆయన షష్టిపూర్తి సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా వారీవిధంగా చెప్పారు. సినిమాలు తీయడానికి పెద్ద బడ్జెట్ అవసరం లేదు. ఊరును ఏలడానికి కరణం అక్కర లేదు, దేశాన్ని ఏలడానికి కాంగ్రెసు పార్టీ అవసరం లేదన్నారు. అలాగే వారనుకున్నది సాధించారు. తిండి, బట్ట, ఇల్లు పేదవాడికి యివ్వాలన్నారు, అందుకొరకు అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు. ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కొరకు లలిత కళాతోరణాన్ని 90 రోజులలో నిర్మింపచేశారు. అలాగే ట్యాంక్ బండ్‌పై అతి తక్కువ

సమయంలో, చాలా పట్టుదలతో అభివృద్ధికర పనులు సాగించారు, సాధించారు గత సంవత్సరం ఆయన జన్మదినం రోజున చలన చిత్రోత్సవాన్ని జరపడం జరిగింది కనుక దానిని ఎప్పటికీ అలా ఆయన జన్మదినోత్సవం నాడు కొనసాగించేలా రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని నేను కోరుతున్నాను. అంతేగాకుండా ఈనాడు కల కాలం నిలచే చిత్రాలూ, కనీసం 10 సంవత్సరాలపాటు గుర్తుంచుకునేలా వుండే చిత్రాలు ఏవీ వుండటం లేదు. తరువాత 10 సంవత్సరాల క్రితం నాటి మంచి చిత్రాలను ప్రదర్శించ డంలో ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్ రిబేట్ 50 శాతం యివ్వాలనీ, అప్పుడే పాత చిత్రాలను ప్రజలు చూసి ఆనదించగలరనీ నా అభిప్రాయం. కళా కేంద్రాలను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని శ్రీ ఎన్.టి.ఆర్.గారి కోరిక. మరి ముఖ్యమంత్రిగారు వారి ఆశయ సాధనకు కృషిచేస్తారనీ, వారి ఆశయ సాధనలకొరకు కృషిచేసి ప్రభుత్వం యిదనీ, ఆయన ఆశయ సాధనకు ఈ ప్రభుత్వం కృషిచేసి ముందుకు ఈ రాష్ట్రాన్ని నడుపుతుందనీ, అందకు మా మద్దతు ఎప్పుడూ వుంటుందనీ, శ్రీ చంద్రబాబునాయుడుగారు తీర్మానించిన ఈ ప్రతిపాద నకు మా పూర్తి మద్దతునిస్తున్నాను. వారి మరణం పట్ల నా సానుభూతిని వారి కుటుంబ సభ్యులకు తెలుపుకుంటూ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలతో సెలవు తేసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, ఎన్.టి. రామారావుగారు అద్భుతమైన వ్యక్తి. మహావ్యక్తి. మహోన్నతమైన వ్యక్తి అనడంలో ఎలాంటి సందేహం లేదు. వారు సినిమారంగంలో నిర్వహించిన పాత్ర చాలా ముఖ్యమైంది. వారు సినిమాలలోనే కాకుండా రాజకీయరంగంలో కూడా ప్రజల మన్ననలను పొందారు. వారు పేద బలహీన వర్గాలవారి మన్ననలను సినీరంగంలోనే కాకుండా, రాజకీయరంగంలో కూడా పొందేందుకు వారు నిర్వహించిన పాత్ర చాలా ముఖ్యమైందిగా మనమంతా గమనించవలసి వుంది అదే విధంగా రాజకీయరంగంలో కూడా వారు నిర్వహించిన పాత్ర చాలా ప్రధానమైనది. ఆయన
11·20 ఉ. రాజకీయరంగంలోకి వచ్చిన తరువాత అప్పటివరకు అవిఛిన్నంగా పరిపాలించిన ప్రభుత్వాన్ని ఓడించి 9 నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని తీసుకురావడం జరిగింది. వారు సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో ప్రధానమైనటువంటి పాత్రవహించారు. భారతదేశంలో హౌసింగ్ స్కీమ్ రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం, వృద్ధాప్యపు పింఛనలు, ఎడ్యుకేషన్ విధానంలో మార్పులు ఇవి అన్నీ కూడా ప్రజల యొక్క మన్ననలను పొంది అమలుచేయడం జరిగింది. దాని పర్యవసానంగానే ప్రజల హృదయాలలో, దళితవర్గాల హృదయాలలో, పేద వాళ్ల హృదయాలలో ఇమిడిపోయారు అందుకే వారిని ఎవరు కూడా స్మరించకుండా ఉండ జాలరు. ఆయన భూసంస్కరణ చట్టానికి ఎమెండుమెంటు తేసుకొస్తానని పలుమార్లు చెప్పారు, అది మిగిలిపోయింది. వారు చేసిన వాగ్దానాలు అమలుచేసేందుకు ఈ ప్రభుత్వం పూనుకోవాలని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. తెలుగుగంగ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోతే శక్తివంతంగా ధైర్యంగా ముందుపోయి ప్రారంభించారు. రాయలసీమకు, కరువు ప్రాంతాలకోసం తెలుగు గంగ ప్రాజెక్టును నిర్మించడం జరిగింది ఇది మరచిపోవడానికి వీలులేదు. తెలుగు గంగ ప్రాజెక్టుకు శ్రీ ఎన్.టి. రామారావు పేరు పెట్టాలని ప్రత్యేకంగా కోరుతున్నాను. రాజస్థాన్‌లో ఇందిరాగాంధీ కెనాల్ అని పేరుపెట్టారు

ఏమీ తప్పులేదు 1984 సంవత్సరంలో అప్రజాస్వామ్యంగా కేంద్ర ప్రభుత్వం వారు శ్రీ శ్రీ ఎన్.టి. రామారావు ప్రభుత్వాన్ని రద్దు చేశారు ఆంధ్రప్రదేశ్ ప్రజలు మహోన్నతమైన ఉద్యమాన్ని ప్రారంభించారు. ఆ ఉద్యమంలో కమ్యూనిస్టులు పాల్గొన్నారు, ప్రజాస్వామ్య శక్తులు పాల్గొన్నారు, దేశ భక్తులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు తిరిగి రద్దు అయిన ప్రభుత్వాన్ని తీసుకురావడం ప్రజల యొక్క ప్రత్యేకతను గమనించాలని కోరుతున్నాను. ఒక విందు సందర్భంలో నేను ప్రక్కకు పోయి కూర్చొన్నాను ఆయన గమనించి నా దగ్గరకు వచ్చి సైన్యాధిపతి ఇక్కడ కూర్చొన్నారు అని తీసుకుపోయి తమ ప్రక్కలో కూర్చోపెట్టారు ఏ వ్యక్తి ఎక్కడ ఉండాలో వారికి తెలుసు. ఎన్నికల సందర్భంలో మా గ్రామానికి వచ్చి ఒక పెద్ద బహిరంగసభలో వారు ఉపన్యాసం ఇచ్చారు. కమ్యూనిస్టులు దేశ భక్తులు అని కమ్యూనిస్టులు అవినీతికి వ్యతిరేకంగా పోరాడతారని వారికి ఓటు వేయమని కోరారు. అవినీతి మీద హౌస్ కమిటీ వేయడానికి మంత్రులు వద్దు అన్నా ఆయన ధైర్యంగా హౌస్ కమిటీ వేసేవారు. అవినీతిని నిర్మూలించడానికి ప్రయత్నం చేశారు. ఆయన చాలా ధైర్యశాలి మహోన్నతమైన వ్యక్తి. ప్రజల హృదయాలలో పాతుకుపోయారు మరువడానికి వీలులేదు. వారి ఆశయాలు, లక్ష్యాలు నెరవేర్చందుకు ఈ ప్రభుత్వం ముందుకు రావాలని అప్పుడే వారి ఆత్మకు శాంతి కల్గుతుందని వారి ఆశయాలు వదలి పోయినా అవి పూర్తిగా చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉన్నదని నేను ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. అంతిమదశలో కొంతమంది ప్రజాస్వామ్య పద్ధతులలో నుంచి దూరం చేయాలని కొన్ని శక్తులు ప్రయత్నం చేశారు. అందుకే చివరి దశలో ఏ పరిస్థితి కల్గిందో మనం గమనించవలసిన అవసరం ఉన్నది. వారి యొక్క మరణానికి ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు అల్లుళ్లకు, బిడ్డలకు ఇతరులకు అందరికి నా సానుభూతి తెలుపుతూ ఈ అవకాశం కల్గించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, బీదలకు, వెనుకబడిన తరగతులకు, ఈ సమాజంలో ఉన్నటువంటి అట్టడుగు వర్గాల యొక్క అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేసినటువంటి మహాయోధుడు శ్రీ రామారావుగారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా యావత్తు భారతదేశంలోనే రాజకీయాలను పూర్తిగా మలుపుతిప్పినటువంటి మహానుభావుడు. ఈనాడు రాజకీయంగా మా అందరికీ అవకాశం కలుగ చేసినటువంటి మహానుభావుడు. వారి యొక్క మరణానికి ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో 1982 వరకు వారు రాజకీయల్లోకి రాకముందు ప్రజాస్వామ్యం పేరుతో ఒకే పార్టీ పేరుతో కొద్దిమంది మాత్రమే అధికారంలో కొనసాగుతూ ఉండే వారు. ప్రజాస్వామ్యం పేరుతో ఎన్నికలప్పుడు తప్ప బడుగువర్గాలు, బలహీనవర్గాలు సంక్షేమం గురించి పట్టించుకొనే వారే కాదు. రాజకీయాల్లో ఉన్నవారికి ఈ సందర్భంగా నేను ఒకటి గుర్తు చేయదలచుకొన్నాను. దేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు ఇవ్వాలని ప్రజాస్వామ్యంలో అందరు కూడా సమాన భాగస్వామ్యం కల్గచేసే విధంగా ఈ రాజ్యాంగాన్ని రాశామని బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారు. దాని స్ఫూర్తికి విరుద్ధంగా ఈ బడుగు, బలహీనవర్గాల వారికి సమాజంలో అట్టడుగు ప్రజానీకానికి రాష్ట్ర ప్రభుత్వ విధానాల్లో

భాగస్వామ్యం కల్పనీయకుండా ఆటంకాలు ఏర్పడ్డనాడు ఏదైనా ఇబ్బందులు కల్గితే ఆ ప్రజలలో తిరుగుబాటు వస్తుందని అటువంటి ప్రమాదం కూడా లేకపోలేదని ఆ మహానుభావుడు ఆనాడే చెప్పారు. 1982 సంవత్సరంలో ఇంచుమించు అదే పరిస్థితి ఉన్నది ఆనాడు పరిమితమైన రాజకీయవ్యవస్థలో ఢిల్లీలో కూర్చొని రాష్ట్ర ప్రభుత్వాలన్నిటిని సామంతరాజులుగా చూసేవారు. ముఖ్యమంత్రిగారు అని గౌరవం లేకుండా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులను మారుస్తున్న రోజుల్లో ఆంధ్రుల అభిమానం పేరుతో – ముఖ్యమంత్రి అంటే అందరి యొక్క ప్రతినిధి అని చాటి చెప్పిన వ్యక్తి రామారావుగారు తమ ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వాలను మారుస్తున్నారు, తమకు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారు – ఆ రకంగా ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు కనుక ఆనాడు కూడా

11.30 కోట్లాది రూపాయలు సంపాదించగలిగే సామర్థ్యత వున్నా, సర్వవిధాలైన రాజభోగాలు
ఉ వున్నా, వాటన్నింటినీ వదలిపెట్టి వ్యవస్థలో మార్పు తేవాలన్న మంచి లక్ష్యంతో ఆనాడు రాజకీయాలలో ప్రవేశించిన మహోన్నత వ్యక్తి. తుఫానులాగా రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి ఆయన. రాజకీయాల్లోకి వచ్చి అధికారంలోకి వచ్చాక కూడా అధికారంలోకి రాకముందు ఏ విధమైన మార్పులు తెస్తానని వాగ్దానం చేశారో అందుకు త్రికరణ శుద్ధితో చివరిదాకా ప్రయత్నంచేసిన మహానుభావుడు. మనం చాలా కాలంగా చూస్తున్నాం ఏ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినా సాధారణంగా చేసే పని ఒక్కటే అదేమిటంటే ఏది ముట్టు కోకుండా యధాతథ పరిస్థితిని కొనసాగించినట్లయితే ఏ ఇబ్బంది వుండదు, ఐదేళ్ళ పరిపాలన కొనసాగిస్తే సరిపోతుందని భావించే వ్యవస్థలో మనం వుండేవాళ్ళం. కాని అందుకు భిన్నంగా రామారావుగారు అధికారంలోకి వచ్చిన తరువాత వారు మామూలు రాజకీయవేత్తగానే కాకుండా సంఘ సంస్కర్తగా మార్పులు తేవడానికి ప్రయత్నం చేశారు. రామారావుగారు ఉద్రేకంతో మాట్లాడి తొందరపడి నిర్ణయాలు తీసుకోవడం వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చాలా మంది చాలా సందర్భాలలో అనేవారు. ఆయన తొందరపాటుతనం ఈ సమాజంలో మార్పుతేవాలన్న ఆతృతవల్లే తప్ప మరొకటి కాదు. సమాజంలో మార్పు తేవాలి, అందుకు ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటే సరిపోదు, ప్రజలలో కూడా చైతన్యం తీసుకురావాలన్న తపనతో పనిచేసిన వ్యక్తి కనకనే, మార్పులు కోరుకొంటున్న మహానుభావుడు కనకనే ఆ విధమైన కొన్ని విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకొన్నారని మనవిచేస్తున్నాను పంచాయతీరాజ్ వ్యవస్థలో స్థానిక సంస్థలకు జీవం పోసిన వ్యక్తి. ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పించాలని ప్రయత్నం చేసిన వ్యక్తి ఆయన భారతదేశ చరిత్రలో ఎన్ని రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చినప్పటికీ బలహీనవర్గాల వారి పట్ల కేవలం మొసలి కన్నీరు కారుస్తూ, వారు రాజకీయాలలోకి రాకుండా ఒక పద్ధతి ప్రకారం అణచివేస్తూ వస్తున్న సందర్భంలో రామారావుగారు మొట్టమొదటిసారిగా వెనుక బడిన తరగతులవారికి రిజర్వేషన్లను కల్పించి వారికి అధికారంలో భాగస్వామ్యాన్ని కల్పించిన మహానుభావుడు. ఆయన తీసుకొన్న నిర్ణయం ఫలితంగానే ఆనాడు నేను కూడా జిల్లా పరిషత్ అధ్యక్షుడిని కాగలిగానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అలాంటి మార్పులు తెచ్చిన రామారావుగారు కేవలం రాజకీయవేత్త కాదు, సంఘసంస్కర్త అనీ, మనందరికీ రాజకీయంగా ఎంతో స్ఫూర్తిని కలిగించిన మహానుభావుడనీ మనవిచేస్తున్నాను. వా

రాజకీయంగా ఎన్ని రకాలైన విమర్శలు వచ్చినా రాజకీయాల గురించి పెద్దగా పట్టించుకోకుండా తనదైన ధోరణిలో ఈ సమాజాన్ని మార్చడానికి తన వంతు ప్రయత్నం చేసిన మహానుభావుడు ఆయన· 1982 వరకు కూడా ఎస్·సి·, ఎస్·టి లకు రిజర్వేషన్ ఉండేది అయితే ఆనాడు వున్న రాజకీయపార్టీలవారు ఎలాంటివారిని ఎంపికచేసేవారో మీరు ఆలోచించండి· కాని రామారావుగారు అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్·సి , ఎస్·టి అభ్యర్థులకు అవకాశం కల్పించడానికి వారి గురించి తెలుసుకొనేవారు· ఫలానావారు ఏమి చదువుకొన్నారు బ్రదర్ అని మమ్మల్ని అడిగి తెలుసుకొనేవారు· చదువుకొన్నవారు, సంస్కారవంతులు అయితేనే సమాజాన్ని అర్థం చేసుకొని రిజర్వేషన్ ద్వారా కలిగిన అవకాశానికి పరిపూర్ణత తేగలుగుతారు, రిజర్వేషన్‌కు అర్థం చెప్పగలుగుతారన్న తపనతో చదువుకొన్నవారికే టికెట్స్ ఇచ్చారు, వారికి వివిధ పదవులలో అవకాశం కల్పించారు· ఆ విధంగా బలహీనవర్గాలవారికీ, బడుగువర్గాల వారికీ అవకాశం కల్పించి వారిని సమాజంలో ఇంకా పైకి తీసుకురావాలన్న తపనతో పనిచేసిన వ్యక్తి ఆయన· కాబట్టే కేవలం మన రాష్ట్రంలోని వారే కాదు, యావత్ భారతదేశంలోని బలహీనవర్గాలవారంతా తాము ఒక పెద్ద దిక్కును కోల్పోయినట్లుగా దు:ఖిస్తున్నారు· అలాంటి మహానుభావుడు ఈనాడు మన మధ్య లేడు· ఆయన ఒక వ్యక్తి కాదు, ఒక వ్యవస్థ· ఆయన ఆశయాలకు కట్టుబడి ఈ వ్యవస్థను ముందుకు తీసుకువెళ్ళవలసిన బాధ్యత మనందరిపైనా ఉందని మనవిచేస్తున్నాను· ప్రజల్లో చైతన్యం తీసుకురానంతవరకూ ప్రణాళికలద్వారా ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినా ప్రయోజనం శూన్యమే, ఎవరి బాగోగుల గురించి మనం మాట్లాడుతున్నామో అలాంటి ప్రజానీకాన్ని వివిధ కార్యక్రమాల్లో భాగస్వాముల్ని చేయకపోవడంవల్లే అన్నీ ఫెయిల్ అవుతున్నాయన్న భావంతో ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలలో ప్రజల్ని భాగస్వాముల్ని చేసిన మహానుభావుడు రామారావుగారు· మన ముఖ్యమంత్రిగారు ఎన్·టి· రామారావుగారి ఆశయ సాధనకొరకే ప్రజల వద్దకు పాలన వంటి కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్లో చైతన్యం కల్పించడం జరుగుతోందని మనవిచేస్తున్నాను· చంద్రబాబుగారి నాయకత్వంలో ఎన్·టి· రామారావుగారి ఆశయ సాధనకు కృషి చేయడం జరుగుతోందని మనవిచేస్తున్నాను· కాని దురదృష్టవశాత్తూ బాధాకరమైన కొన్ని రాజకీయ పరిణామాలు ఏర్పడిన విషయం మీకు తెలుసు· చివరి దశలో నేను గానీ, అశోక్‌గజపతిరాజుగారుగానీ, ఎస్·వి· సుబ్బారెడ్డిగారుగానీ వారి దగ్గరకు వెళ్ళాం· ఆయన పెద్దాయన, ఆయనతో ఆలా చెప్పుకొన్నాం· బయట వున్న పరిస్థితుల గురించి వారికి చెప్పాం· మనం ఒక రకంగా అనుకొంటున్నాం, కాని ప్రజలలో మరో రకమైన భావం ఏర్పడుతోంది, ప్రజలంతా రామారావుగారి పట్ల విశ్వాసంతో ఓట్లు వేయడం జరిగిందని చెప్పాం· తెలుగుదేశం పార్టీకి ఓట్లు వచ్చింది రామారావుగారి పట్ల విశ్వాసంతో తప్ప కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక ఓట్లు. కావని మనవిచేస్తున్నాను·

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు)

మామీద నమ్మకంతో మా పార్టీ అభ్యర్థుల్ని 20 వేలు, 30 వేలు, 50 వేలు ఈ విధంగా అత్యధిక మెజారిటీతో మమ్మల్ని గెలిపించారు, ప్రజలు ఎంతో ఆశతో మావైపు

చూస్తున్నారు. వారి ఆశలు నెరవేర్చవలసిన బాధ్యత మనపై ఉంది. కాని పార్టీలో కొన్ని చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి. అందరినీ ఒకసారి పిలిపించి మాట్లాడితే బాగుంటుందని మేము వారికి చెప్పడం జరిగింది. కాని దురదృష్టవశాత్తూ తదుపరి ఏర్పడిన పరిణామాలు మీకు తెలుసు. ఏదిఏమైనా వారు సమాజంలో ఏ వర్గాలవారి కోసం అయితే తపించారో, ఆ వర్గాలవారికి సముచిత ప్రాతినిధ్యం ఇచ్చి, వారి బాగోగుల్ని చూసేంతవరకూ ఈ ప్రభుత్వాన్ని ఎవరూ ఏమీ చేయజాలరని మనవిచేస్తూ, ఆ మహానుభావుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, పేద ప్రజానీకమంతా అలాంటి మహానుభావుడికి నివాళులు అర్పిస్తోందని తెలియజేసుకొంటూ నాకు ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియ జేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- అధ్యక్షా, నా పేరు లేదు, నా మీద కోపం ఉంటే చెప్పండి. I have given my name first.

Mr. Speaker:- I will give you. It is my privilege. Please take your seat.

(Interruptions)

శ్రీ కె. విద్యాధరరావు:- ఎవరి పేర్లు ఉన్నాయో చెప్పండి. The House should know about it, because it has got its own repercussions.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- ప్రజలు మా వైపు ఉన్నారు. You can't decide our fate.

Mr. Speaker:- That is a different issue. I have got names with me.

శ్రీ హెచ్. అప్పయ్యదొర (టెక్కలి):- అధ్యక్షా, 1994 లో జరిగిన శాసనసభ ఎన్నికలలో అనంతపురం జిల్లాలోని హిందూపురం నియోజకవర్గం నుంచి, అదేవిధంగా శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలి నియోజకవర్గం నుంచి మన దివంగత నేత పోటీ చేయడం మనందరికీ తెలిసిన విషయమే. కాని తరువాత టెక్కలి స్థానానికి రాజీనామా చేసి అక్కడి నుంచి తన ప్రతినిధిగా నన్ను ఎంపికచేసిన విషయం కూడా తమకు తెలిసిందే. అందువల్ల వారికి సంబంధించినంతవరకూ టెక్కలి నియోజకవర్గ ప్రతినిధిగా నాకు ఒక ప్రత్యేకమైన బాధ్యత ఉందని మనవిచేస్తున్నాను. వారిని టెక్కలి నియోజకవర్గ ప్రజానీకం అత్యధిక మెజారిటీతో గెలిపించారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా వారు మెజారిటీ సంపాదించారు. 1952లో ఎన్నికలు ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకూ పార్లమెంట్ ఎన్నికలలో

అవుతేనేమి, శాసనసభ ఎన్నికలలోనైతేనేమి టెక్కలి నియోజకవర్గంలో ఎవరికీ అంత మెజారిటీ రాలేదు.

11.40 ఉ. ఈనాడు హిందూపూర్ నియోజకవర్గం ఖాళీ అయింది. టెక్కలి నియోజకవర్గానికి ఆయన ప్రతినిధిగా ఉన్న నాలాంటి వారికి ఏదో ఆఖరి దశలో అవకాశం ఇచ్చినందులకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆయన గురించి రెండు విషయాలు మనవి చేస్తాను. అరిష్టాటిల్ గురించి మనం చదువుకున్నాము. మార్క్స్ గురించి, లెనిన్ గురించి మనం చదువుకున్నాము. అదేవిధంగా చాలా మంది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సిద్ధాంత కర్తలు ఆనాడు సిద్ధాంతీకరించారు. అవి సర్వ జనీనము. సర్వ కాలీనము. ఆ సిద్ధాంతాలను కాదనడం లేదు. అమలులో కాస్త తేడా. కాని ఎన్.టి. రామారావుగారు దీనినంతటినీ క్రోడీకరించ చేశారు. ప్రాక్టికల్ సిద్ధాంత కర్త ప్రపంచంలో ఎవరయినా ఉన్నారా అంటే అది ఎన.టి. రామారావుగారు ఒక్కరే. ఈ సిద్ధాంతాలన్నీ కూడా ఒక గమ్యాన్ని చేరాయి. మానవుల మౌళిక హక్కులు పరిష్కారం చేయడమే కాకుండా సమాజంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను సాధ్యమైనంత వరకు తగ్గించో లేకపోతే నిర్మూలన చేయడానికో ఉద్దేశించబడిన సిద్ధాంతాలని మీకు మనవిచేస్తున్నాను. ఇది మన రాజ్యాంగంలో కూడా ప్రస్ఫుటిస్తున్న డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ ఆఫ్ స్టేట్ పాలసీ. ధనరాశులు ఒకరి చేతిలోనో కొంతమంది చేతిలోనో కేంద్రీకరించకూడదు. విత్తులున్న వ్యక్తుల చేతులలో, ఈ దేశంలో ఉన్న పెట్టుబడి అంతా కేంద్రీకరించకుండా ఉండడానికి మన రాజ్యాంగంలో కూడా ఇది నిర్దేశించారు. కాని ఎన్.టి. రామారావుగారు ఈ మౌళిక సిద్ధాంతాల పరిష్కారం కోసం అన్నార్తులకు అన్నం పెట్టారు. త్రాగడానికి మంచినీళ్ల కోసం బావులు, బోర్ల కోసం ప్రయత్నం చేశారు. తల దాచుకోవడానికి శాశ్వత గృహ నిర్మాణ పథకం చేపట్టారు. అంతేకాకుండా ఇతర సంక్షేమ కార్యక్రమాలు కూడా పేద బడుగువర్గాలకు, బలహీనవర్గాలకు సంబంధించినంతవరకు, వెనుకబడిన తరగతులకు సంబంధించినంత వరకు ఉండాలన్న లక్ష్యంతో ఆయన సిద్ధాంతాల గమ్యాన్ని ఆయన ప్రాక్టికల్‌గా అమలు చేసిన వ్యక్తి, శ్రీ ఎన్.టి. రామారావుగారిని మనవి చేస్తున్నాను.

దురదృష్టవశాత్తు ఈనాడు నివాళులర్పించే సందర్భంలో కొన్ని అపశ్రుతులు రావడం విచారకరం. ఎన్.టి. రామారావుగారి మరణానికి ఎవరు కారకులు అన్న విషయం చర్చ చేయడం కాదు. చర్చ పూర్తిగా భిన్నమైనది. అందుకని మీ అందరికి మనవిచేస్తున్నాను. ఎటువంటి దురదృష్టకరమైన సంఘటనలు ఇందులో ప్రవేశపెట్టకుండా ఒక జాతీయ నాయకుడు, ఒక మహనీయుడు పేదల పెన్నిధి, నేను ముందే మనవిచేసినట్లుగా ఈ సిద్ధాంతాలన్నీ కూడా క్రోడీకరించి ప్రాక్టికల్ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టిన మహావ్యక్తికి నివాళులు అర్పించే సందర్భంలో ఎలాంటి అపశ్రుతులు వచ్చినా ఆయన ఆత్మ క్షోభిస్తుందని మనవి చేస్తున్నాను.

ఎన్ టి. రామారావుగారి ఆశయాలకు సిద్ధాంతాలకు అందరూ అంకితమన్నారు. చాలా సంతోషం. మేము కాదని చెప్పం. తెలుగుదేశం పార్టీ వారు, కాంగ్రెసు పార్టీ వారు

ఎవరయినా ఆయన ఆశయాల కోసం మేము బద్ధకంకణులమయ్యి ఉండి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంలో ఒక విషయం మనవిచేస్తాను. 17 నుంచి 22 తేదీ వరకు ఆయన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు పర్యటన చేయడం జరిగింది ఈ పర్యటన సందర్భంగా 23వ తేదీన నా ఇంటికి రావడం జరిగింది. కొన్ని దురదృష్టకర సంఘటనలు జరిగినా ఆయన జీవితం ఆఖరిలో జరిగిన విషయాలు చెప్పదలచుకున్నాను ఆయన లక్ష్యసిద్ధికోసం మీరు వాస్తవంగా కంకణ బద్ధులై ఉంటారని ప్రత్యేకంగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను ఆనాడు ఆయన రాష్ట్ర మంత్రిగా ఉండడమే కాకుండా చాలా ముఖ్యమైన శాఖలను రెవిన్యూ, ఆర్థిక శాఖలను చూస్తున్నారు అదే విధంగా హోం మినిస్టరుగా ఉన్నవారు ఇప్పుడు ఆరోగ్యశాఖా మాత్యులుగా ఉన్న మాధవ రెడ్డిగారు, ఎంతోమంది అధికారులు, అనధికారులు కాకుండా కొంతమంది మంత్రులు కూడా వచ్చారు. ఎన్.టి. రామారావుగారు స్థాపించిన 100 పడకల ఆసుపత్రిని ఆపవద్దు. నేను ఎన్.టి. రామారావుగారు జీవితంలో ఆఖరి వరకు, చివరి వరకు వారితో ఉన్నందుకు గర్విస్తున్నాను. దీనిని ఆసరాగా తీసుకుని ఇంకోరకమైన ఉద్దేశ్యంతో దీనిని మాత్రం మీరు పోస్ట్‌పోన్‌చేయవద్దు. దానికి అక్షింతలు వేసిన వారితో ఇక్కడున్న మిగతా మంత్రులు, ముఖ్యమంత్రిగారు అందరూ పార్టిసిపేట్ చేశారు. ఒక లక్షా 92 వేలతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయండి. అదేవిధంగా మీ అందరికీ మనవి చేస్తున్నాను. ప్రక్కన ఉన్న నందిగామలో హరిజన, గిరిజన పేద బాలికల కోసం రూ.46 లక్షలకు జి.ఓ.పాస్ చేయవలసి వచ్చింది. పాస్ చేశారు. వారి టైం లోనే జీ.ఒ. కూడా అయిపోయింది కాని దానిని కూడా ఇంతవరకూ చేపట్టకపోవడంతో ఎన్.టి.ఆర్.ను విస్మరించినవారవుతున్నారేమో అనే ఒక ఆవేదన నాలో ఉన్నది. అటువంటి డౌట్ కూడా ఉంది. ముఖ్యమంత్రిగారు క్లారిఫై చేయాలి. వారి ఆశయ సిద్ధి కోసం మీరు అంకితమైనప్పుడు అంతే కాదు ఎన్నోసార్లు ముఖ్యమంత్రిగారి సమక్షంలో చెప్పారు. ముఖ్యమంత్రిగారు ప్రజల వద్దకు పాలనలో ఉన్నప్పుడు శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశం జరుగుతున్నప్పుడు రామారావుగారు ఉపన్యాసం ఇచ్చి వెళ్ళిపోయారు. చంద్రబాబునాయుడుగారు సమీక్ష చేస్తారని చెప్పి వెళ్ళిపోయారు. వారికి ఒకసారి ఆ సందర్భం జ్ఞాపకం చేస్తున్నాను. సమీక్షలో లేచి చెబుతూ ఇది ఎన్.టి. రామారావుగారి నియోజకవర్గం ఈ నియోజకవర్గానికి ఎప్పుడూ ఎలాంటి లోటు జరగదు అన్ని కార్యక్రమాలు మేము తప్పకుండా చేస్తామని చెప్పారు. ఇప్పుడే నాగేశ్వరరావుగారిని అడిగాను. 516 ఇళ్ళు ఇచ్చారని అన్నారు. ఏ కారణం చేతనో 377 ఇళ్ళు మాత్రమే ఎన్.టి.ఆర్. ప్రతినిధికి ఇచ్చారు. దానికి కారణం మాకు అర్థం కావడం లేదు. ఇటువంటి వివక్షత చంద్రబాబు నాయుడుగారు చూపించరని అనుకుంటున్నాను. కాని కొంతమంది వ్యక్తుల చెప్పుడు మాటలు విని వారేమయినా ఆ విధంగా ప్రవర్తించారో తెలియదు. ఎన్.టి.ఆర్. ఆశయ సిద్ధి కోసం ప్రత్యేకంగా టెక్కలి నియోజకవర్గం ప్రతినిధిగా ఇక్కడ నేను ఉన్నాను. వారందరూ కూడా బ్రతికే ఉన్నారు. దయచేసి మీ అందరికీ మనవిచేస్తున్నాను. ఈ విషయంలో మీరు ఆలోచన చేయండి. త్రికరణ శుద్ధిగా ఆయన ఆశయాలకు కట్టుబడి ఉంటామని ముఖ్యమంత్రిగారు ఇప్పుడే చెప్పారు. వాస్తవంగా, త్రికరణ శుద్ధిగా కట్టుబడి

ఉంటే ఆయన వేసిన కనీస పునాది రాళ్లను సమాధి రాళ్ళుగా చేయకుండా ఉండి వారి ఆశయాలకు అంకితం కావాలని మనవిచేస్తున్నాను.

(బెల్)

చాలామందికి చాలా టైం ఇచ్చారు. మేమంటే మీకు ఎందుకో ప్రత్యేకమైన అభిమానం అందుకే బెల్ కొడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ — ఇంకా చాలా మంది మాట్లాడాలి. కన్‌క్లూడ్ చేయండి

శ్రీ హెచ్ అప్పయ్య దొర:— అధ్యక్షా, ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని యధాతధంగా అంగీకరించడమే కాకుండా దివంగతి నేతకు వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి నా ధన్యవాదాలు తెలియ జేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి రామయ్య (నిడుమోలు) — అధ్యక్షా, ఎన్ టి రామారావుగారు ఒక విశిష్టమైన వ్యక్తి. ఆయనలో ఆవేశం, పట్టుదల, కఠినమైన క్రమశిక్షణ ఉట్టిపడుతూ ఉండేది. ఆయన ఎప్పుడు ఆవేశంగా మాట్లాడినా, ఆ ఆవేశంలో కాంగ్రెస్‌ను వ్యతిరేకత అన్నది ఉట్టిపడుతూ ఉండేది. ఆయన అనుకున్న మాట చెప్పదలచుకున్న విషయం ఎటువంటి దాపరికం లేకుండా ఎదుటి వాళ్ళు ఈ మాట చెబితే ఏమనుకుంటారో అనేది లేకుండా కుండబద్దలు కొట్టినట్లు చెప్పే తత్వం ఎన టి ఆర్‌లో ఉంది దరిద్రాన్ని పూర్తిగా నిర్మూలించేది కాకపోయినా పేదలకు కాస్త ఊరట, ఉపశమనం కల్గించే సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలుపరచిన నాయకులు. రైతాంగం బాధలను తొలగించడానికి,
11.50 ఉ వారికి ప్రయోజనం చేకూర్చడానికి ఎక్కువ పంపుసెట్లకు విద్యుత్ యివ్వడం కూడా వీరి కాలంలోనే జరిగింది. ఆ విధంగా రైతాంగం యొక్క ధాన్యం ఉత్పత్తికి వారు దోహదపడ్డారు. ఆయన ప్రజల పట్ల పూర్తి విశ్వాసం కలిగిన నాయకుడు. మండల్ వ్యవస్థ ప్రారంభించేప్పుడు వారితో నేను మాట్లాడుతున్న సందర్భంలో ఇద్దరు శాసనసభ్యులు వచ్చి ఈ గ్రామాన్ని తీసి ఆ మండలంలో పెట్టాల అన్నా అని చెబితే ఎలా పెడతాము, సాధ్యం కాదు, అక్కడ మనలను బలపరిచే వారు వుండవచ్చు కానీ ఓట్లు అనేవి ఇలాంటి పద్ధతులలో రావు, మనం చేసే పనులు, చెప్పే మాటలు, మన ప్రవర్తన మీద ఆధారపడి ప్రజలు మనకు ఓటు వేస్తారు. అలాంటి పద్ధతులు మనం అవలంభించాలి తప్ప ఈ గ్రామాన్ని అటు, ఆ గ్రామాన్ని ఇటు మార్చినందువల్ల కాదని, ప్రజల పట్ల విశ్వాసం కలిగే కృషి వుండాలని చెప్పి వాళ్లను పంపించారు ఏ విధంగా చూసినా ఆయన నటనా జీవితం కానీ, రాజకీయ జీవితం కానీ అది ఒక సంస్థ. అందులో మంచి చెడులు రెండు వున్నాయి. ఆ మంచి అనే దానిని మన భావితరాలకు పాఠాలుగా తీసుకోవలసిన అవసరం

వున్నది. అలాంటి రాజకీయ గొప్ప నాయకుడు మనకు చిరస్మరణీయుడు. ధన్యజీవి. అలాంటి ధన్యజీవికి మన గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి, బంధు మిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):- అధ్యక్షా, మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు శ్రీ నందమూరి తారకరామారావుగారి మరణ సందర్భంగా ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు మనం జ్ఞాపకం చేసుకోవడం మంచిదనే అభిప్రాయం నాకు వున్నది. అందరు గౌరవసభ్యులు చెప్పారు. సినిమారంగంలో విశ్వవిఖ్యాత నట సామ్రాట్ అనే బిరుదు సంపాదించారు. రావణుడు, భీముడు, కృష్ణుడు,. సుయోధనుడి పాత్రలు వేశారు. అలాగే టైగర్ రాముడు, శభాష్‌రాముడు, దొంగరాముడు పాత్రలు వేశారు. సమాజంలో వివిధ దృక్పధాలలో వున్న సమస్యలను అర్థం చేసుకుని పాత్ర రూపకంగా సినిమాలలో ప్రవేశపెట్టిన వ్యక్తి ఎన్.టి. రామారావుగారు అనే విషయం మనం మరవడానికి వీలులేదు. ఆయన 40 సంవత్సరాలు నట జీవితంలో నటించి ఆంధ్రదేశ ప్రజానీకంలో కులానికి, మతానికి, అతీతంగా పిన్నలలో మొదలుకుని పెద్దలు వరకు కూడా విశిష్టమైన స్థానం సంపాదించారనే విషయం గుర్తు పెట్టుకోవాలి. ఆయన విశిష్టస్థానం సంపాదించు కోబట్టే 1982వ సంవత్సరంలో పార్టీ స్థాపించి 1983వ సంవత్సరం జనవరి 9వ తారీఖున ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు అంటే ఆయనకున్న ప్రజా ఆకర్షణ గల శక్తి వల్ల అనే విషయం మనం మరచిపోకూడదనే మాట మనవిచేస్తున్నాను. ఆయన ఆవేశం కలిగిన వ్యక్తి అని మిత్రులు చెప్పారు. ఆయన నమ్మిన సిద్ధాంతానికి ఆయన కార్యక్రమాలకు ప్రజలు ఏమి అనుకున్నా ప్రజలు వ్యతిరేకించినా, శాసనసభ్యులు వ్యతిరేకించినా, కూడా అమలుపరచాలన్న పట్టుదల, సాహసం, ధైర్యం గల వ్యక్తి ఎన్.టి. రామారావు అనే విషయం మనవిచేస్తున్నాను. 1983వ సంవత్సరం తరువాత ఉద్యోగస్థుల వయోపరిమితిని 58 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలకు తగ్గించగలిగిన ధైర్యశాలి ఎవరు అని అంటే అది మన కీర్తిశేషులు ఎన్.టి. రామారావుగారికి సరిపోయిందనే మాట నేను మనవి చేస్తున్నాను. ఆ విధంగానే ఎంత కాలంగా వున్న విలేజ్ ఆఫీసర్ల వ్యవస్థను కూలంకషంగా కూకటివేళ్లతో తొలగించిన ఘనత ఎన్.టి. రామారావుగారికే దక్కిందని ఎందుకు చెబుతున్నానంటే ఇది క్రిటిసిజమ్ కాదు. ఆయన ఒక నిర్ణయానికి వచ్చినప్పుడు సిద్ధాంత పరంగా అమలుపరచాలన్న పట్టుదల గల మనిషని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రి అయిన తరువాత కూడా ఆ నటనా ప్రభావంతో వివేకానంద వేషం వేశారు తరువాత సర్వం త్యాగం చేసి ఒక్క రూపాయి జీతంతోటి ఈ ఆంధ్రదేశాన్ని పరిపాలించారని మనవిచేస్తున్నాను ఆస్తులన్నీ కూడా ఆయన కుమారులు, కుమార్తెలు, అల్లుళ్ల పేరు మీద వ్రాసి సర్వసంగ పరిత్యాగిగా ఆంధ్రదేశంలో చెలామణి అయిన విషయం కూడా మనవిచేస్తున్నాను. అనేక కార్యక్రమాలు చేశారు. అదే వారిలో వున్న గొప్పతనం. మద్యపాన నిషేధం పెట్టాలనేది, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుపరచాలని, 50 రూపాయలకు హార్స్‌పవర్ పేద రైతాంగానికి యివ్వాలనేది నా మ్యానిఫెస్టో. ఇక వేరే

మ్యానిఫెస్టో లేదని 1994వ సంవత్సరంలో చెప్పిన వ్యక్తి అని మనవిచేస్తున్నాను ఎందుకు చెబుతున్నాను అంటే ఆయన చేయదలచుకున్న పని చేయగలిగే శక్తి సామర్థ్యాలు వున్న మనిషి. ఒక విషయం మాత్రం తమ దృష్టికి తీసుకురావాలి. మన శాసనసభ్యులు కూడా ఆలోచించాల్సిన విషయం. ఐ మె బి రాంగ్, సబ్జక్ట్ టు కరెక్షన్ ఒక విషయం చెప్పదలచాను. దేశ నాయకుడు ఇంత బ్రహ్మాండమైన కీర్తి ప్రతిష్టలు వున్న మనిషి, మహానాయకుడు అని చెప్పాము. మరి ఆంధ్రదేశంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన పునాది. ఆయన లేనిది ఆంధ్రదేశ అభివృద్ధి లేదని చెప్పిన శాసనసభ్యులము, పార్టీ వారికి సంబంధించినంత వరకు ఎందుకు ఆయనను తొలగించవలసి వచ్చిందనేది ఆంధ్రదేశంలోని ప్రజానీకానికి చెప్పవలసిన అవసరం వారి పార్టీ మీద వున్నదని మనవిచేస్తున్నాను. ఇది అపార్థం చేసుకోరని అనుకుంటున్నాను. ఆయన మరణాన్ని చంద్రబాబునాయుడుగారు, ఆ పార్టీలో వున్న మంత్రులు కానీ, లేకపోతే ఎన్.టి. రామారావుగారి వర్గంలో వున్న శాసనసభ్యులు కానీ, రాజకీయం చేసి ఆయన మరణానంతరం లబ్ధి పొందాలని ప్రయత్నం చేయడం చాలా దురదృష్టకరమైన విషయమని మనవిచేస్తున్నాను. సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పుడు వారి యొక్క వ్యక్తిగతమైన విషయాలను సభ దృష్టికి తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ శాసనసభను కలుషితం చేయవద్దని మనవిచేస్తున్నాను. కానీ ఒకరి మీద ఒకరు దుమ్మెత్తి పోసుకోమని చెప్పే అలవాటు నాది కాదు. అలాంటి పరిస్థితులు శాసనసభలో మరల రిపీట్ గాకుండా ముందు మాట్లాడబోయే సభ్యులు కూడా రిపీట్ చేయకుండా ఆయన మీద వారందరికీ గౌరవం, విశ్వాసం వుంటే సంతాప తీర్మానాన్ని బలపరచాలని తెలుపుతూ వారి కుటుంబానికి, వారి సతీమణికి హృదయపూర్వకమైన సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

12 00 మ. శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- అధ్యక్షా, తెలుగుజాతి కన్న ఒక ఆణిముత్యం శ్రీ నందమూరి తారకరామారావుగారు. మా అందరికీ, మనందరికి ఆయన రెండు విషయాలలో స్ఫూర్తినిచ్చారు. "సమాజమే దేవాలయం. పేద ప్రజలే నా దేవుళ్లు. కుల, మత, వర్గ వైషమ్యాలు లేని, కూడు, గూడు, గుడ్డ అందించగల సంక్షేమ రాష్ట్రమే నా లక్ష్యం.' అని ఆయన చెప్పడమే కాకుండా, చివరి క్షణం వరకు దాని కోసమే కృషి సల్పిన మహామనీషి శ్రీ రామారావుగారు. మద్రాసీయులుగా పిలవబడుతున్న తెలుగువారికి, ప్రత్యేక ప్రతిపత్తిని ఆయన కల్పించి, తెలుగువారంటే రామారావుగారే అన్న స్థాయికి ఆయన తీసుకు వెళ్ళారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి కీర్తి బావుటాను ఎగురవేసిన మహనీయుడు శ్రీ నందమూరి తారక రామారావుగారు. ఆనాడు సినిమారంగంలో సినిమా కళాకారునికి గౌరవం లేని పరిస్థితులు, విశృంఖల విధానాలు వుండగా, వాటిని మార్చి చలనచిత్ర రంగంలో కూడా క్రమశిక్షణ నేర్పిన మహామనిషి ఆయన. చలనచిత్ర రంగాన్ని ఒక మలుపు తిప్పి, ఒక గ్యారంటీ కల్పించి, ఒక విధాన రూపకల్పన చేసిన వ్యక్తి ఆయన. ఆయన నటించిన పాత్రలకు ఆయనే రూపశిల్పి కూడా. భగవంతుడంటే యిలా వుంటాడు. కృష్ణుని పాత్ర, శ్రీరాముని పాత్ర, రావణాసురుని పాత్ర, సుయోధనుని పాత్ర మొదలైన పాత్రలను పోషించి ఆయా పాత్రలు ఫలానా విధంగా వుంటాయని ప్రజలకు చూపించిన ఒక

గొప్ప కళాకారుడు శ్రీ రామారావుగారు. దక్షిణ భారతదేశంలో సినిమాలలో రామారావుగారిని పౌరాణిక పాత్రల్లో చూసి, దేవుడంటే యిదే విధంగా వుంటాడని చెప్పి, ఆయన ఫోటోలు పెట్టుకొని పూజిస్తున్న కుటుంబాలు ఈనాటికీ లక్షలాదిగా వున్నాయని మనవిచేస్తున్నాను. తూర్పుగోదావరి జిల్లాలో శ్రీకృష్ణుడి రూపంలో వున్న యన్.టి. రామారావుగారి విగ్రహాన్ని పెట్టుకొని దేవాలయాన్ని కట్టిన విషయం ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. చలనచిత్ర రంగంలో ఆయన నటించని పాత్ర అంటూ లేదు. బహుశా యింత వైవిధ్యం గల పాత్రలలో నటించిన నటుడు ప్రపంచంలో మరెక్కడా లేడని నేను అనుకుంటున్నాను. ఒకే చలన చిత్రంలో హీరోగా, విలన్‌గా భిన్నమైన పాత్రలను నటించి మెప్పించిన ఒక మహా కళాకారుడు రామారావుగారు. తాను చలనచిత్రరంగంలో నేర్చుకున్న విధానాలను, ఆ పాత్రలో లీనమై, తదాత్మ్యంతో ఏదైతే తెలుసుకున్నారో, దాన్ని రాజకీయరంగంలో ప్రవేశించిన తరువాత కూడా, కష్టసుఖాలను తెలుసుకున్న వ్యక్తిగా ప్రజల మేలు కోసం ఉపయోగించిన ఒక మహాశక్తి శ్రీ రామారావుగారు.

ఈనాడు యిక్కడ, శాసనసభలో ప్రవేశపెట్టిన సంతాప తీర్మానం విషయంలో మేమేదో రాజకీయం చేయాలని అనుకోవడం లేదు. ఆ వుద్దేశం మాకు లేదు. నేను ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారిని ఒక విషయం అడగదలచుకున్నాను. అంతటి మహావ్యక్తి మరణించిన తరువాత, ప్రపంచ వ్యాప్త ఖ్యాతినార్జించిన మహావ్యక్తి మరణించినప్పుడు ముఖ్యమంత్రిగారు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేసి వుంటే బాగుండేది. ఈనాడు చేయడం కాదు. అనేక రాష్ట్ర శాసనసభలు ఇప్పటికే తీర్మానాలు చేశాయి. ఇప్పుడు మనం పెట్టు కొన్నాము. ఆనాడే ప్రత్యేకంగా శాసనసభ సమావేశం పెట్టి తీర్మానం చేసినా ఎవరూ తప్పు పట్టేవారు కాదు, హర్షించే వారు. ఆ విధంగా చేయకపోవడం మనం చేసిన తప్పు. కుల, మత, వర్గ వైషమ్యాలకు వ్యతిరేకంగా ఆయన పని చేశారు. యన్.టి. రామారావుగారి వారసులం అని అనుకున్నప్పటికీ ఆయన కేవలం మాకు మాత్రమే చెందిన వ్యక్తి కాదు. ఆయన సమాజానికి చెందిన వ్యక్తిగా మరణించారు. ఆయనకు నివాళిని సరి అయిన సమయంలో యివ్వలేకపోయామనేది నా బాధ. ఆయనను గురించి కొందరు రకరకాలుగా మాట్లాడవచ్చు. ఒక నాయకుడు సిద్ధాంతబద్ధంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపడు తున్నప్పుడు దాన్ని తాత్కాలికంగా వ్యతిరేకించవచ్చు. తప్పు పట్టవచ్చు. కానీ ఆ మహా మనీషి తీసుకున్న నిర్ణయాలే ఈనాడు శిరోధార్యాలై, అందరూ ఆచరణయోగ్యమని చెబుతున్నారంటే, ఆయన చేసింది తప్పా, ఒప్పా అనేది తెలుస్తోంది. ఇది అందరూ ఆలోచించవలసిన విషయం. అధ్యక్షా, ఈ సందర్భంగా రెండు విషయాలు తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఆనాడు రామారావుగారు జిల్లాలలో చైతన్య యాత్రల ద్వారా పర్యటించినప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. కొన్ని కార్యక్రమాలు చేశారు. ఆనాడు రెసిడెన్షియల హాస్టల్స్ ఎంత అధ్వాన్నంగా వుండేవో మనందరికీ తెలుసు. రెసిడెన్షియల్ స్కూల్స్, జూనియర్ కాలేజెస్‌ను ఏర్పాటు చేయాలని రామారావుగారు నిర్ణయం తీసుకొని అమలు చేసి

అదే విధానాన్ని కేంద్రప్రభుత్వం కాపీ కొట్టి నవోదయ పాఠశాలలను పెట్టిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆనాడు విమర్శించారు. ఆందోళన చేశారు. సోదరీమణి ప్రతిభాభారతి ఆనాడు వుండే వుంటారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయం వల్ల పేద, బడుగువర్గాల ఉద్ధరణకు ఖర్చు చేసిన ప్రతి పైసా సద్వినియోగమై, లక్షలాదిమంది పేద వర్గాల విద్యార్థినీ, విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణతను సాధించి ప్రయోజనం పొందారు. రామారావుగారి ముందు చూపువల్లనే యిది సాధ్యమైందనే విషయం గమనించ వలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా తెలుగు విశ్వవిద్యాలయం పెట్టి .....

(బెల్)

అధ్యక్షా, సీనియర్ మెంబర్ ఆఫ్ ది పార్టీగా ఆయనతో వున్న అనుబంధం పంచుకోవడం కోసం అవకాశం యివ్వండి. నా ఆవేశాన్ని, ఆవేదనను అర్థం చేసుకోండి.

ఓపెన్ యూనివర్సిటీని – సార్వత్రిక విశ్వవిద్యాలయం – శ్రీ రామారావుగారు ప్రారంభించగా, అదే విధానాన్ని కేంద్రం కూడా స్వీకరించి సెంట్రల్ ఓపెన్ యూనివర్సిటీని ప్రారంభించి, మన రామిరెడ్డిగారిని తీసుకువెళ్ళి అక్కడ పెట్టి దేశ వ్యాప్త సర్వీస్‌ను యిచ్చింది అంటే, రామారావుగారి ఆలోచనా విధానం ఏ విధంగా దేశాన్ని ప్రభావితం చేసిందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అందరూ చెప్పింది, నేను కూడా మరలా మరలా చెప్పడం మాకు యిష్టం లేదు.

రెండు రూపాయలకు కిలో బియ్యం, పక్కా గృహనిర్మాణానికి సంబంధించి రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. ఆనాడు పక్కా గృహాల కొరకు తాత్కాలికంగా రెండు వేల రూపాయలో రూ. 16 వందలో ఖర్చు చేయడం, లోపభూయిష్టమైన విధానాలవల్ల అవి నిర్మాణం కాకపోవడం జరుగుతూ వుండేది. ఈ రాష్ట్రంలో ఒక నిర్దిష్ట విధానాన్ని రూపొందించి 11 లక్షల పక్కా గృహాలు నిర్మించి, కేంద్ర ప్రభుత్వం కూడా ఆ పథకాల మీదకు దృష్టిని సారించి నిధులు కేటాయించే విధంగా చేశారంటే, రామారావుగారికి పేద ప్రజానీకం మీద, దేశ ప్రజల మీద ఉన్న అభిమానానికి ఇది నిదర్శనమని మనవిచేస్తున్నాను ఈ సందర్భంగా చిన్న ఉదాహరణ చెబుతాను. జిల్లాల్లోమేము పర్యటన చేస్తున్నప్పుడు, ఒక చేనేత కార్మికుడు వచ్చి తాము చేసిన బట్టలను ఆప్కోవారు కొనడం లేదని, బట్టలు మిగిలి పోతున్నాయని తాము నష్టపోతున్నామని చెప్పినప్పుడు, 1983 చివరలో – నేను ఆ కార్మికుడిని ముఖ్యమంత్రిగారి దగ్గరకు తీసుకువెళ్ళాను. చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవలసిందేనని, పేదవారికి సబ్సిడీతో సగం ధరకు బట్టలు యిచ్చే కార్యక్రమం అమలు చేస్తే పేదవారికి సగం ధరకు బట్టలు లభ్యం కావడమే కాకుండా, చేనేత కార్మికులకు పని, ఉపాధి కూడా దొరుకుతుందని, అక్కడికక్కడే నిర్ణయం తీసుకొని అమలు చేశారు.

మహిళా విశ్వవిద్యాలయం కానివ్వండి, వైద్య విధాన పరిషత్ కానివ్వండి, ట్యాంక్ బండ్ పైన నెలకొల్పిన తెలుగువెలుగుల విషయంలో కానివ్వండి ఎన్నో విమర్శలు వచ్చాయి.

డబ్బును దుర్వినియోగం చేస్తున్నారని దూషించారు. బుద్ధుడి విగ్రహం కానివ్వండి. తెలుగువెలుగుల మూర్తులు కానివ్వండి తెలుగు జాతికి గర్వకారణంగా మిగిలాయి. ఆయనకు దూరదృష్టి లేకపోతే యిదంతా సాధ్యమేనా అనే విషయం ఆలోచించండి. పోలీసు అకాడమీ పెట్టినా, జ్యుడిషియల్ అకాడమీ పెట్టినా, ఆయన ఆలోచనా విధానం ఈ వ్యవస్థను మార్చాలనేది. రాజకీయాల్లో విలువలు వుండాలని ఆయన చెప్పారు. రాజకీయాల్లో విలువలు వుండాలి. నీతినిజాయితీలు వుండాలి. పదవుల కోసం, పదవుల ద్వారా చేకూరే ప్రయోజనాలకోసం, సంపదకోసం రాజకీయాలు వుండకూడదనేది రామారావుగారి సిద్ధాంతం. ఆ సిద్ధాంతం కోసం రామారావుగారు బలి అయ్యారు. నేను స్పష్టం చేస్తున్నాను. ఏ విలువల కోసం, రాజకీయాల్లో విలువలు ఉండాలని ఆయన పాటుపడ్డారో వాటికోసం ఆయన బలియైనారు. రాజకీయం అంటే సమాజ సేవ. దోపిడీ విధానం కాదు అని ఆయన అనడమే కాకుండా ఆ సిద్ధాంతాల కోసం నిలబడ్డారు. ఆ సిద్ధాంతాలు నచ్చని వారి కార్యక్రమాలకు ఆయన బలి అయ్యారనే విషయం స్పష్టం చేయదలచుకున్నాను. ఈనాడు ఎవరు వారసులో, ఎవరు సాంస్కృతిక వారసులో, ఎవరు రాజకీయవారసులో యిక్కడ చర్చించవలసిన అవసరం లేదు. ఆయన ఈ రాష్ట్ర ప్రజలకు యిచ్చింది చైతన్యం. అణగారిన అట్టడుగువర్గాల వారికి ఆయన చైతన్యం నేర్పించారు. రేపు ప్రజలే నిర్ణయిస్తారు ఎవరు నిజమైన రాజకీయవారసులో, ఎవరు సాంస్కృతిక వారసులో.

చివరగా ఒక మాట చెబుతాను. ఆయన విశ్వాసం ఒకటే. అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలే సుమా. ఆయన ప్రజలను నమ్ముకున్నారు. ప్రజల దగ్గరకు వెళ్ళాలనుకున్నారు. అందుకోసం దెబ్బతిన్న బెబ్బులి పులిలాగా, తగిలిన గాయాన్ని మాన్చుకొని ప్రజల దగ్గరకు వెళ్ళాలనుకున్న మహానాయకుడు అవమానభారంతో అకాల మరణానికి గురి అయినారు.

1982 ఆగష్టులో, తుఫాను భీభత్సం సృష్టించినప్పుడు, ఎసి రూములో వుండ వలసిన మహామనీషి, తుఫాను భీభత్సంగా వున్నందున ఆగిపోదామని చెప్పినా లెక్క చేయకుండా పెనుతుఫానులో ప్రయాణించి, ప్రజలను చైతన్యవంతులను చేసి, అడ్రసు లేని వ్యక్తులకు అడ్రసు కల్పించిన మహామనిషి శ్రీ యన్.టి. రామారావుగారు. ఆయన అంతిమ లక్ష్యం అందరికీ తెలుసు. నేను చెప్పవలసిన పనిలేదు. ఆయన ఆఖరి దశలో ఊహించి చెప్పారు. టి.వి. యింటర్వ్యూలో, ఆడియో, వీడియోలలో కూడా ఆయన తన ఆలోచనలను గురించి చెప్పారు. ప్రజలే నిర్ణయిస్తారు తప్పెవరిదో, ఒప్పు ఎవరిదో ఆయన సభలో లేకుండా పోవడానికి కారణం ఏమిటో. నేను చివరిగా మనవిచేస్తున్నాను ఒక మహా మనిషిని మనం పోగొట్టుకున్నాము. ఆయన ఈ తుచ్ఛ రాజకీయాల్లోకి రాకుండా వుంటే 110 సంవత్సరాల కాలం బ్రతికే క్రమశిక్షణాయుత జీవితం కలిగిన మహామనిషి ఆయన. రాజకీయాలకు ఆయన బలి అయ్యారనే నా ఆవేదనను తెలుపుకుంటూ, రాజకీయాలను నమ్ముకొని తన సర్వస్వం ధారపోసిన రామారావుగారికి, అన్నగారికి, మనశ్శాంతి కలగాలని ప్రార్థిస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

12.10 మ. శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, కీర్తిశేషులు ఎన్.టి. రామారావుగారు ఆంధ్రరాష్ట్రమే కాకుండా, యావత్ భారతదేశంలో విశిష్టమైనటువంటి స్థానాన్ని అలంకరించి, ప్రజాస్వామ్యంలో వేగుచుక్కలాగా దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కూడ తన వెలుతురును వెదజల్లినటువంటి మహోన్నతమైన వ్యక్తిగా చెప్పడానికి ఆనందిస్తున్నాను, గర్విస్తున్నాను.

ఏదయితేనేమి, ఎంతటివాడైనా మానవమాత్రుడే కదా ఆయన కాలమాన పరిస్థితులలో వచ్చినటువంటి ఆరోగ్య, అనారోగ్య పరిణామాలకు ఆయన గురి కావలసి వచ్చింది. బలి కావలసి వచ్చింది, పోరాడవలసి వచ్చింది. భారతదేశంలో ఇప్పటికి 46 సంవత్సరాల రాజ్యాంగబద్ధమైన, నియమబద్ధమైన ప్రజాస్వామ్యాన్ని నిర్వహించుకొంటున్నాం భారతీయులు అత్యంత గర్వించవలసిన స్థితిలో ఉన్నాం. ఈ ప్రజాస్వామ్యం కొరకు 40వ దశకంలో ఉద్యమం ప్రారంభించి, 50వ దశకంతో రాజ్యాంగబద్ధమైన పరిపాలన ప్రారంభమై, 20, 30 సంవత్సరాలపాటు ప్రయాణం చేసిన తరువాత, రాజకీయాల్లో అపశ్రుతులు ప్రారంభమైన సందర్భంలో, ధనార్జనవర్గాలు, పెట్టుబడిదారీ వర్గాలు, భూస్వామ్య వర్గాలు ప్రజాస్వామ్యాన్ని తమ స్వార్థప్రయోజనాల కొరకు మార్చే ప్రక్రియలో బాగా చోటు చేసుకొంటున్న సందర్భంలో, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన అనేకానేక త్యాగాలు బలైపోతున్న సమయంలో దేశం యొక్క స్వాతంత్ర్య పోరాటాలు, ప్రజాతంత్ర లక్ష్యాలు, సామ్యవాద సిద్ధాంతాలలో నిమిత్తం లేని స్వార్థపర శక్తులు రాజకీయాల్లో చోటు చేసుకొని, ప్రయాణం చేసి, రాజకీయాలను కలుషితం చేస్తున్న సందర్భంలో, 80వ దశకంలో యావత్ భారత జాతి ఒక విధంగా ఆలోచిస్తున్న సమయంలో, ఆంధ్రదేశంలో కూడ ఒక దారి, తెన్ను లేని సందర్భంలో ఆంధ్రప్రజానీకం ఎన్.టి. రామారావుగారిని ఆదరించింది. ఒక మణిపూస, ఆణిముత్యంలాంటి సంస్కారం కల్గినటువంటి, అప్పటికే 20, 30 సంవత్సరాలు సినీ జీవితంలో నిష్ణాతులైన, మానవనేయ విలువలను పోషించిన, కష్ట జీవితంలో సామాన్యుడు అజ్ఞానంలో ఉండి, అవిద్యలో ఉండి, మారుమూల గ్రామాల్లో ఉండే స్త్రీ, పురుష హృదయాలలో చొరబడి, హత్తుకొని పోయి, వారి హృదయాలలో దేవుడిగా స్థానాన్ని సంపాదించుకొని, పేదరికం వల్ల వచ్చిన బాధలకు, విద్య, విజ్ఞానం లేని కష్టజీవులకు మారుమూల గ్రామాల్లో, ఏ సౌకర్యాలులేని పేద, బడుగు వర్గాల ప్రజల హృదయాల్లో ఆయన నిజంగానే దేవుడిగా ముద్రింపబడి, వారి హృదయాలను హత్తుకొనే పోయే విధంగా అభినయించారు, పరిపాలన సాగించారు.

ఈ ప్రజాస్వామ్యం ఎందుకు? ఈ ప్రజాస్వామ్యమే లేకపోతే ... ఇప్పుడే మన మిత్రులు చెప్పినట్లు ... ఎన్.టి. రామారావుగారు రాజకీయాల్లోకి వచ్చే అస్కా- లేదు ప్రజాస్వామ్యమే ఆయనకు సోపానం అయిపోయింది. చక్కని తివాచి పరచి ప్రజాస్వామ్యం స్వాగతం పలికింది. ఆయన చక్కగా వచ్చాడు ప్రజాస్వామ్యాన్ని చేపట్టి, ముఖ్యమంత్రిగా పదవి చేపట్టారు. అగాంతరాలను ఎదుర్కొన్నాడు. ఇప్పుడే మిత్రులు చెప్పారు... నేను మళ్ళీ చెప్పితే చర్విత చర్వణంలాగా ఉంటుంది ... కాబట్టి చెప్పక్కర్లేదు

మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాడు ... మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాడు ఈ ప్రజాస్వామ్యాన్ని ఉపయోగించుకొని. ఆయన చెప్పినట్లుగానే సమాజమే దేవాలయం. అందులో పేదవాడే తన దేవుడు అనే సిద్ధాంతాన్ని పెట్టుకొని – దానిని మీరు సోషలిజం అనండి, మానవత్వం అనండి ... ఏమైనా పేరు పెట్టుకోండి ... ఈ సంఘానికి, సమాజానికి అత్యంత ఉపయుక్తమైన సిద్ధాంతాన్ని పెట్టుకొని, చక్కగా పరిపాలన నిర్వహించాడు. అందులో ఏమీ సందేహం లేదు. అప్పటివరకు రాజ్యాంగంలో కేవలం ఎస్.సి., ఎస్.టి.ల జాబితా మాత్రమే ఉండగా, రామారావుగారు బి.సి.లు అనే క్రొత్త అంశాన్ని చేర్చారు. చాలామంది అనుకొన్నారు కాని అనుకొన్నది చేయలేకపోయారు. సమాజంలో అట్టడుగున ఉన్న బడుగు వర్గాల వారి సంక్షేమం రాజ్యాంగబద్ధం కావాలని, చట్టబద్ధం కావాలని ఆయన పోరాడాడు. లేవనెత్తాడు. ముందుకు వచ్చాడు.

కాబట్టి అధ్యక్షా, మీకు తెలియంది కాదు – ప్రజాస్వామ్యం పరిపక్వం కావాలంటే, ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలు పరిష్కరించబడాలంటే ప్రజల్ని జాగృతం చేయడమే. అట్టడుగున ఉన్న వారికి విద్య, సాంఘిక, సామాజిక చైతన్యం కల్పించడమే ప్రధాన కర్తవ్యం. ఆ కర్తవ్యంలో వచ్చిన లోటును, 30, 40 సంవత్సరాల పాటు వచ్చిన విఘాతాన్ని తొలగించినటువంటి మహానుభావుడు ఎన్.టి.ఆర్. ఆ విధంగా పోరాడిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని చెప్పి, వారికి నివాళులు అర్పించడమే కాక, తెలుగుదేశం పార్టీకి జోహార్లు అర్పిస్తున్నాను.

ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేయడానికి, పటిష్టం చేయడానికి, రాష్ట్రంలో పేదరికం తొలగించడానికి అనేకానేక కార్యక్రమాల్ని ఆయన చేపట్టారు. రెండు రూపాయలకు కిలో బియ్యం ... సరే మిగతా వివరాలకు నేను పోను ... సరే ఆయన కూడ మానవుడే కాబట్టి, 73 సంవత్సరాల వయో వృద్ధుడు కాబట్టి, అనేక సందర్భాల్లో ఆయనతో సన్నిహిత సంబంధాలను కలిగి ఉండి, చర్చించే సదవకాశం నాకు దొరికింది. చాలా ఉన్నతమైన సంస్కారం కల్గినటువంటి వ్యక్తి ఆయన. ఏదైనా అవసరం వచ్చినప్పుడు టెలిఫోన్ చేసి, పిలిపించుకొని, చర్చించి, సలహాలు తీసుకొనే వారు. అటువంటి మహోన్నతుడికి ఇబ్బంది వచ్చింది. ఎందుకు వచ్చింది? ఎవరు కారకులు అనే చర్చ అప్రస్తుతం. ఇందాక నుంచి చర్చలు చూస్తున్నాను. ఆయన మీద ఉన్న అపార గౌరవాన్ని, మన జాతి యొక్క, మన దేశం యొక్క సాంప్రదాయాల్ని, విలువల్ని దృష్టిలో పెట్టుకొని, ఈ సమయంలో ఈ సానుభూతి సంతాప సమావేశంలో, ఆయన్ని గాని, ఆయన కుటుంబాన్ని గాని, ఆయన పార్టీని గాని ఏ మాత్రం కూడ ప్రశ్నించే చర్చలు చేయడం న్యాయం కాదు. ఆ విధంగా మాట్లాడుతున్నారని నేను చెప్పడం లేదు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడంలోనూ, మొన్నటి 1994 ఎన్నికల తరువాత కూడ ప్రజాస్వామ్య విలువల్ని పాటించడంలోనూ, ఆయనకుగాని, ఆయన పార్టీకి గాని, ఆయన సలహాదారులు గాని ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధమైన నిర్ణయాలు చేయవలసిన తరుణం వచ్చినప్పుడు గాని సరైన సలహాలు ఇవ్వకపోవడంవల్లనో, గందరగోళం ఏర్పడటం వల్లనో రాజ్యాంగ

సంక్షోభం ఏర్పడింది. ఆ సందర్భంగా ఆయనకు సలహాలు ఇవ్వవలసిన సందర్భం వచ్చినప్పుడు నేను వారికి ఒకటి మనవిచేశాను మిత్రమా రామారావుగారు! రాజ్యాంగబద్ధమైన పద్ధతికి వ్యతిరేకంగా శాసనసభను రద్దు చేయమనడం మంచిది కాదు, దాని వల్ల రాష్ట్రానికి, ప్రజాస్వామ్యానికి నష్టం వస్తుంది అని చెప్పాను. అప్పుడు ఆయన చెప్పింది – అవును సోదరా! తప్పుడు సలహాల వల్ల నేను ఆ నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. పొరపాటు అయింది. సవరించబోతున్నానని స్పష్టంగా చెప్పడం జరిగింది. సవరణ జరిగిందో లేదో తెలియదు కాని ఆయన ఇబ్బందుల పాలయ్యారు. దానిని చరిత్రకే వదిలిపెడుతున్నాను. చర్చలోకి వివరంగా పోను. అటువంటి సందర్భంలో ప్రజాస్వామ్యాన్ని గౌరవించకపోవడం వల్ల, ప్రజాస్వామ్య రాజ్యాంగబద్ధమైన విలువలకు ముఖ్యంగా కట్టుబడి ఉండకపోవడం వల్ల కొన్ని పరిణామాలు చోటు చేసుకొన్నాయి. ఆయన మనస్తాపానికి గురయ్యారు. ఆయన ఇబ్బందుల పాలయ్యారు. ఏమైనా ఆయన 73వ సంవత్సరాల వయస్సులో మరణించి, నిండు జీవితాన్ని చూశారు. అత్యంత ఉత్తమమైన కళాకారుడిగా, ఉత్తమ రాజకీయవేత్తగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆంధ్రదేశ చరిత్రలో మరపురాని మనిషిగా నిలిచిపోయారు. అటువంటి వ్యక్తికి జోహార్లు అర్పిస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

12.20 మ. Sri Basheeruddin Babu Khan:- Sir, late Sri N.T. Rama Rao garu, though he came from very humble surroundings of a rural person, rose to be a colossus not only in our State but in the rest of the country.

Sri N.T. Rama Rao garu, had three facts of his life and three aspects of his personality. As a person Sri N.T.R. inspired and held people in a high esteem, while at the same time he attracted all people belonging to all walks of life. Some of us who were with him held him in great honour. His personality was such that people like us when approached him with our ideas as his followers, as his constituents, as Party Members, as Members of this House or as Ministers, used to find that NTR had already been having such ideas. He used to say that this is the way to do it, this is how it can be done, and this is what should be done. He had such ideas and he was all the time pursuing those ideas. Those ideas, which I have to say were half done. Not that we are dissatisfied, it was only, if you could convince NTR on any issue, and if he was once convinced then it would like "Pathar ki lakhir". It was

said to be like a stone. Never he would waiver of nothing could change his decision. That was the personality of NTR.

As a film maker, he rose to such heights that he had acted in perhaps more than 300 films and handled number a assignments such as director, produced, which nobody in this country had ever done before. It is a rare achievement. Then Sir, as a Politician, it was he, who formed a party and formed the Government within nine months, with a thumping majority. People rightly used to call it a Nine Months Wonder. He brushed aside all opposition that stood against him. He came with a vengence to cleanse the politics of this State. He always talked about cleanlines honesty and integrity in politics and he insisted that these qualities should be adhered to and he himself practised the same till to the end.

He championed the cause of downtrodden and oppressed as nobody else did in this State. He not only spoke about them but translated the same into action. He translated all his ideas for the poor intol reality. His ongoing programmes which are meant to make available roti, Kapada aur makaan to the poor and downtrodden have now spread to other States all over the country. Sic it was he, who initiated the idea of residential education, which prooved to be a great success. The residential education system today stands as a great testimony to his wisdom. His role in establishing Mahila University, Open University and University of Health Sciences is worth remembering. Open University and the College Service Commission are also his contribution. In addition to that, Council of Higher Education was also his contribution and the idea for setting up a Dravadian University, which is now going to be set up in the southern part of the State., i.e., at Kuppam, was also mooted in his time.

Sir, as a Secularist, he translated secularism into action and he was so bold in his expression of his senses and

I feel that no politician had ever done like him. He always pursued with zeal and dedication the concepts of peace and tranquality and as a matter of fact made them the policies of the State itself. Being a Messaiah of peace, he always used to quote Lord Budda and his saying ... " Buddham Sharanam Gachami; Sangham Sharanam Gachami, Dharmam Sharanam Gachami". He was also a sincere follower of Pujya Bhapuji and used to practise his teachings. Sir, he was the founder of Minorities Welfare Corporation and Urdu Residential Schools. His contributions in the matters of Wakf and obtaining Cabinet Sub-Committees Recommendations for the welfare of minorities were ever to be remembered. He was instrumental in making minorities as Co-opted Members in the Local Bodies. He extended the Schemes of Rs.2 a - k.g. and Housing for poor, even to the minorities by restructving them.

Sir, he was the first and foremost leader who said that the Babri Masjid should be constructed ont he spot where it was demolished. It needs a real courage on the part of any leader to express the same in a forthright manner. This shows his concern for minorities feelings.

Sir, he was a champion of women's causes. He fought for their property rights. He contributed for the establishment of Mahila Pranganams for youth, he opened a school at Gandipet for their alround development. Enhancement of B.C. Reservation came in his time. He showed his concern for reforming the politics and administration by getting a report from Rustumji. He held elections to Local Bodies and State Bodies, as nobody had ever done before. He also held elections to party fora for every two years.

Sir, lastly, through you I request the State Government to recommend to the Central Government that Bharata Ratna may

be awarded to this colossus personality, who was Mr. N.T. Rama Rao. I also extend my sympathies to the bereaved family and support the resolution moved by the Hon'ble Chief Minister.

శ్రీ డి. రాజశేఖర్ (కంకిపాడు):- అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు కృష్ణా జిల్లాలో పుట్టి ప్రపంచ వ్యాప్తంగా కృష్ణా జిల్లా యొక్క పేరుప్రతిష్ఠలను చాటి చెప్పిన వ్యక్తి. సుమారుగా నాకు 26 సంవత్సరాల వయసున్నప్పుడు కాలేజి నుంచి బయటకు వచ్చి ప్రజా సమస్యల పట్ల ఏ మాత్రం అవగాహన లేని రోజులలో నన్ను పిలిచి అత్యున్నతమైన ఈ శాసనసభలో అడుగుపెట్టే అవకాశం కల్పించిన వ్యక్తి ఎన్.టి. రామారావుగారు. ఆనాడు ఈ శాసనసభలో అడుగుపెడుతూ, ప్రజాసమస్యలను ప్రస్తావించే సభగానే కాకుండా పోస్టుగ్రాడ్యుయేషను కొరకు ఈ కాలేజికి వస్తున్నట్లుగా, దాదాపు నా వయసులో వుండే మరో 120 మంది శాసనసభ్యులం భావించేలా అటువంటి అవకాశం కలిగించిన వ్యక్తి శ్రీ ఎన్.టి. రామారావుగారు. అంతే కాదు. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా సమసమాజస్థాపనకు తన స్ఫూర్తితో నడిపించి, మమ్మలను ఆ బాటలో నడిపించి, ప్రజాసమస్యల గురించి అవగాహన కల్పించి, పేదప్రజానీకానికి, అట్టడుగు వర్గాలకు, వారి బాధలకు స్పందించి, ప్రజాజీవితంలో ప్రయాణించేలా ఒక క్రొత్త ఒరవడిని కల్పించిన వ్యక్తి ఎన్.టి. రామారావుగారు. ఎ.సి. రూములోనూ, హోస్టలులోనూ వుండటం కాదు ప్రతి ఊరు వెళ్లండి, ప్రతి పల్లె వెళ్లండి, వారి స్థితిగతులు గురించి ఆలోచించండి, పూర్తిగా ఆర్థికపరమైన సుఖసౌకర్యాలు ప్రజలకు కల్పించలేకపోయినా, వారి బాధలను అర్థం చేసుకుని వారి అభిమానాన్ని పొందమని, రాజకీయానికి ఒక అర్థం చెప్పిన మహోన్నతమైన వ్యక్తి ఎన్.టి. రామారావుగారు. ఆయన ఒక మరచిపోలేని వ్యక్తి. అటువంటి మహోన్నతమైన వ్యక్తి చివరి రోజు వరకూ వారి సభ్యుడిగా, తమ్ముడిగా ఆదరించి, ఎప్పుడు ఫోను చేసి ఏం చేస్తున్నారని మమ్మల్ని అడిగినా, ఒక వారం రోజులకు సరిపడ ఇంజక్షను యిచ్చినట్లు బలం వచ్చేది.

12.30 మ. అదే కాదు అధ్యక్షా, బలహీనవర్గాల సమస్యపై వెళ్లినా, పేద రైతాంగం సమస్యల పై వెళ్లినా తప్పకుండా సమస్యలు తీరుస్తానని 40 వేల ఎకరాలకు వెంటనే కరంటుసప్లయి వేయించిన ఘనత రామారావుగారిదే. ఇదే కాక కార్మిక సమస్యలు తీసుకు వెళ్లినా ఒకసారి హెవీ మెషినరీ సింగరేణికి అబ్‌జార్బ్ చేయాలంటే 9 కోట్ల రూపాయలు డైవర్టు చేసిన ఘనత రామారావుగారిదే. జిల్లాలో హెల్త్ యూనివర్సిటీ, శాతవాహన బస్‌స్టేజి, ఆ విధంగా చెబితే, ఈ రాష్ట్రంలో ఆయన చేసిన సేవ, పేద ప్రజానీకానికి, అట్టడుగు వర్గాల వారికి, కుల,మత,వర్ణ,వర్గ విబేధం లేకుండా ఆయన చేసిన పథకాలు మరువలేనివి. నాకు 14 సంవత్సరాల రాజకీయ జీవితం ఇచ్చి నన్ను ఇంతటి స్థాయిలో నిలబెట్టిన పుణ్యం ఆయనదే అని మనవిచేస్తున్నాను. ఆ మహావ్యక్తి, ముఖ్యమంత్రిగా ఆ సీటులో చూచాము అంటే, ఇంతకుముందు నాకు తెలియదు గానీ, 83 తరువాత ఆ సీటులో కూర్చున్న వ్యక్తులలో ఏదయినా ఆరోపణ వస్తే వెంటనే రియాక్ట్ అయినవ్యక్తి ఆయన

ఒక్కరే. ఆరోపణలు వస్తే వెంటనే ఆలోచించి కావలసిన శాసనసభా కమిటీగానే, ఏ కమిటీ కావాలో వేసి దర్యాప్తు చేస్తానని చెప్పి నీతి నిజాయితీ నిలబెట్టిన వ్యక్తి రామారావుగారు అని మనవిచేస్తున్నాను. కొన్ని దురదృష్టకరమయిన సంఘటనలు రాజకీయాలలో జరుగుతుంటాయి. కాంగ్రెస్ నుండి ప్రవేశించి రామారావుగారి పార్టీలో హైజాక్ చేసి, ఆయన చివరి రోజులలో మరణానికి – పడిలేస్తూ కూడా మీరు పరుగెత్తండి అనే వ్యక్తి రామారావుగారు. ఆయన చివరిరోజులలో మధనపడ్డారా అంటే వారి దగ్గర వున్నాము కాబట్టి చెబుతున్నాము. మధనపడుతూ, వారు ఆవేదనతో మరణించారు. అటువంటి వ్యక్తికి ఒక తమ్ముడిగా, ఒక రాజకీయ వారసుడిగా నిలబడే అదృష్టం కలిగినందుకు వారికి నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి) :– అధ్యక్షా, ఈ సంతాప తీర్మానం మీద మాట్లాడాలంటే ఆవేదనతో పాటు ఆవేశం కూడా వచ్చే సందర్భం అని మననం చేసుకుంటున్నాను. ఆ రోజున వీధుల వెంట ఆత్మాభిమానం గురించి, ఈ రాష్ట్ర పరిస్థితులు గురించి రామారావుగారు మాట్లాడుతూ, రాజకీయాలలోకి వచ్చిన సందర్భంలో మా రోమాలు నిక్కబొడుచుకొని మేము కూడా రాజకీయాలలోకి రావడం జరిగింది. ఆత్మాభిమానం పేరు మీద రాష్ట్రంలో వున్న యువతను ప్రజానీకాన్ని మేలుకొల్పిన రామారావుగారితో పాటు కనీసం 10, 14 సంవత్సరాలు రాజకీయ సహవాసం చేసినందుకు, ఆ మహావ్యక్తి దగ్గరగా వున్నందుకు మేము కూడా ఆనందం, గర్వం పంచుకున్న రోజులు అవి. ప్రత్యేకంగా కొంతమంది పెద్దలను గురించి చెప్పక తప్పదు. వారు వీధుల వెంట తిరుగుటూ శంఖారావం పూరించిన సందర్భంలో రెండు రూపాయలకు కిలో బియ్యం ఏముంది ప్రజల సొమ్ము తిరిగి పంచడమే కదా నేను కూడా రూ. 1 90 లకే పంచుతానని చెన్నారెడ్డిగారు చెప్పి ఆచరణలో ఏమి చేశారు? చెప్పిన మాట నిలబెట్టుకోడానికి మరల 94లో ఎన్నికలు వచ్చిన సందర్భంలో చేస్తామా లేదా అని భయపడే పరిస్థితిలో ఖచ్చితంగా అమలుచేస్తామని చెప్పి ఖచ్చితంగా అమలుచేసిన ఆలోచనా సరళి వున్న వ్యక్తి రామారావుగారని మరచిపోలేమని మనవిచేస్తున్నాను. ఏదో కిలో బియ్యం రెండు రూపాయలకు ఇచ్చామని కాదు. దాని వెనుక వున్న అర్థం పెద్దవాళ్ళు ఎన్నో వనరులు పొందుతూ హాయిగా సంపాదించుకొనే రోజులలో, చైతన్యం లేక పొట్ట కోసం వెతుక్కునే మానవుడు ఆలోచించుకోలేడు. కడుపునిండా తిండి వుంటే దేశం గురించి, తన గురించి, సమాజం గురించి ఆలోచించుకొనే అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో ఈ పథకం పెట్టారని నమ్ముతూ, అట్టడుగు వర్గాల ప్రజలు రాజకీయంగా ఆలోచించడానికి అవకాశం ఇచ్చిన రామారావుగారి కోసం మేము నిలబడి వున్నాము. చివరకు ఒక మాట చెప్పక తప్పదు. ప్రతివారూ ఆలోచిస్తారు. కొన్ని విషయాలలో పొగిడి దగ్గరకు వెళ్ళేవారు ఉంటారు. మేము రామారావుగారి ఆశయాలకోసం ముందుకు వచ్చామని చెబుతారు. ఈ రోజు కాంగ్రెస్ వారు చెబుతున్నారు. బాపిరాజుగారు చెప్పినట్లు ఒక మాట చెప్పక తప్పదు. ఒక్కొకరు రాజకీయంగా మీరెంత అంటే మీరెంత అనుకున్న సందర్భాలు ఎవరూ మర్చిపోలేరు. అది

రాజకీయం. వారి వ్యక్తిత్వం గురించి, సిద్ధాంతాల గురించి గౌరవించి బలపరచడం ఈ రోజు వారు చేశారు. కొంతమంది ఆయన ఏది చెబితే అది మంచిదంటూ, మీరు ఏదంటే మేము దానికి స్పే అనేవిధంగా వారికి దగ్గరయ్యారు. కొంతమంది అనుచరులం అని చెప్పుకొనే వారు ఉంటారు. కానీ ఆయనకు దగ్గరగా వుండి అన్నగారూ, ఈ విధంగా చేస్తే మీ పేరుకు మంచిది కాదు. మంచి జరగడంలేదు అని నిర్భయంగా చెప్పి ఇది మీ కీర్తిప్రతిష్ఠలకు భంగం తెస్తుంది అని నిర్భయంగా చెప్పగలగాలి. ఇటువంటి సందర్భా లలో నేను గర్వంగా చెప్పగలను. చాలామంది రామారావుగారికి పాదాభివందనాలు చేస్తూ దగ్గర అయిన వారు ఉన్నారు. వారి దగ్గర దాదాపు 12 సంవత్సరాలు వున్న వ్యక్తిగా ఆలోచిస్తే, 'కాకి ముక్కుకు దొండపండు కాకుండా చిలకముక్కుకు మేడిపండు దొరికింది.' ఆ మేడి పండు వలన నష్టం జరుగుతుందని చెప్పడం జరిగింది. చాలా విషయాలు నిర్భయంగా చెప్పే మేము, ఈ విషయంలో అంత దగ్గరకు రాలేకపోయాము. అటువంటిది జరగకుండా, వారిని రారాజులాగా చూడాలని ఆశించాము. మా ఆశయం పూర్తిగా నెరవేరలేదనే బాధ వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి, అభిమానులకు నా సానుభూతిని వ్యక్తం చేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. ఎర్రినాయుడు (బొడవరం):— అధ్యక్షా, కృష్ణుడు ఎందుకు పుట్టాడో తెలియదు కానీ వీరు శాపగ్రస్తులై దివినుండి భువికి వచ్చి ఎంతోమంది పేదప్రజలను ఆదుకోడానికి వచ్చిన మహామనిషి. ఎంతోమంది బడుగువర్గాలకు ఆశాజ్యోతి. ముఖ్యంగా నాకు దేముడు. ఆయన గురించి ఈ సభలో ఇంత త్వరితగతిన ఈ సంతాప తీర్మానం పెడతామని నేను కలలో కూడా ఊహించలేదు. రాజకీయాలు ఉంటాయి. రాజకీయం అంటే రాజ్యం కోసం ఆలోచిస్తూ, జనం కోసం ఆలోచిస్తూ, జనం మేలు కోరేది రాజకీయం అని చెప్పిన మహానేయుడు, మహామనిషి మా అన్న రామారావుగారు.

12.40 మ. అటువంటి మహోన్నతమైన వ్యక్తి ఎట్లా పోయారనే 'కాంట్రావర్సీ' లోకి నేను పోవడం లేదు. 1982లో మార్చి నెలలో తెలుగుదేశం పార్టీని పెట్టారు. అప్పట్లో కనీసం పంచాయితీ బోర్డు మెంబర్లు కూడా కాని వారు ఆయన కాళ్ళు పట్టుకున్నారు. ఆ మహానుభావుడు నమ్మాడు. వారికి ముందు చూపే కాని వెనుక చూపు లేదు. మాయలు తెలియని మహామనిషి. పంచాయితీ బోర్డు మెంబర్లుగా డిపాజిట్లు కూడా దక్కని వారికి సీట్లు ఇచ్చి ఈ మహోన్నతమైన శాసనసభలో, చట్టసభలో ఒక ఉన్నతమైన స్థానాన్ని కల్పించిన మన అన్న ఎన్.టి.ఆర్. ఈవేళ లేరు. చాలా మంది అంటున్నారు అన్నగారు లేరని. ఆనాడు అన్న ఒక ఎన్.టి.ఆర్. మాత్రమే. ఈనాడు ఆంధ్రరాష్ట్రంలోనే కాదు, యావద్భారతదేశంలో ఎంతో మంది ఎన్.టి.ఆర్.గారిలా విజృంభించక తప్పదు. పేదవారి ఆర్తనాదం మా అన్న దేవుడని. ఎంతోమంది ప్రళయ తాండవం, ఒక్కొక్క అడుగులో ఒక్కొక్క పిడుగుపడుతూ ప్రతి ఒక్కరూ కూడా ఎంతో బాధాకరంగా ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే, రేపు జరగబోయే సంగ్రామంలో....

(బెల్)

నేను కాంట్రావర్సి కాదు, ఎవరి విషయమూ తీసుకురాను.

మిస్టర్ స్పీకర్:– మీరు కండోలెన్స్ మోషన్ మీదే మాట్లాడండి.

శ్రీ జి. ఎర్రనాయుడు:– ముఖ్యంగా అన్న అనిపించుకునే అర్హత ఒక్క ఎన్.టి.ఆర్.గారికి మాత్రమే ఉంది. కారణమేమిటంటే, వాస్తవంగా ఏ మాటకు ఆ మాటే చెప్పుకోవాలి. ఇదివరలో ఇందిరాగాంధీగారు ఉన్నప్పుడు ఆమెను 'అమ్మ'గా భారతదేశం అంతా పిలుచుకునేవారు. అటువంటిది ఈ జనాకర్షణ శక్తిని, ఆంధ్రదేశంలోనే కాక మొత్తం భారతదేశంలోనే 'అన్న' అని పిలిచే ఎంతోమంది తమ్ముళ్లు ఉన్నారని సవినయంగా మనవిచేసు న్నాను.

(బెల్)

అధ్యక్షా, నేను ఆయన భక్తుడిగా అందరికీ తెలుసు. నేను ఎవరి మనిషిని కాదు. ఆయన భక్తుడిని. ఆయనే స్టేట్‌మెంట్ ఇచ్చారు.

అన్నగారు ముఖ్యంగా హరిజన, గిరిజన, దళిత, పీడిత, తాడిత ప్రజానీకం తాలూకు పక్షపాతి, ఆప్తబాంధవుడు. తన పేద తమ్ముళ్ల కోసం 'ఈ సమాజమే దేవాలయం' అని ఒక స్లోగన్ ఇచ్చిన వారెవరైనా ఉంటే – అది ఆంధ్రరాష్ట్రంలోనే కాదు, భారతదేశంలోనే కాదు, యావత్ ప్రపంచంలోనే అటువంటి మహోన్నతమైన వ్యక్తి అయిన ఎన్.టి.రామా రావుగారు. దురదృష్టవశాత్తు తెలుగుదేశం పార్టీ 1989లో ఓడిపోయింది. అప్పుడు కూడా ఓడిపోలేదు, ఓడించబడింది. కొంతమంది దళారుల, పెద్ద పెద్ద వారి ఫ్రెండ్స్‌తో, కాంట్రాక్టర్లతో కుమ్మక్కయిపోవడంతో తక్కువ పర్సంటేజితో ఓడిపోయింది. ఆ ఓడిపోయిన వారిలో నేనూ ఒకడిని. వారు మీకు కిలో రూ. 2.00 లకే బియ్యం ఇస్తే, మేము రూ. 1.90 లకే ఇస్తామని ఆనాడు కాంగ్రెసు ప్రభుత్వం చెప్పింది. ప్రజలు నమ్మారు, ఓట్లు వేశారు. రూ. 2.00 లను రూ. 3.50 చేశారు. ఆ తరువాత ప్రజలు తెలుసుకున్నారు. అన్నగారికి అపూర్వమైన ఆదరణ లభించింది. తమ అమూల్యమైన ఓట్లు అన్నగారికిచ్చారు. కిలో బియ్యం రూ. 2.00 లకే ఇస్తామని, సంపూర్ణ మద్య నిషేధాన్ని అధికారంలోకి వచ్చిన అరగంటలోనే విధిస్తామని చెప్పారు. ఇంప్లిమెంట్ చేశారో లేదో అందరికీ తెలిసిన విషయమే. ఆడవాళ్ళకి కానుకగా మద్య నిషేధం పెట్టడం జరిగింది.

అన్నగారి ఆశయం గురించి మీరు మాట్లాడుతున్నారు. నేను ఒక్క విషయం చెబు తున్నాను. ఎవరైతే ఎన్.టి.ఆర్. సైడ్ నుంచి వచ్చినవారు ఇక్కడ ఉన్నారో, మీరు మా పీకలు కత్తిరించడం కాదు. అన్నగారి ఆశయాలను అర్థం చేసుకుని ఎవరో చెప్పిన మాటలను విని మా మీద కోత విధించకుండా చూస్తారని కోరుతున్నాను. జై ఎన్.టి.ఆర్.

సంతాప ప్రతిపాదన : శాసనసభ్యులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారి మృతిపట్ల సంతాపము.

డాక్టర్ కె. శివప్రసాదరావు:– అధ్యక్షా, దివంగత మహానాయకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్.గారి మృతి పట్ల ఈ సభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బల పరుస్తున్నాను. అఖిలాంధ్ర ప్రజల అభిమాన నాయకుడు, ఆరాధ్యనటుడు ఎన్.టి.ఆర్. వారి మృతి అటు సినిమా రంగంలో కాని, ఇటు రాజకీయరంగంలో కాని తీరని లోటుగా, ఒక పెద్ద శూన్యంగా మిగిలిపోతుంది. వారు సినిమా రంగంలో 3 1/2 దశాబ్దాలుగా 300 పైచిలుకు సినిమాలలో 700 పైచిలుకు పాత్రలు పోషించి ఒక క్రమశిక్షణ కలిగిన నటుడుగా ప్రజల హృదయాలలో నిలిచిపోతారు.

వారు గొప్ప నటులే కాదు, క్రమశిక్షణ కలిగిన, అంకితభావం కల్గిన వ్యక్తని మనవిచేస్తున్నాను. కేవలం ఆ క్రమశిక్షణ వారికే పరిమితం కాదు. సహ నటీనటులకు ఆ క్రమశిక్షణనూ, అంకిత భావాన్ని కలుగజేసి ఒక 'టీమ్ వర్క్‌తో' సినిమారంగంలో రాణించారు. సినిమా రంగంలో నటులుగానే కాకుండా, నిర్మాతగా, దర్శకునిగా అనేక శాఖలలో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించిన సంగతి అందరికీ తెలుసు. సినిమా రంగాన్ని ఒక కళా తృష్ణకే కాకుండా, ఒక సంపాదనకే కాకుండా, ప్రేక్షకుల దృష్టిలో మహానటులుగానే కాకుండా దేశభక్తివైపు మళ్ళించి, ఒక దేశభక్తుడిగా వారి పాత్ర పోషించారు.

ఇంతకు ముందు పెద్దలు చెప్పారు. రాయలసీమ కరువు ప్రాంతాలలో ప్రజలు అల్లాడుతున్నప్పుడు వారి క్షుద్బాధను తీర్చడానికి జోలె పట్టి డబ్బులు వసూలు చేశారు. జాతీయ రక్షణ నిధికి జోలె పట్టి తోటి కళాకారులతో కలసి డబ్బులు వసూలు చేశారు. కొంతమంది రాజకీయ స్వార్థ నాయకులు తమ ప్రయోజనాల కోసం రాష్ట్రంలో ప్రాంతీయ తత్వం రెచ్చగొట్టినప్పుడు రాష్ట్రం ముక్కలవుతుందని భావించి, విశాలాంధ్రకు వారు స్లోగన్ ఇవ్వడమే కాకుండా 'తెలుగు జాతి మనది, నిండుగ వెలుగుజాతి మనది' అని చెప్పి సంపూర్ణ విశాలాంధ్రకు పాటు పడిన మనిషిగా ఎన్.టి.ఆర్. మనకందరకూ తెలుసు.

సినిమా రంగంలో వారి పాత్ర తృప్తిగా పోషించిన తరువాత, ప్రజల కోసం రాజకీయరంగంలోకి వచ్చినప్పుడు, నాలాంటి వారు అనేక వేల మందికి స్ఫూర్తిని కలిగించి, రాజకీయ రంగంలోకి తీసుకువచ్చిన ఘనత వారిదే.

ఆ విధంగా వారు రాజకీయాలలోకి రావడమే కాదు, తెలుగువారికి, తెలుగు రాష్ట్రానికి కూడా ఒక గుర్తింపు తీసుకొచ్చారు. మనం ఎవరో, మనం నాగపూరు దాటితే తెలియదు. అందరినీ మద్రాసీ అని పిలిచే పరిస్థితి. ఎందుకంటే, నాకు అనుభవం, ఉత్తర భారతదేశంలో చదువుకునే రోజులలో ఆంధ్రరాష్ట్రం నుంచి వచ్చిన అందరినీ 'మద్రాసీ' అని వ్యవహరించేవారు. ఎన్.టి.ఆర్. రాజకీయరంగ ప్రవేశంతో అది పోయింది. తెలుగు వాడికి ఈ రాష్ట్రం, దేశంలోనే కాదు, యావత్ ప్రపంచంలోనే ఒక గుర్తింపు కలిగించిన ఘనత ఎన్.టి.ఆర్.కే దక్కుతుంది.

కేవలం ప్రాంతీయ పార్టీగా పెట్టబడిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రాజకీయాలకే కాకుండా, దేశ రాజకీయాలలో కూడా గణనీయమైన పాత్రను పోషించింది. నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడిగా భారతదేశంలో కేంద్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ఎన్.టి.ఆర్. ఒక క్రియాశీల పాత్ర పోషించారు. 2 అనుభవాలు వారి గురించి మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాని, అభివృద్ధి పథకాలు అమలుచేయడంలో కాని, రాష్ట్రంలో 'నభూతో న భవిష్యతి' అన్న చందాన కృషి చేసిన మహనీయులు ఎన్.టి.ఆర్.గారు అందుకనే, వారికి ప్రజలలో ఆకర్షణే కాదు, ప్రజానాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీల రహితంగా వారిని పూజించారు.

'1990 ప్రారంభంలో తెలుగుదేశం పార్టీ ఓడిపోయి, శాసనసభలో వారు ప్రతిపక్ష నాయకుడి ఆ స్థానంలో కూర్చుని, అధికారపక్షంగా కాంగ్రెసు పార్టీ ఉన్నపుడు, ప్రజా ప్రతినిధులు శాసనసభలో ప్రమాణ స్వీకారం చేయవలసి వచ్చినప్పుడు ప్రతి ఒక్క శాసన సభ్యుడు పార్టీలకు అతీతంగా వారికి నమస్కరించి గౌరవించారు. కొంతమంది ముఖ్య మంత్రిగారిని గౌరవించని వారు కూడా ఎన్.టి.ఆర్. గారిని గౌరవించారంటే దానిని బట్టి వారి గొప్పతనాన్ని అర్థం చేసుకోవచ్చు. ఈనాటి నా 14 సంవత్సరాల రాజకీయ జీవితమంతా వారి స్ఫూర్తి, ఆశీస్సులేనని మనవిచేస్తున్నాను.

1987వ సంవత్సరంలో ఆనాడు శాసనసభ్యునిగా ఉన్న నన్ను పిలిచి 'సోదరా, మీరు క్యాబినెట్‌లో చేరాలి' అని కోరారు. ఈనాడు మనకందరికీ తెలుసు. రాజకీయంగా ఒక పదవి రావాలన్నా, ఒక అవకాశం రావాలన్నా ఎన్నో ప్రయత్నాలు చేయాలి, ఎన్నో పద్ధతులు అనుసరించాలి.

12.50 మ. రెండు మూడుసార్లు నచ్చచెప్పి నన్ను క్యాబినెట్‌లో చేర్చుకున్నారు అంటే అది వారికి ఒక వ్యక్తిపట్ల నమ్మకానికి నిదర్శనం ఈ రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల కోసం బచావత్ అవార్డు ఉపయోగించుకుని కృష్ణా జలాలను పూర్తిగా రెండు వేల సంవత్సరాల నాటికి ఉపయోగించుకోవాలని ఆయన చేసిన పోరాటం మనందరికీ తెలుసు. చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వంలో 5 మేజర్ ప్రాజెక్టులను సాధించుకున్నాము. శ్రీ కృష్ణభగవానుడు విశ్వాన్ని తన కనుసన్నలలో శాసించగలిగారు కాని చివరి దశలో ఒక సామాన్య బోయవాడి బాణానికి గురయి తనువు చాలించారు. ఈ రాష్ట్ర రాజకీయ, సినిమా రంగాన్ని ఒక మలుపు తిప్పిన వ్యక్తి, రామారావుగారు. చివరలో, ఒక అనామక వ్యక్తి చేతిలో ప్రభావితం కాబడి క్షోభపడి మరణించిన సంగతి అందరికి తెలిసినదే. వారి పట్ల భక్తిభావాలు ఉన్న వ్యక్తిగా నేను మనవిచేస్తున్నాను. రేపు రాబోయే కార్యక్రమాలు అంటే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వపరంగా చేపట్టే కార్యక్రమాలన్నీ కూడా రామారావుగారి ఆశయాలకు అనుగుణంగా చేపడతామని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంగా వారికి నివాళులు అర్పించు కుంటూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. 1978లో నేను ఈ శాసనసభలో అడుగుపెట్టినప్పటి నుండి ఈ సంతాప తీర్మానాల పరంపరలు చూస్తూనే వున్నాను. నిజంగా ఈ రోజు చాలా బాధగా ఉంది. ఈ రోజు జరుగుతున్న ఈ చర్చ సందర్భమా అసందర్భమా అనే అనుమానము కలుగుతోంది. ఏది ఏమయినా ఒక మహా నటుడిని మనము కోల్పోయాము. రాజకీయంగా వారి అభిప్రాయాలతో, సిద్ధాంతాలతో నాకు విభేదం ఉన్నప్పటికీ చదువుకునే రోజులలో వారిని ఒక మహానటుడిగా గౌరవించాను. మెడికల్ కాలేజీలో చదువుకునేటప్పుడు, వారి సినిమా రిలీజయితే మొదటిరోజునే మార్నింగ్ షోకి వెళ్లి కొబ్బరికాయ కొట్టే పరిస్థితి ఉండేది. వారు రాజకీయాలలోకి రాకుండా ఉన్నట్లయితే ఈ విధంగా మనస్తాపం చెంది మరణించేవారు కాదని కొందరు గౌరవ సభ్యులు ఇంతకు ముందే చెప్పడం జరిగింది. అది వాస్తవమేమో అని నాకు అనిపిస్తోంది. ఒకటి మాత్రం తమ ద్వారా తెలియచేయదలచాను. జరిగిందేమో జరిగిపోయింది. ఒక మహా నటుడిని మనము కోల్పోయాము. వారు నాలుగు పర్యాయాలు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. కొందరు వారి సిద్ధాంతాలతో విభేదించి, వారు చనిపోయేటప్పుడు వారికి ఆత్మశాంతి లేకుండా చేశారు. ముఖ్యమంత్రిగారికి విన్నవించుకునేదేమిటంటే he ought not to have mentioned that 'Adhrushya Shakthy'. ఒక అదృశ్య శక్తి అని మెన్షన్ చేయకుండా ఉంటే బాగుండేదేమో. వారికి ఏమి అనిపించిందో మెన్షన్ చేశారు, దీనిని మరీ రాజకీయం చేయకుండా ఉంటే బాగుంటుంది. ఈ సంతాప తీర్మానాన్ని వారి భార్యకు పంపించాలా, వారి పిల్లలకు పంపించాలా, వారి మనుమలకు పంపించాలా అనేది రాజకీయం చేస్తారు. వారి చావును వేరి స్వార్థ రాజకీయాలకు ఉపయోగించుకుంటారేమో అనే భయము ఉంది. వారు ఈ కుళ్లిపోయిన రాజకీయాలలోకి రాకుండా ఉంటే ఒక మహా నటుడిగా చరిత్రలో ఉండేవారు. ఇటువంటివి పునారావృతం కాకుండా అంటే రాజకీయం చేయవద్దని కోరుతూ, అన్నీ మరచిపోయి, ఒక మహానటుడిగా ఈ సభ వారికి నివాళులు అర్పిస్తుందని భావిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకుగాను ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట):- అధ్యక్షా, ఈనాడు అమరజీవి, మాజీ ముఖ్యమంత్రి ఆంధ్రరాష్ట్ర ప్రజల ఆరాధ్యదైవం, పేదలకు పెన్నిధిగా, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల సంక్షేమానికి సారథిగా ఆంధ్రరాష్ట్ర ప్రజల అభివృద్ధి దాతగా కూడు, గూడు, గుడ్డలను ఆంధ్రరాష్ట్ర ప్రజలకు అందించి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేసిన వ్యక్తి, మహోన్నతమయిన వ్యక్తికి ఈనాడు చట్టసభలో మనందరం నివాళులు అర్పిస్తున్నాము. సమాజమే దేవాలయము, సమాజంలో వున్న పేద ప్రజలే దేవుళ్లుగా చెప్పిన మహామనిషికి ఈనాడు నివాళులు అర్పిస్తున్నాము. వారు రెండు మాసాల క్రితం మనకు దూరమయినప్పటికి మనందరి మధ్యలో లేనప్పటికి ఆంధ్రరాష్ట్ర ప్రజలలోని గుండెలలోనే కాదు, భారతదేశం ప్రజల గుండెలలో చిరస్థాయిగా అమరజీవిగా నిలబడతారని

ఈ సందర్భంగా తెలియజేస్తూ, నాకు అవకాశం ఇచ్చినందుకుగాను కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి కనకసుందరరావు (తాడేపల్లిగూడెం):- అధ్యక్షా, ఈ రోజు మన ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడుగారు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరితారక రామారావుగారి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దానిని బలపరుస్తున్నాము. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారికి నేను పాద దాసుడిననే చెప్పాలి. వారి గురించి మాట్లాడాలన్నా ఈనాడు నాకు గొంతుక వణికిపోతోంది. వారంటే నాకంత ప్రేమాభిమానాలు. నా ఉద్దేశ్యంతో వారు అవతార పురుషులు. సమాజంలో రాజకీయ చైతన్యాన్ని తెచ్చింది ఎన్.టి. రామారావుగారే అని చెప్పాలి బడుగు, బలహీనవర్గాలను ఆదుకుని రాజకీయానికి అర్థం చెప్పి, సమాజాన్ని చైతన్యవంతం చేసింది ఎన్ టి. రామారావుగారు. ఈనాడు మా స్వంత గ్రామమయిన వెస్ట్ విప్పరులో జాతర ఉంది. అది మానుకొని వారి మీద ఉండే ప్రేమాభిమానాల కొద్ది ఈ సభకు హాజరయినాను. సోదర శాసనసభ్యులందరూ చెప్పారు. నాకూ చెప్పాలని ఉంది. కాని సమయం తక్కువ. నేను రాజకీయాలకు పోవడం లేదు. బయట సమాజంలో రాజకీయాలు సృష్టిస్తూ వెన్నుపోటు దారులని అంటున్నారు. ఈ విషయమై ఎన్.టి.ఆర్. పాదదాసుడనైన నేను కొన్ని విషయాలు చెప్పాల్సి ఉంది. 1982 లో మార్చి నెల 29వ తేదీనాడు తెలుగుదేశం పార్టీ స్థాపించారు.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ పి. కనకసుందరావు:- శ్రీ ఎన్.టి. రామారావుగార్కి 'భారత రత్న' బిరుదు వచ్చేట్లు చేయాలని కోరుతున్నాను. పార్టీ దిగజారిపోతుందన్న భావంతో కొంతమంది శాసన సభ్యులు జరిగి పార్టీని కాపాడుకోవాలని అనుకొన్నారు. అన్నగారిని ఆ స్థానములోనే ఉంచాలని కూడా అనుకొన్నారు, కాని వారి సహచరులు నిజాలు అన్నగారికి తెలియనివ్వలేదు.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ పి. కనకసుందరరావు:- మాది వెన్నుపోటు కాదని ఆనాడు 30వ తారీఖున అన్నగారి పాదాలకు నమస్కారం పెట్టి వద్దామనుకొంటే కూడా వద్దన్నారు. ప్రజలు ఎన్నుకొన్న తరువాత నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతోనే ఇందులోకి రావడం జరిగింది. ఇది వెన్నుపోటు కాదని తెలియజేస్తున్నాను ఇప్పటికైనా శ్రీ ఎన్ టి రామారావుగారు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి అందరం కలసిమెలిసి కృషి చేస్తే సమాజానికి ఉపయోగపడిన వారమౌతామని తెలియజేస్తున్నాను. ఎన్.టి. రామారావుగారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు సంతాపము తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు (అల్లవరం):- గౌరవనీయులైన మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. శ్రీ ఎన్.టి. రామారావుగార్ని ఒక మహాశక్తిగా, యుగ పురుషుడిగా, దళితజన ఉద్ధారకుడిగా ఈ జనావళి గుర్తించిందని తెలియజేస్తున్నాను భారతరత్న శ్రీ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో దళితుల హక్కుల గురించి రచించారు. కానీ, ఆయన ఆలోచనలను, విధానాలను అమలుపరచిన మహోన్నతమైన నాయకుడు శ్రీ ఎన్.టి. రామారావని తెలియజేస్తున్నాను. శ్రీ ఎన్.టి. రామారావుగారు మరణించారన్న భావన ఏ ఒక్క పేదవాడి గుండెలలోనూ లేదు. వారు తినే ప్రతి ముద్దలోనూ ఎన్.టి.ఆర్ కనిపిస్తారు. ఆయన ఇప్పటికి చిరంజీవిగానే ఉన్నారు. దళిత వర్గాలు చిరంజీవిగానే గుర్తించారు. శ్రీ ఎన్.టి.ఆర్. పుట్టడం అలాగే చనిపోవడం అన్నీ ఒక రికార్డు స్థాయిలో జరిగినాయి. ఆయన దశ దిన ఖర్మ కూడా ఏ నాయకుడికి జరుగని విధంగా రికార్డు స్థాయిలో ప్రతి గ్రామంలోనూ జరిగింది. ప్రజాస్వామ్యం యొక్క ఫలితాలు ప్రతి వ్యక్తికి అందించాలన్న ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమాలు చేసిన వ్యక్తి ఆయన. కాలేజీలో చదువుకొంటున్న మాలాంటి వారిని ఇంతటి ఉన్నతమైన స్థానానికి తీసుకొచ్చిన నాయకుడు శ్రీ ఎన్.టి. రామారావుగారు. ఆయన ఆత్మకు శాంతి కలుగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి):- అధ్యక్షా, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. శ్రీ ఎన్.టి. రామారావుగారు ఒక గొప్ప నాయకుడిగానే కాకుండా, రాజకీయ అనుభవం లేనప్పటికీ సమాజ స్పృహ ఉన్న వ్యక్తిగా, సామాజిక న్యాయం కోసం నిలబడిన శక్తిగా చాలా తక్కువ కాలంలో మొత్తం జాతి దృష్టిని ఆకర్షించిన వ్యక్తి ఆయన. నట జీవితంలో కూడా అందరి దృష్టినీ ఆకర్షించిన వ్యక్తి ఆయన. నిజజీవితంతో పేద ప్రజల, అవస్థలు, ఇబ్బందులు అర్థము చేసుకొని వాటిని అమలు చేయడానికి ఆయన పరిపాలన కాలంలో తీసుకొన్న నిర్ణయాలు ప్రజలకు మరింత చేరువ చేసినవి. ఆంధ్రరాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని 20 అంశాలతో కూడిన ఒక మెమోరండాన్ని సమర్పించగా, వెంటనే ఆయన పలు అంశాలు పరిష్కరించారు. స్త్రీలకు ఆస్థిలో హక్కు, వ్యవసాయ కార్మికుల స్త్రీలకు వృద్ధాప్యపు పెన్షన్, నిత్యజీవితావసర వస్తువుల ధరలను అదుపుచేయడం, మొదలైన కార్యక్రమాలు చేపట్టారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం చిత్తశుద్ధితో అమలు జరిగేట్లు చూశారు. స్త్రీలకు ఆస్థిలో హక్కు విషయం కేంద్రప్రభుత్వం అడ్డు పెట్టిన సంఘటన కూడా అందరికీ తెలిసిందే. స్త్రీల పట్ల సానుభూతి ఆయనకు ఎక్కువగా ఉండేది. వారు మాట్లాడిన అనేక సందర్భాలలో ఆ విషయం వ్యక్తమౌతూ ఉండేది. 1992లో ప్రారంభమైన మద్యపాన ఉద్యమాన్ని ఆయన బలపరచడమే కాకుండా ఆయన అధికారంలోనికి వచ్చిన వెంటనే

రాష్ట్రంలో సంపూర్ణ మద్య నిషేద పట్టం అమలుపరచిన ఘనత శ్రీ ఎన్.టి. రామారావుగార్కే దక్కిందని తెలియచేస్తున్నాను.

1.10 అందుకని ఆంధ్రదేశంలోనూ, భారతదేశ వ్యాప్తంగానూ శ్రీ ఎన్.టి. రామారావు
మ. గారంటే మొత్తం మహిళలే కాకుండా, పేదవర్గాలు యావత్తూ ఆయనకు నీరాజనాలర్పించారు. అలాగే రెండురూపాయలకు కిలో బియ్యం పథకం వారు తిరిగి పునరుద్ధరించారు. అందుకనే పేద మహిళలు, పేద వర్గాల వారూ ఎన్.టి.ఆర్ గారిని మరచిపోరనీ, వారిలో ఆయన చిరస్థాయిగా, చిరంజీవిగా స్థానం కలిగి వుంటారని మనవి చేస్తున్నాను. అలాగే ఆయన నేషనల్‌ఫ్రంట్ ప్రెసిడెంట్‌గా మొత్తం భారతదేశంలో ఒక గుర్తింపును సంపాదించిన వ్యక్తిగా, ఒక మహోన్నత శక్తిగా, ప్రజల మనిషిగా, ప్రజా నాయకునిగా నిలచిపోయారు. ఏ మాత్రం రాజకీయాలు తెలీకపోయినా, రాజకీయ పరిజ్ఞానం లేకపోయినా, పేద ప్రజానీకాన్ని రాజకీయరంగంలో ప్రవేశపెట్టి, వారికి ఉన్నత స్థానం కల్పించారు. మరోమారు ఆ మహావ్యక్తికి నా నివాళులర్పిస్తూ, వారి కుటుంబానికి నా తరఫునా, మా పార్టీ తరఫునా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు (తాళ్ళరేవు):– అధ్యక్షా, దివంగత మాజీ ముఖ్య మంత్రిగారు శ్రీ ఎన్.టి. రామారావుగారి సంతాప తీర్మానం ఇంత త్వరగా ప్రవేశపెట్టవలసి వస్తుందనుకోలేదు. ఆయన సినీరంగంలో మహానటుడుగా జీవించారు. ఏ ఆంధ్రరాష్ట్ర ప్రజానీకం వల్ల ఆయన ప్రఖ్యాతిపొందారో, ఆ ఆంధ్రరాష్ట్ర ప్రజానీకానికి సేవచేయాలనే భావంతో తెలుగుదేశం పార్టీని పెట్టడం జరిగింది. ఆయన వచ్చిన తరువాతే తెలుగు ప్రజానీకానికీ, భాషకూ ఒక గుర్తింపు వచ్చింది. దేశంలోనూ, ప్రపంచంలోనూ తెలుగు వారంటే ఎవరన్నది తెలిసింది. ఆయన రాజకీయ రంగంలో రాణించారు. ముఖ్యంగా ఈ సమాజం దేవాలయం, ప్రజలే నా దేవుళ్ళు అన్న భావంతో వారు ప్రజానీకానికీ, పేద ప్రజలకు ప్రజాస్వామ్యంలో చోటు కల్పించాలని భావించిన మహామనిషి ఆయన. మనకు ఇక ఆయన లేడు. ముఖ్యంగా నిలువనీడ, కట్టుబట్ట, తినడానికి తిండి ప్రతి ఒక్కరికీ అవసరమనీ, ఆ ఆశయాన్ని దృష్టిలో వుంచుకుని దానికొక రూపకల్పన చేశారు. ఆంధ్ర రాష్ట్రంలోనే గాక జాతీయ రాజకీయాలలో కూడా ఆయన నేషనల్ ఫ్రంట్‌ను స్థాపించారు, దానికి ఛైర్మన్‌గా రాణించారు. ప్రపంచానికి, దేశానికి ఆంధ్రరాష్ట్రాన్ని ఎలుగెత్తి చాటారు. ఆంధ్రరాష్ట్రంలో అంటే అన్న రామారావనీ, రామారావంటే ఆంధ్రరాష్ట్రమన్న గుర్తింపు తెచ్చారు.

నేను 1982లో తెలుగుదేశం పార్టీలో చేరాను ఆయన అభిమానిగా ఆయన పార్టీలో నేను చేరడం జరిగింది. ఏ రాజకీయానుభవం లేని సాధారణ కార్యకర్తనయిన నాకూ, నాలాంటి మరెందరికో ఆయున రాజకీయాలలో అవకాశం కల్పించి ఎం.ఎల్.ఏ.లుగానూ, మంత్రులుగానూ, జడ్.పి. ఛైర్మన్‌గానూ అవకాశాలు కల్పించారాయన నేను

1983లోనూ, 1985లోనూ, 1989 మరియు 1994లోనూ ఎం.ఎల్.ఏ.గా ఆయన సారధ్యంలో ఈ శాసనసభకు ఎన్నికయ్యాను. మంత్రిపదవిని కూడా చేపట్టాను. రాజకీయాలలో నాకు ఆయన గురుతుల్యుడు. కన్న తండ్రికన్నా మిన్న అయినవాడు ...

(అంతరాయం)

రాజకీయ సంక్షోభం పేరిట ఆయనపట్ల వివక్ష వహించిన సభ్యుల పట్ల, ఆయన చేసిన మేలును మరచిన ... తండ్రిలాంటివారికి అన్యాయం చేయడాన్ని నేను నిరశిస్తున్నాను. అది చాలా విచారకరం, దురదృష్టకరం అని తమ ద్వారా నేను తెలియజేస్తున్నాను...

(అంతరాయం)

అధ్యక్షా, నా అభిప్రాయాన్ని నన్ను తెలియజేయనీయండి. ఆయన ద్వారా పైకి వచ్చాము.. ఆనాడు.. నేనందుకే ఆయన పక్షాన వున్నాను. నేను వివాదాలకు రాను. యదార్థాలను చెప్పడానికి ప్రయత్నిస్తున్నాను. ఏది ఏమైనా ఆయన ఆత్మకు శాంతి కలుగాలని కోరుతూ, ఆయన కుటుంబానికి సానుభూతిని తెలుపుతున్నాను.

Sri K. Vidyadhara Rao:- Speaker Sir, I whole-heartedly support the Condolence Motion moved by the Hon'ble Chief Minister on the demise of Late Sri N.T. Rama Rao. As rightly mentioned by many of my Hon'ble Friends, he rose from a middle class family to the pinnacle of glory. He was a very great personality in the field of cinema and in the field of politics. But unfortunately, incidents that have taken place at the last stage of his life, were indeed very regrettable and we feel sorry for it.

In the field of cinema, there was no parallel to Late Sri N.T. Rama Rao. Till to-day, the people of State greatly remember his role in historic films. After he entered the field of politics, nobody could venture to produce films of historical events of Indian culture except Mahabharat serial in T.V. After having sacrificed his life and after he enjoyed love and affection of the people of the State of Andhra Pradesh , at the age of 60 years, he desired to serve the people by entering into the field of politics. Everyone of us

is aware that he was his own legacy in politics. Everyone of us is very well aware that he was the first man in Indian politics who brought both the Right and Left parties and also other non-Congress parties on one plotfarm. His qualities and personality cannot be taken lightly. He is to-day remembered as a torch-bearer of the backward classes and down-trodden people. But on the sudden and unexpected demise of the great leader, every person in every family not only in Andhra Pradesh but in the country at large, has felt that he has lost somebody in their family.

1.20 మ. His demise is a great loss not only to the State but also to the nation as a whole. His policies and principles of introducing the welfare schemes for the benefit of poor people, were sometimes criticised as they might create a financial crunch to the State exchequer. But, he never prepared to compromise. He only believed that the democratically elected Governments were destined to serve the people of weaker sections and down-trodden. That is why his programmes, policies, subsidised rice scheme and construction of permanent houses to the poor people will go donw in history and the legacy of the great Leader is linked with them. With his advent into politics, he awakened the masses and their responsibilities and rights.

After establishing Telugu Desham Party in the year 1982, youngsters between the age group of 26-30 years were introduced into political system and to-day many of us who are sitting in this august House could never forget the great Leader. Having proved himself as a great Hero in versatile fields of activity, he was unable to take decisions in his last stage of life, as everyone of us to-day aware of the reasons, for which we express our regrets and sorrow. It was he, Sri N.T. Rama Rao, who enlightened the value and self-respect of every individual. It was he who for the first time brought the recognition to the people of Andhra Pradesh in

India and abroad. When he was back-stabbed in the year 1984, it was he who fought for democracy. Because of his idealogies and principles, to-day we are known by everyone not only in India but all over the world.

When he was dethroned from the post of Chief Minister in an undemocratic manner, the then Prime Minister and the President of A.I.C.C., Late Smt. Indira Gandhi who feared of his idealogies and principles, had re-instated him back. That was his stature in the masses at large. He was the person loved by one and all. He was recognised by his policies and welfare schemes. It was he who brought so many reforms in educational field especially at primary level. His introduction of Residential School System was recognised as one of the best systems and was followed by many other State Governments including that of Government of India. It was he who fought for financial share to the State of Andhra Pradesh, from Government of India. His efforts towards construction of irrigation projects or for the development of industries in our State can never be forgotten. To-day this Government headed by Sri N. Chandrababu Naidu, is able to succeed in getting clearances to the pending irrigation projects from the Centre.

But, it is unfortunate, that to-day we have seen some people who are talking about back-stabbing. It is unfortunate that recent events will remain as blemish in his career. Sir, recently, we have seen, the Working President of a group which they claimed to have gone on record to say that the same party members were responsible for cross-voting. This is the culture of that group. Telugu desham Party was loved by the poor and loved by the masses. It is a party for the poor and down-trodden. That is the verdict the people of Andhra Pradesh had given to it in 1994.

But, unfortunately, the party slowly disintegrated because of some bad elements, and such elements are responsible for down-fall of Late Sri N.T. Rama Rao. Some Legislators who were sitting in this august House can never forget this fact. Some people who were very close to him were responsible for such instances. It is very very unfortunate and we regret it very much.

శ్రీ రామారావుగారు హరిజన ద్వేషి అనడం జరిగింది ఇదే సభలో ఆయనతో తిరిగిన వ్యక్తులే, వారే వారసులం అని చెప్పుకొంటే ఆయన మనస్సు క్షోభిస్తుంది. మనందరికి తెలిసిన సంగతే People who have claimed to be close to him are responsible for his down-fall. ఆనాడు ఎడ్యుకేషన్ మంత్రిగా ఉన్న తరుణంలో క్వొశ్చన్ పేపర్ లీకేజ్ అయితే రాజీనామా ఇస్తే, రాజీనామాను ఆమోదిస్తే రామారావుగారిని దూషించిన విధానం ఈనాడు ప్రజలు మరచిపోలేరు. అటువంటి వ్యక్తులు ఈనాడు వెన్నుపోటుదారులు అని చెప్పుకొంటున్నారు. అధ్యక్షా, నేను డ్వివర్ట్ అవుదామని కాదు ఇది సమయం కాదు మా మిత్రులు శ్రీ రవీంద్రరెడ్డిగారు చెప్పింది నేను మరచిపోలేదు. శ్రీ రామారావుగారి మనస్సు తీసుకోకూడదని నిర్ణయాలు కూడా తీసుకోవలసిన పరిస్థితి కలుగచేయడం మూలాన క్షోభించి దక్కకుండా పోయారని వాస్తవ పరిస్థితులు మీకు చెప్పక తప్పదు. కాని can any individual hijack a political party? Is it possible in a democratic country like India? అసలు ప్రజాస్వామ్యం అంటే తెలిసిన వ్యక్తులు ఉంటే ఈనాడు శ్రీ ఎన్.టి. రామారావుగారికి ఈ గతి పట్టేది కాదు. ఈనాడు మహానుభావుడు గురించి బాధపడి ఈ యొక్క కండోలెన్సు గురించి మాట్లాడే పరిస్థితి వచ్చేది కాదు. ప్రజాస్వామ్యంలో ఏ వ్యక్తి అయినా రాజకీయ పార్టీని హైజాక్ చేసే విధానం ఉందా? ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకొంటేనే ఒక నాయకుడు అవుతాడు. మనుష్యులు దొడ్డిదారిన ఆయనను హింసించి, ఇబ్బంది పెట్టిన వ్యక్తులు మూలంగా ఈ పరిస్థితి ఎదురైంది. శ్రీ ఎన్.టి. రామారావుగారి ఆశయాలు గురించి, సిద్ధాంతాల గురించి విధానాల గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడ ఉందని నేను అడుగుతున్నాను. ఆయన ప్రతిపక్షంలో కూర్చున్నప్పుడు ఆయన మీద అనేక
1.30 మ. | ఆరోపణలు చేసిన వ్యక్తులకు ఈనాడు ఆయన గురించి మాట్లాడే హక్కు ఎక్కడిది?

(శ్రీ దేవినేని నెహ్రూ తదితరుల నుంచి అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ...

Mr. Speaker:- I am not allowing. Please conclude ...

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, తమకు తెలుసు. వారు ప్రతిపక్ష నాయకులుగా వున్నప్పుడు వారి మీద అవాస్తవమైన ఆరోపణలువస్తే మేమంతా ఏ విధంగా ఖండించామో తెలుసు. చంద్రబాబునాయుడుగారు గానీ, మాధవరెడ్డిగారుగానీ, అశోక్‌గజపతిరాజుగానీ - మేమంతా ఏ విధంగా ఆరోపణలను ఎదుర్కొన్నామో తమకు తెలుసు, రికార్డు ఉంది.

Mr. Speaker:- I can't allow ...

Sri K. Vidyadhar Rao:- One sentence please ...

మిస్టర్ స్పీకర్:- సంతాపాన్ని తెలియజేయండి ...

శ్రీ కె. విద్యాధరరావు:- పేదల పెన్నిధి, బడుగువర్గాల ఆశాజ్యోతి, ఈనాడు మన మధ్య లేనందుకు ఎంతో విచారాన్ని వ్యక్తపరుస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ఆయన మరణానంతరం దురదృష్టకరమైన సంఘటనలు ఎన్ని జరిగినా ఆయనపై ఎలాంటి కళంకం రాకూడదనీ, ప్రజలే అందుకు సరైన తీర్పు ఇచ్చి ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- తెలుగువారి ఆత్మగౌరవానికి క్రొత్త భాష్యం చెప్పిన మహానీయుడు, తెలుగుజాతి కీర్తి పతాకాన్ని నింగికెగరింపచేసిన మహాపురుషుడు, తెలుగు తల్లి ముద్దుబిడ్డ ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావుగారు 1923, మే 28వ తేదీన నిమ్మకూరు గ్రామములో జన్మించారు.

తాడిత, పీడిత, దీన జనావళి విముక్తి కోసం అహర్నిశలు శ్రమించి రాజకీయాలకే కొత్త అర్థం చెప్పిన మహోన్నతుడాయన. రైతు కుటుంబంలో జన్మించి, కళామతల్లి ఒడిలో పెరిగి మూడున్నర దశాబ్దాలపాటు తెలుగు చలన చిత్ర సీమను ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలించి పద్మశ్రీ, కళాప్రపూర్ణ మరియు నటరత్న బిరుదులు పొందారు. అరవై సంవత్సరాల వయస్సులో రాజకీయ కదనరంగాన కాలుమోపి, తొమ్మిది నెలల కాలంలోనే రాష్ట్రాధికారాన్ని చేపట్టి చరిత్ర సృష్టించిన గుణశీలుడు, రాజకీయ ధురంధరుడు శ్రీ రామారావు, వీరు తొలిసారిగా 1983వ సంవత్సరంలో గుడివాడ, హిందూపూర్, నల్గొండ మూడు నియోజకవర్గాల నుండి అత్యధిక మెజారిటీతో గెలుపొంది, హిందూపూర్, నల్గొండ నియోజకవర్గాలకు రాజీనామా చేశారు. తరువాత 1985, 1989, 1994 వ సంవత్సరాలలో హిందూపూర్ నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా ఎన్నికైనారు. వీరు 1983 నుండి 1985, 1985 నుండి 1989 మరియు 1994లో ముఖ్యమంత్రిగాను, 1989 నుండి 1994 వరకు ప్రతిపక్ష నాయకునిగా పదవీ బాధ్యతలు నిర్వహించారు. కుల, మత, వర్గ ప్రాంతీయ విభేదాలకు అతీతుడాయన. లౌకిక, ప్రజాస్వామ్య శక్తులను వెంటాడి ఉండే

ధీశాలి ఆయన సమసమాజస్థాపన కోసం సంక్షేమ రాజ్య పటిష్టత కోసం శ్రీ రామారావు నిరంతరం శ్రమించారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, పేద బడి పిల్లల కోసం మధ్యాహ్న భోజన పథకం, చేనేత వస్త్రాలు, పక్కా గృహాల పంపిణీ, తెలుగు గంగ ప్రాజెక్టు, వ్యవసాయదారులకు తక్కువ ధరకు విద్యుత్ సరఫరా వంటి వినూత్న సంక్షేమ పథకాలతో ప్రజా ప్రభుత్వమంటే అట్టడుగువర్గాల వారి సంక్షేమం కోసం పని చేసే ప్రభుత్వమేనని అర్థం చెప్పి ఆచరణలో రుజువుచేసి చూపిన ప్రజా బాంధవుడు శ్రీనందమూరి తారక రామారావు. అచిర కాలములోనే రాష్ట్ర రాజకీయాలలోనే కాకుండా యావద్భారత రాజకీయాలలో కూడా వెలుగొంది నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఎన్నికై, తనకు తనతోపాటుగా తెలుగువారికి విశిష్ట స్థానాన్ని సముపార్జించిన విలక్షణ నాయకుడాయన

తన బహుముఖమైన వ్యక్తిత్వంతో, విలక్షణ జీవన శైలితో రాజకీయ, పాలనా రంగాలను కొత్త పుంతలు తొక్కించిన ప్రజ్ఞావంతుడు శ్రీ రామారావు, కార్మిక, కర్షక జనావళి అభ్యున్నతి కోసం పాలనా రంగంలో ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించడం కోసం మండల వ్యవస్థ ద్వారా అధికార వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టి, హిందూ వారసత్వ చట్టం వంటి పాలనా సంస్కరణలకు పట్టం కట్టి మద్యపాన నిషేధం ద్వారా ప్రజా సంక్షేమం కోసం శ్రమించిన మహానేత ఆయన.

వీరు తెలుగు యూనివర్సిటీ, పద్మావతి మహిళా కళాశాలలను స్థాపించారు. వృత్తి విద్యా కోర్సులలో క్యాపిటేషన్ ఫీజు రద్దు చేశారు రెసిడెన్షియల్ కాలేజీలను స్థాపించారు అలనాటి తెలుగు చరిత్రను ముందు తరాలకు చాటే విధంగా హుస్సేన్‌సాగర్ రోడ్డు కొక వైపు అమర తెలుగువీరుల స్మారకాల స్థాపన చేశారు లలిత కళా తోరణం నిర్మించారు.

తెలుగు జాతి ఐక్యత, సమగ్రతల కోసం ఆయన చేసిన సేవలు అనిర్వచనీయం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. వీరు 1996, జనవరి 18వ తేదీన మరణించారు. వీరి వయస్సు 73 సం లు.

శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ఈ సభ తీవ్ర సానుభూతిని వ్యక్తం చేస్తున్నది. వారి ఆత్మశాంతికి రెండు నిముషాలు మౌనం పాటిద్దాం.

(రెండు నిముషాల సేపు సభ మౌనం పాటించింది)

**Mr. Speaker:-** The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

**(Then the House is adjourned at 1.35 p.m. to meet again at 8.30 a.m. on Tuesday, the 19th March, 1996.)**